సూర్య www.suryaa.com
17వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం | 11 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 21
| పేజీలు 10+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, ఆశ్వీయుజ మాసం బహుళ త్రయోదశి మ.12.49, చిత్త రా.1.50 వర్జ్యం. ఉ.8.39 నుంచి ఉ.10.22 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.6.05 నుంచి 7.38 వరకు



## సృజనాత్మకతను ప్రేమించండి

- స్థానికతను ప్రోత్సహించండి
- ఈ ఏడాది దీపావళిని ప్రత్యేకంగా మార్చండి
- ఆనందంగా పండుగ జరుపుకోండి
- దేశ ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

*దీపావళి అంటే దీపాల పండుగ. హిందువుల ప్రధాన పండుగలలో ఒకటైన దీపావళిని దేశవ్యాప్తంగా ఎంతో వైభవంగా, ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ ఏడాది కూడా దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ. మోడీ ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పంచుకున్నారు. అందులో వోకల్ ఫర్ లోకల్‌ను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ప్రధాని పిలుపు ఇచ్చారు. ఈ ఏడాది దీపావళిని దేశంలోని భారతీయుల కోసం ప్రత్యేకంగా మార్చాలని ప్రధాని మోడీ కోరారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో ఇలా రాసుకొచ్చారు. 'వాస్తవానికి, 140 కోట్ల మంది భారతీయుల కృషి గురించి ఈ దీపావళిని చేద్దాం. పారిశ్రామికవేత్తల సృజనాత్మకత, అలసిపోని స్ఫూర్తి కారణంగానే మనం 'వోకల్ ఫర్ లోకల్'తో భారతదేశ పురోగతిని నడిపించగలము. ఈ ఏడాది దీపావళి పండుగను సంబరంగా జరుపుకుందాం' అని దేశ ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు.*

6లో

## ప్రధాని మోడీపై రాహుల్ విసుర్లు



6లో

- ఆయన ధరించేవి లక్షలు ఖరీదు చేసే సూట్లు
- నేను ధరించేది టీ షర్ట్‌నే
- కుల గణనపై నా ప్రస్తావనే కులంపై ఆయన మౌనానికి కారణం
- మధ్య ప్రదేశ్‌లో రాహుల్ ఎన్నికల ప్రచారం

మధ్య ప్రదేశ్‌లో ప్రచార సభల్లో పాల్గొంటున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'ప్రధాని లక్షల రూపాయలు ఖరీదు చేసే సూట్‌లు ధరిస్తుంటారు. నేను ఈ తెల్ల టీ షర్ట్ మాత్రమే ధరిస్తుంటాను' అని రాహుల్ చెప్పారు. సత్నాలో ఒక ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ, 'నేను ప్రధాని మోడీ ప్రసంగాన్ని విన్నాను. తాను ఒబిసి తరగతికి చెందినవాడినని ఆయన ప్రతి చోట ప్రతి ప్రసంగంలో చెబుతుంటారు. ఒక రోజు ఆయన కనీసం లక్షల రూపాయలు విలువ చేసే ఒకటి రెండు సూట్‌లు ధరిస్తుంటారు. మోడీ వేసిన దుస్తులనే వేసుకుంటుండడం మీరు చూశారా ? నేను ఒకే ఒక తెల్ల టీ షర్ట్ ధరిస్తుంటాను. ఆయన ప్రసంగాలలో కులం ప్రస్తావన ఎందుకు మాయం అయిందో మీకు తెలుసా ? నేను కుల గణన గురించి మాట్లాడసాగడమే అందుకు కారణం.

## తెలంగాణ గురించి ఏమి తెలుసని ప్రగల్భాలు

- సీఎం కేసీఆర్‌ను విమర్శించే హక్కు సిద్దరామయ్యకు లేదు
- దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్‌కు బీసీ కులగణన చేసే ధైర్యం చేయలేదు
- బీసీల రాజకీయ జీవితాలకు కాంగ్రెస్ సమాధి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపాటు



3లో

## కెసిఆర్‌ను ఖతం చేసే కుట్ర

- ఢిల్లీ పెద్దలు గద్దల్లా వస్తున్నారు
- కాంగ్రెస్‌ది ఆర్థిక ఉగ్రవాదం
- కోట్లాది రూపాయలకు టికెట్లు బేరం పెట్టారు
- తెలంగాణపై కొనసాగుతున్న బిజెపి కుట్రలు అంటూ ధ్వజం
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ రాష్ట్ర నేత సంగిశెట్టి జగదీష్, విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లోకి వలస
- కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్



3లో



3లో

## బిఆర్ఎస్ పాలనకు చరమ గీతం

- తెలంగాణ భవిష్యత్‌ను కామారెడ్డి నిర్ణయించ బోతోంది బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా
- కేసీఆర్‌ను ఓడించడానికి కామారెడ్డి వచ్చా
- కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు

తెలంగాణ భవిష్యత్తు కామారెడ్డి ప్రజలు నిర్ణయించబోతున్నారని, బీఆర్ఎస్ పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కోసం దేశం ఆసక్తిగా చూస్తోందన్నారు టీపీసీసీ అధ్య క్షుడు రేవంత్ రెడ్డి. శుక్రవారం కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నామి నేషన్ దాఖలు చేశారు. అనంతరం జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో ప్రసంగించారు. ఎమ్మెల్యేగా కావాలనుకుంటే కాంగ్రెస్ కార్యక ర్తలు ఎక్కడైనా గెలిపిస్తారు కానీ కేసీఆర్ ను ఓడించేందుకు కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నా అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




తెలంగాణ మీద ప్రేమో...
లేక మిమ్మల్ని ఓడించాలనో...

## త్రిముఖ పోరు-ప్రచారహోరు

### రాష్ట్రానికి జాతీయ నేతల తాకిడి



- అగ్ర నేతలు సైతం ప్రచార బరిలోకి దిగిన వైనం
- పలు చోట్ల త్రిముఖం-కొన్ని చోట్ల బహుముఖం
- ఓటరు నాడి కోసం పార్టీల తంటాలు
- నేడు రాష్ట్రానికి ప్రధాని మోడీ రాక
- 13 నుంచి కేసీఆర్ మలివిడత ప్రచారం
- దీపావళి తర్వాత రాహుల్ ప్రియాంకల రాక

3లో





## 13నే దీపావళి పండుగ తెలంగాణలో సెలవు మార్పు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణలో ఈ ఏడాది దీపావళి సెలవులో మార్పు చోటు చేసుకుంది. గతంలో ప్రకటించిన సెలవుల క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది నవంబర్ 12న దీపావళి సెలవుగా ఇచ్చారు. అయితే తాజాగా పండితులు దీపావళి పండుగను నవంబర్ 13న జరుపుకోవాలని సూచించడంతో ప్రభుత్వం కూడా సెలవును మార్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు నవంబర్ 13న సెలవు దినంగా ప్రకటిస్తూ తెలంగాణ సర్కార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతీ ఏటా ప్రకటించినట్లుగానే ఈ ఏడాది సెలవుల్ని కూడా తెలంగాణ ప్రభుత్వం గతేడాది చివర్లో విడుదల చేసింది. దీని ప్రకారం నవంబర్ 12వ తేదీ ఆదివారం సెలవుగా ఇచ్చారు. అయితే తాజాగా పండితుల నుంచి వచ్చిన సలహాలతో పాటు ఉద్యోగుల నుంచి వచ్చిన వినతులతో సెలవును మార్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సాధారణ సెలవు దినాన్ని మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని సంస్థలు, వ్యాపార సముదాయాలకూ వర్తిస్తుంది. వాస్తవానికి గతంలో ఇచ్చిన ప్రకారం దీపావళి సెలవు నవంబర్ 12న ఉండటంతో నవంబర్ 13న ఆప్షనల్ హాలిడేగా ఇచ్చారు. ఇప్పుడు దాన్ని సవరించి నవంబర్ 13న దీపావళిని సాధారణ సెలవుగా మార్చారు. దీంతో పండుగ తర్వాత రోజు అయిన నవంబర్ 14న ఆప్షనల్ హాలిడే వర్తిస్తుంది. ప్రభుత్వం తాజాగా చేసిన మార్పుతో తెలంగాణలో ఎన్నికల వేళ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు మూడు రోజుల వారాంతవు సెలవులు లభించినట్లయింది. తెలంగాణ వ్యాప్తంగా ఈసారి రెండో శనివారం సందర్భంగా నవంబర్ 11న ఎలాగూ సెలవు ఉంది. తర్వాత రోజు ఆదివారం కావడంతో నవంబర్ 12న సెలవు ఉంటుంది. ఇప్పుడు దీపావళి సెలవు సందర్భంగా నవంబర్ 13న కూడా సెలవు లభించినట్లయింది. దీంతో వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చినట్లయింది.

# కెసిఆర్‌ను ఖతం చేసే కుట్ర

**● ఢిల్లీ పెద్దలు గద్దల్లా వస్తున్నారు ● కాంగ్రెస్‌ది ఆర్థిక ఉగ్రవాదం ● కోట్లాది రూపాయలకు టికెట్లు బేరం పెట్టారు ● తెలంగాణపై కొనసాగుతున్న బిజెపి కుట్రలు అంటూ ధ్వజం ● బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ రాష్ట్ర నేత సంగిశెట్టి జగదీష్, విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు ● కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లోకి వలస ● కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీలో అరాచక రాజకీయం జరుగుతోందని బి.ఆర్ .ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు.కాంగ్రెస్ లో ఆర్థిక తీవ్రవాదం నడుస్తోందని,టికెట్లు అమ్ముకుంటున్నారన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్లో బిజెపి కాంగ్రెస్లకు చెందిన పలువురు నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరారు వారికి కండువాలు కప్పి మంత్రి ఆహ్వానించారు ఈ సందర్భంగా తారకరామారావు మాట్లాడుతూ తమ పార్టీలో చేరిన సంగిశెట్టి జగదీష్ కాంగ్రెస్లో రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు అనుభవించాలని ప్రజాసేవలో మంచి పేరు తెచ్చుకున్నారని కొని ఆడారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరడానికి ఆయన ఆహ్వానించారు. కెసిఆర్ ఓడించేందుకు పెద్ద యెత్తున కాంగ్రెస్ బీజేపీ నుంచి అగ్ర నేతలు వస్తున్నారు.తెలంగాణ కున్న ఓకే ఒక గొంతుక కేసీఆర్ ను ఖతం చేసేందుకు ఢిల్లీ నుంచీ హైదరాబాద్ వస్తున్నారన్నారు .ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది బీ ఆర్ ఎస్ , ఇవన్నీ ప్రజలు గమనించాలన్నారు.నేతన్నలకు కూడా అనేక పథకాలు తీసుకొచ్చామని,నేతన్నలకు చేయాల్సినవి ఇంకా ఉన్నాయన్నారు.మళ్ళీ అధికారం లోకి వస్తాం, వచ్చాక వారికి మరింత అండగా ఉంటాం అని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఢిల్లీ నుంచి పెద్దలంతా వస్తున్నారని, తమ పార్టీని అధికారంలోకి రాకుండా చేయడమే వారి అంతిమ లక్ష్యం అని ఆరోపించారు. తెలంగాణ అభివృాఎద్ధిని అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు.రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన సంగిశెట్టి జగదీష్ ప్రజాసేవలో మంచి పేరు తెచ్చుకున్నారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇకనుంచి సంగిశెట్టి జగదీష్ తమతో కలిసి పనిచేస్తారని మంత్రి తెలిపారు. ఇదిలా ఉండగా లోక్ జనశక్తి రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా సంగిశెట్టి జగదీష్ పని చేశారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జగదీష్ తన అనుచర వర్గంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే అనంతరం సంబంధించిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో అంకిత భావంతో పని చేసేవారికి గుర్తింపు లేదని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీకి సంగిశెట్టి జగదీష్ రాజీనామా చేయడం ఆ పార్టీకి పెద్ద షాక్ లాగా మారింది. దీంతో కంగుతిన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సైతం జగదీష్ కు ఫోన్ చేసి బుజ్జయించారు అని సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తునందువల్ల తగిన గుర్తింపునిస్తామని రాహుల్ గాంధీ నచ్చ చెప్పినప్పటికీ జగదీష్ మెట్టు దిగలేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర మంత్రి కేటీఆర్ మరియు ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం సంగిశెట్టి జగదీష్ తో స్వయంగా మాట్లాడిన నేపథ్యంలో ఎట్టకేలకు సంగిశెట్టి బి.ఆర్. ఎస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు. శుక్రవారం అటహాసంగా జరిగిన కార్యక్రమములో తెలంగాణ భవన్ లో మంత్రి కేటీఆర్ సమక్షంలో సంగిశెట్టి జగదీష్ తో పాటు ముఖ్యఅనుచరులు , పద్మశాలి నేతలు, మహిళలు పలువురు,పెద్ద ఎత్తున ప్రజానీకం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కల్చరల్ విభాగం అధ్యక్షుడు రాము నేత మాట్లాడుతూ సంగిశెట్టి జగదీష్ అంటే తమకు ఎంతో అభిమానమని తెలియజేశారు. సేవా కార్యక్రమాలకు అందరి మెప్పును పొంది మంచి పేరు తెచ్చుకున్నారని, ప్రమాణాలతో కూడిన రాజకీయాలు చేశారని రాము నేత గుర్తు చేశారు.

రాజకీయాలతో సంబంధం లేదు , కానీ పద్మశాలి సంఘంలో క్రియాశీలకంగా ఉన్నానని, తంగిశెట్టి జగదీష్ కు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మరియు మేడ్చల్ మరియు రాష్ట్ర రాజధాని పొరుగు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు, యువత తరలివచ్చారు.

## తెలంగాణ గురించి ఏమి తెలుసని ప్రగల్భాలు

**● సీఎం కేసీఆర్‌ను విమర్శించే హక్కు సిద్ధరామయ్యకు లేదు ● దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్‌కు బీసీ కులగణన చేసే ధైర్యం చేయలేదు ● బీసీల రాజకీయ జీవితాలకు కాంగ్రెస్ సమాధి ● బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపాటు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణను దేశంలోని నంబర్ వన్‌గా తీర్చిదిద్ది అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎం కేసీఆర్ ను విమర్శించే హక్కు కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు లేదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చి చెప్పారు. కర్ణాటకలోలా కాకుండా ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర సీఎం కేసీఆర్ ది అని, మెనిఫెస్టోలో చేర్చని హామీలను కూడా అమలు చేసి చూపించారని స్పష్టం చేశారు. శుక్రవారం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు.గొప్ప రాష్ట్రమైన కర్నాటకలో నాయకత్వ సంక్షోభం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ వంటి రాష్ట్రాలకు వచ్చే ముందు ఇక్కడి స్థితిగతులన్నింటినీ తెలుసుకొని రావాలని సిద్ధరామయ్యకు సూచించారు. అనేక పథకాలతో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఉమ్మడి ఒక్క సీటును కూడా బీసీలకు కేటాయించని నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. బీసీల భావోద్వేగాలను గౌరవిస్తూ అందరినీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదరిస్తోందని తెలిపారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్ పోటీ చేస్తుండడం వల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు పరిసర జిల్లాల అభివృాఎద్ధిలో దూసుకుపోతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇటివంటి సందర్భంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారని విమర్శించారు. బీసీ డిక్లరేషన్ చాలా సత్యదూరంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో పడేయడం తప్పా వేరే మార్గమే లేదని విమర్శించారు. అప్పుడే తెలంగాణ మరింత ముందుకు సాగుతుందని అన్నారు.జిల్లాకు చెందిన అనేక మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్రానికి సేవలు అందించారని, అయినప్పటికీ జిల్లాకు చేసిందేమీ లేదని స్పష్టం చేశారు. 2018 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 8 జనరల్ సీట్లలో కాంగ్రెస్ పార్టీ నాలుగు సీట్లను బీసీలకు కేటాయించిందని గుర్తు చేశారు.

# త్రిముఖి పోరు-ప్రచారహోరు

**● రాష్ట్రానికి జాతీయ నేతల తాకిడి ● అగ్ర నేతలు సైతం ప్రచార బరిలోకి దిగిన వైనం ● పలు చోట్ల త్రిముఖం-కొన్ని చోట్ల బహుముఖం ● ఓటరు నాడి కోసం పార్టీల తంటాలు ● నేడు రాష్ట్రానికి ప్రధాని మోడీ రాక ● 13 నుంచి కేసీఆర్ మలివిడత ప్రచారం ● దీపావళి తర్వాత రాహుల్ ప్రియాంకల రాక**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో గతంలో కన్నా భిన్నంగా త్రిముఖ పోటీలు నెలకొన్న నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ప్రధాన పార్టీలైన భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు కూడా ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్నాయి. మూడు నెలల క్రితం దాకా ముందు వరసలో ఉన్న భారతీయ జనతా పార్టీ అనూహ్యంగా రెండు లేదా మూడో స్థానానికి సరిపెట్టుకునే పరిస్థితులు గోచరిస్తున్నాయి. కానీ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు భారత రాష్ట్ర సమితి పార్టీ కెసిఆర్ నాయకత్వంలో సర్వశక్తులు ఒడ్డుతున్నది. బహుముఖ వ్యూహాలకు పదును పెడుతున్నది. వాడివేడిగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం జరిగింది. బి.ఆర్ .ఎస్. కు దీటుగానే కాంగ్రెస్ పార్టీ సైతం అధికారం కోసం రేసులో ముందుంది. ఈసారి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అనేక తాయిలాలను ఆ పార్టీ ప్రకటించింది. ఈ క్రమంలోనే తెలంగాణా రాష్ట్రంలో ప్రచార పర్వం ఊపందుకున్నది. జాతీయ పార్టీలు జాతీయ స్థాయి నేతలను రంగంలోకి దింపి ప్రచారం సాగిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీతో ఢీకొంటున్నాయి.బీజేపీ మోడీ, అమిత్ షా వంటి దిగ్గజ నేతలను, కాంగ్రెస్ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వంటి నాయకులను, బీఆర్ఎస్ కేసీఆర్, కేటీఆర్‌లతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నది.ఇక ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 11వ తేదీన హైదరాబాద్ వస్తారు. బీజేపీ తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే బహిరంగ సభలో నరేంద్రమోదీ ప్రసంగిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతున్న నేపథ్యంలో మోదీ పాల్గొనే రెండవ బహిరంగ సభ ఇది.కాగా తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సహా బీజేపీ సీనియర్ నాయకులు రాష్ట్రానికి వచ్చి ప్రచారం చేస్తున్నారు. ఇదిలావుండగా అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ నేతలు రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. 40 నియోజక వర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రసంగించిన బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు గురువారం రోజుతో తొలి దశ ప్రచారాన్ని పూర్తి చేశారు.దాదావు 50 నియోజకవర్గాల్లో ఈ నెల 13 నుంచి రెండవ దశ ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన పాల్గొంటారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు రోడ్ షోలు నిర్వహిస్తుండగా, పార్టీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారంపై దృాఎష్టి సారిస్తున్నారు. మంత్రి హరీష్ రావు సైతం ప్రచార భారాన్ని మోస్తున్నారు.ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో సహా కాంగ్రెస్ ప్రముఖ ప్రచారకర్తలు దీపావళి తర్వాత రాష్ట్రంలో మరోసారి ప్రచారాన్ని చేపట్టనున్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఇప్పటికే స్పష్టంగా అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కొన్ని నియోజకవర్గాలలో బహుముఖ పోటీ జరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల తుది జాబితా విడుదల చేశాయి. నామినేషన్ల దాఖలకు శుక్రవారం తో చివరి రోజు. మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరిగింది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఈనెల 15తో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. ఈనెల 30న పోలింగ్ నిర్వహిస్తారు.ఇప్పటికే దాదావు నామినేషన్ లను దాఖలు చేసిన అభ్యర్థులు ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. వివిధ పార్టీల నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా వ్యక్తిగత దూషణలకు కూడా దిగుతున్నారు .దీంతో చోట్ల పరిస్థితులు చేయి దాటిపోతున్నాయి. తిట్ల పురాణాన్ని కూడా కొనసాగిస్తున్నారు. తిట్ల దండకాన్ని అందుకోవడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముందున్నారు. రేవంత్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ తో పాటు కామారెడ్డి లో నామినేషన్ దాఖలు చేశారు. అక్కడ ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఢీకొంటు న్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సైతం తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్ తో పాటు కామారెడ్డి లో కూడా నామినేషన్ దాఖలు చేశారు. గజ్వేల్ లో బిజెపి సీనియర్ నేత ఈటెల రాజేందర్‌ను ఆయన ఢీకొంటున్నారు. ఫలితంగా ఈసారి జరుగు తున్న ఎన్నికలు పోటాపోటీగా సాగుతున్నాయి. ఓటర్ నాడి దొరకక పార్టీలు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నాయి.



**Repco Home Finance**

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**వరంగల్ బ్రాంచ్ : డో.నం 1-7-871/1, 1వ అంతస్తు,**
**వినాయక ప్లాజా, హంటర్ రోడ్, హన్మకొండ, వరంగల్, తెలంగాణ - 506 001.**

**డిమాండ్ నోటీసు**

**రుణగ్రహీత: శ్రీ M. బైరబోయిన రాంబాబు**, S/o. మంకజా బైరబోయిన, ప్లాట్ నెం.9, డోర్ నెం.3-14-1/A/1, యాదవ నగర్, RR గార్డెన్స్ దగ్గర, హన్మకొండ, వరంగల్ - 506009. **ఇంకా ఇక్కడ:** బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, స్పెక్ట్రా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, శివగంగ కాలనీ, LB నగర్, హైదరాబాద్ - 500074. **సహ-రుణగ్రహీత : శ్రీమతి బైరగోని మమత,** W/o. బైరబోయిన రాంబాబు, ప్లాట్ నెం.9, డోర్ నెం.3-14-1/A/1, యాదవ నగర్, RR గార్డెన్స్ దగ్గర, హన్మకొండ, వరంగల్ - 506009. హామీదారు : శ్రీ R. రమేష్ శ్రీపతి, S/o. రాజయ్య, నెం.3-1-327, కాకతీయ కాలనీ, హన్మకొండ, వరంగల్ - 506009. **ఇంకా వద్ద** : M.P.P.S చంద్రయ్య పల్లి స్కూల్, వరంగల్, తెలంగాణ - 506330.

డిమాండ్ నోటీసు **తేదీ: 08-08-2023, లోన్ A/C నెం.2181860000154,** మంజూరు **తేదీ: 18-01-2017** లోన్ రకం: ఇల్లు/ఫ్లాట్ నిర్మాణం, **మంజూరు మొత్తం: రూ.16,00,000/- NPA తేదీ: 29-01-2023, 08-08-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు **రూ.16,13,047/-** రుణ బకాయి మొత్తం మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి యొక్క వివరణ**

వరంగల్ జిల్లా హన్మకొండ (v) మరియు మండలంలో సర్వే నెం. 57 మరియు 70లో 200-00 చ.కి.లో ప్లాట్ నెం.9లో ఉన్న ఆ ఆస్తి మొత్తం మరియు పార్శిల్ మొత్తం. గజాలు, లేదా, 167.20 చ. మీటర్లు, వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జాయింట్-సబ్-రిజిస్ట్రార్, వరంగల్ (అర్బన్) మరియు సరిహద్దుల పరిధిలో. సరిహద్దులు: తూర్పు: 30' రోడ్డు, పడమర: ఇతరుల భూమి మరియు అశోక్ ప్లాట్, ఉత్తరం: శోభా రాణి ప్లాట్, దక్షిణం: జలందర్ రెడ్డి ప్లాట్


**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి చెప్పిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు రుణ ఒప్పందాన్ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున , మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. **పైన పేర్కొన్న రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు / హామీదారులకు** తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు **పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. రిజిస్టర్డ్ ద్వారా మీ అందరికీ అక్నాలెడ్జ్ డ్యూతో నోటీసు పంపబడింది.** ఈ నోటీసు **తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు** బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో **రెప్కో 2మ్ ఫైనాన్స్ లిమిటెడ్,** సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కు, అమ్మకం అప్పగించడం, సెక్యూర్డ్ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం. ఆస్తులు, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి ఎవరినైనా నియమించండి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయండి. సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క 13 (8) ప్రకారం, మేము మీ దృష్టిని ఆకర్షిస్తాము. సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు, ఒకవేళ సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత రుణదాత ద్వారా విధించే ఛార్జీలు మరియు ఖర్చులు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి మీరు నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

**తేది : 08-08-2023**

**అధీకృత అధికారి**
**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,**

# బిఆర్ఎస్ పాలనకు చరమ గీతం

**● తెలంగాణ భవిష్యత్‌ను కామారెడ్డి నిర్ణయించబోతోంది ● బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి ● కేసీఆర్‌ను ఓడించడానికి కామారెడ్డి వచ్చా ● కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ భవిష్యత్తు కామారెడ్డి ప్రజలు నిర్ణయించబోతున్నారని, బీఆర్ఎస్ పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కోసం దేశం ఆసక్తిగా చూస్తోందన్నారు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. శుక్రవారం కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో ప్రసంగించారు. ఎమ్మెల్యేగా కావాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడైనా గెలిపిస్తారు కానీ కేసీఆర్ ను ఓడించేందుకు కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నా అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ భవిష్యత్తు కామారెడ్డి ప్రజలు నిర్ణయించబోతున్నారు. బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కోసం దేశం ఆసక్తిగా చూస్తోంది. గజ్వేల్ ప్రజలను కేసీఆర్ పదేళ్లపాటు మోసం చేశారు. కామారెడ్డి భూములపై కేసీఆర్ కన్ను పడింది అందుకే పోటీ చేస్తున్నారు అని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ సచివాలయానికి రారు ప్రజా సమస్యలను పరిష్కరించరు అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 2015లో లింబయ్య అనే రైతు సెక్రటేరియట్ ఎదురుగా ఉరేసుకున్నాడు. రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. అమ్మకం కోసం తీసుకొచ్చిన ధాన్యం కుప్ప మీదే రైతు బీరయ్య ప్రాణం పోయింది. కేసీఆర్ మీది ఇదే ఊరని చెవ్తున్నావు కోనాపూర్లో నీ తల్లి గారి ఊరే అయితే ఆత్మహత్య చేసుకున్న రైతులను ఎందుకు ఆదుకోలేదు అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డిని బంగారు తునక చేస్తా అంటున్న నువ్వు గజ్వేల్లో ఏం చేసినవు?. గజ్వేల్ ప్రజలు నీకు అండగా ఉంటే కామారెడ్డికి ఎందుకు వచ్చినవ్. కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్తో భూములు కొల్లగొట్టడానికి వస్తున్నావు అని రేవంత్ రెడ్డి విమర్శించారు. రైతులు తిరగబడటంతో కొడుకును పంపి మాస్టర్ ప్లాన్ రద్దు చేసిండు. రద్దయింది మాస్టర్ ప్లాన్ కాదు.. మీ ప్రభుత్వమే రద్దయింది అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఒక బీసీ బిడ్డ గంపగోవర్ధన్ సీటు కేసీఆర్ గుంజుకున్నాడు అని రేవంత్ రెడ్డి విమర్శించారు. గంప గోవర్ధన్ను గంప కింద కమ్మినట్లు కామారెడ్డి ప్రజలను కూడా గంప కింద కమ్మాలనుకుంటే కామారెడ్డి ప్రజలు ఊరుకోరన్నారు. నీకు బీసీ నేత సీటు కావాల్సి వచ్చిందా? అన్నారు. కేసీఆర్ పోటీ చేయాలనుకుంటే సిద్దిపేట, సిరిసిల్ల లేవా? అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కామారెడ్డి ప్రజలు కేసీఆర్ ను బండకేసి కొట్టుడు ఖాయమన్నారు.

కేసీఆర్ను రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే లక్ష కోట్లు సంపాదించుకున్నారని, ఇప్పుడు మూడోసారి గెలిపించమని చెబుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికే పదవులు వచ్చాయన్నారు. మీరు పదవులు అనుభవించేందుకు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారా? ఆర్టీసీ కార్మికులు, సింగరేణి కార్మికులు, ఉద్యోగులు ఉద్యమాలు చేశారా? అని నిలదీశారు. తాను ఎమ్మెల్యేను అవ్వాలంటే తనను ఎక్కడైనా ప్రజలు గెలిపిస్తారని, కానీ కేసీఆర్ను రాజకీయంగా బొంద పెట్టాలనే ఉద్దేశ్యంతోనే తాను కామారెడ్డిలో పోటీ చేస్తున్నా నన్నారు. కేసీఆర్కు బుద్ధి చెప్పాలని షబ్బీర్ అలీతో పాటు, తమ పార్టీ అధిష్ఠానం తనకు చెప్పిందన్నారు. ఎమ్మెల్యేను కొనడానికి పోయిన రేవంత్ ను మీరు ఎమ్మెల్యే చేయొద్దు అని కేసీఆర్ అంటుండు..40 ఎమ్మెల్యేలను 12 మంది ఎమ్మెల్, ఇద్దరు ఎంపీలను కొన్నది నీవు కదా గంపగోవర్ధన్ ఏ పార్టీ వాడు... ఆయన్ను టీడీపీ నుంచి నువ్వు కొనలేదా? ఆలుగడ్డ శీను, సబితమ్మ తదితరులను ఏ పార్టీ గెలిపిస్తే... వారు ఏ పార్టీలో ఉన్నారని రేవంత్ రెడ్డి నిలదీశారు. టీడీపీ, కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నుంచి ఎమ్మెల్యేలను, జెడ్పీటీసీలను, ఎంపీటీసీలను కొనుగోలు చేసింది నిజం కదా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అమ్మకాలు, కొనుగోలు కేంద్రంగా మార్చిందే కేసీఆర్.. కేసీఆర్ కు నేను సూటిగా సవాల్ విసురుతున్నా ఎమ్మెల్యేలు , ఎంపీలు, ప్రజాప్రతినిధుల కొనుగోళ్లపై సీబీఐ విచారణకు నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా? నీవు సిద్ధమైతే వెంటనే సీబీఐకి ఉత్తరం రాయాలని సవాలు విసిరాడు రేవంత్ రెడ్డి. కామారెడ్డి ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ గెలవాలి...ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



**HARIOM**

**హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్**
**CIN:L27100TG2007PLC054564**
నమోదిత కార్యాలయం: 3-4-174/12/2, సమర్పన్, 1వ అంతస్తు, స్పెన్సర్స్ లేన్ ప్రక్కన, పిల్లర్ నెం. 125, అత్తాపూర్, హైదరాబాద్, తెలంగాణ - 500048, ఇండియా.
Website: www.hariompipes.com, Email:cs@hariompipes.com, Phone: 040-24016101

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన రెండవ త్రైమాసిక మరియు అర్థ సంవత్సరానికి అన్‌డిట్ చేయని ఆర్థిక ఫలితాల సంగ్రహం.

(ఐఎన్ఆర్ లక్షలలో గణాంకాలు ఇపిఎస్ తప్ప)

| Sr. నెం. | వివరములు | మూడు నెలల అంతానికి | | | అర్థ సంవత్సర అంతానికి | | సంవత్సరాంతానికి |
|---|---|---|---|---|---|---|---|
| | | 30.09.2023 | 30.06.2023 | 30.09.2022 | 30.09.2023 | 30.09.2022 | 31.03.2023 |
| | | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌కాని | ఆడిట్‌అయిన |
| 1. | మొత్తం ఆదాయం | 30,309.63 | 24,122.66 | 12,723.45 | 54,432.28 | 26,987.65 | 64,446.03 |
| 2 | EBITDA | 3,678.06 | 2,922.97 | 1,622.84 | 6600.99 | 3,257.26 | 8,263.15 |
| 3. | పన్నుకు ముందు నికర లాభం/ (నష్టం). | 2,022.75 | 1,974.68 | 1,242.47 | 3997.40 | 2,521.13 | 6,282.66 |
| 4 | పన్ను తర్వాత నికర లాభం/ (నష్టం). | 1,477.62 | 1,544.15 | 927.06 | 3021.73 | 1,880.82 | 4,620.80 |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం | 1,480.33 | 1,546.86 | 925.61 | 3027.15 | 1,877.90 | 4,631.64 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 2,761.84 | 2,761.84 | 2,547.62 | 2,761.84 | 2,547.62 | 2,761.56 |
| 7. | ఇతర ఈక్విటీ | ---- | ---- | ---- | 37,777.50 | 21,989.24 | 34,755.10 |
| 8 | ఒక్కో షేరుకు 8 ఈమింగ్స్ (ఒక్కొక్కటి ముఖ విలువ రూ.10/-) (కార్యకలాపాలను కొనసాగించడం మరియు నిలిపివేయడం కోసం) ప్రాథమిక (రూ.) డైల్యూటెడ్ (రూ.) | 5.35<br>4.77 | 5.59<br>4.99 | 3.64<br>3.64 | 10.94<br>9.76 | 7.45<br>7.45 | 18.30<br>18.29 |

గమనికలు:
1. సెప్టెంబర్ 30, 2023, జూన్ 30, 2023 మరియు సెప్టెంబర్ 30, 2022తో ముగిసిన త్రైమాసికానికి మరియు సెప్టెంబర్ 30, 2023 మరియు సెప్టెంబర్ 30, 2022తో ముగిసిన అర్థ సంవత్సరాలకు EPS వార్షికం కాదు.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఫైల్ చేసిన ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారం. ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌లలో అంటే www.bseindia.com/www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.hariompipes.comలో అందుబాటులో ఉంది.

స్థలం: హైదరాబాద్
తేది: 10-11-2023

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు తరపున
హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
రూపేష్ కుమార్ గుప్తా
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00540787

ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్య్రం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పనిచేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగానైనా విద్యా హక్కు పరి రక్షణ గురించి ఆలోచించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యా హక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడమూ ఒక సవాల్. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగమంది; ప్రథమ్ సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్ కులాల్లో ఇది 55% షెడ్యూల్ తెగల్లో 63% దాకా ఉందని అంచనా.

## విద్యా హక్కు పరి రక్షణ అందరి బాధ్యత

విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనలతో విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకొని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించ గలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలలపై ఉంటుందని చట్టం పేర్కొంటోంది.


న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వా మిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణ చార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచ గల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియ గానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. గురుబంధకారే స్యాత్/ రుశబ్దంతి నిరోధకః, అంధకార నిరోధిత్వా/ గురురిత్యే విధీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే అజ్ఞానమనే అంధకారాన్ని పార్రదోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. విద్యార్థుల భవిష్యత్పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణ లుగా శ్రీరాముడు- విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు- సాందీపుడు, శివాజీ- సమర్థ రామదాసు, వివేకానంద- రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ- పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలోఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు అనేవారు.ఉపాధ్యాయ లోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనక బడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయుల కృషి పరంగా ఇది చాలా కీలక సమయం. విద్య యొక్క భవిష్యత్తును మరియు బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యాలక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారి పోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణ బద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి.

# సమగ్ర కులగణన ప్రకంపన

**వి. వీరాంజనేయులు**
**సూర్య బ్యూరో , 9 392234163**

- చట్టబద్ధతతో నిమిత్తం లేకుండానే మరో ప్రస్థానం
- బీహార్ తరహాలో ప్రభుత్వ అడుగులు
- సాధారణ ఎన్నికల నేపథ్యంలో విభిన్న వాదనలు
- సర్వే పూర్తయ్యే నాటికి రానున్న స్పష్టత
- ఏపీ సర్కారు నిర్ణయం ప్రభావం తెలంగాణ పై పడే ఛాన్స్



రాష్ట్రంలో సమగ్ర కులగణన చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమీప భవిష్యత్తులో రాజకీయ ప్రకంపనలు సృష్టించే అవకాశాలున్నాయి. కేంద్ర స్థాయిలో చట్టబద్ధత లేకుండానే రాష్ట్రస్థాయిలో కుల గణన నిర్వహించడం సాహసోపేత నిర్ణయం అయినప్పటికీ, క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకుల అంచనా. కుల గణన అనేది జాతీయ స్థాయిలో తేలాల్సిన అంశం. సమగ్ర కుల గణన ద్వారా ఆయా సామాజిక వర్గాల వారికి జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగ , ఉపాధి , రాజకీయ అవకాశాలు మెరుగుపడడానికి ఆస్కారం ఉంటుంది. ఎవరెంతో వారికంత అనే ప్రాతిపదిక గా అందరికీ సమన్యాయం జరగాలనే డిమాండ్ దశాబ్దాలు వినిపిస్తూనే ఉంది. ఎస్సీ ఎస్టీ జనాభా కేంద్ర ప్రభుత్వం లెక్కిస్తుంది కాబట్టి ఇప్పటికే స్పష్టత ఉంది. కానీ ఇతర కులాలు ఇంత శాతం ఉండొచ్చు అని అంచనా మరియు ఊహలు తప్ప వాస్తవ లెక్కలు లేవు.. కులం చుట్టూ రాజకీయం చేసుకుంటూ, కుల ప్రాతిపదికన ఓట్లు వేసుకుంటూ, కుల ప్రాతిపదికన పంచుకుంటూ, ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో స్పష్టత అయితే లేకపోవడం గమనార్హం. ఏ కులం వారు ఎంత శాతం జనాభా లో ఉన్నారు అనే లెక్క నిక్కచ్చిగా తేలాలంటే కుల గణన అనివార్యం అవుతుందనిడంలో సందేహం లేదు. వాస్తవానికి ప్రతిపక్షం లో ఉన్నపుడు డిమాండ్ చేసి అధికారంలోకి వచ్చాక కూడా హామీ ఇచ్చి లెక్కేసే సమయంలో భారతీయ జనతా పార్టీ వెనకడుగు వేసింది. ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం అయితే చట్టబద్ధంగా కులగణన , జనగణన కుదరదు. కానీ కేంద్రం తలచుకుంటే సాధ్యం కానిది లేదు. కాంగ్రెస్ పార్టీ కూడా సహకారం ఇస్తుంది అయితే కేంద్ర ప్రభుత్వానికి ఆ ఉద్దేశం లేదని

తాజా పరిణామాలను బట్టి విధితమవుతుంది. వాస్తవానికి కులగణన అనే తేనెతెట్టెను తొలుత కదిపింది బీహార్ లోని నితీష్ కుమార్ ప్రభుత్వం. దేశవ్యాప్తంగా ఇదో ట్రెండింగ్ హామీగా మారింది అనడం అతిశయోక్తి కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో బిసి గణనకు మద్దతుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు లేఖ రాయడం ద్వారా టిడిపి తమ అంగీకారాన్ని తెలిపింది. జగన్ సర్కార్ కేబినేట్ ఆమోదం, ఆపై అసెంబ్లీ తీర్మానం చేసింది. అయితే పార్లమెంటు లో పోరాటం లేదు. ఉపయోగమూ లేదు. కుల రహిత సమాజం అంటున్న జనసేన స్పష్టత ఇవ్వలేదు. ఇవుడు రాష్టం లో సమగ్ర కులగణనకు జగన్ సర్కార్ ఆమోదం తెలపగా, దీనికి సంబంధించిన ప్రక్రియ నవంబర్ మూడోవారంలో ప్రారంభం కానున్నది. వచ్చే సాధారణ ఎన్నికల లోపు కులాల లెక్కలు వస్తాయి. బీసీ గణన అయితే ఒక లెక్క . కానీ ఇప్పుడు చేస్తోంది కులగణన. ప్రతీ కులం లెక్క తేలుతుంది. కులగణన వలన కుల వ్యవస్థ మరింత బలపడుతుంది. కులాల మధ్య విబేధాలు ఎక్కువ అవుతాయి.విద్య ఉద్యోగం లో రిజర్వేషన్లు రాజకీయ వాటాలపై డిమాండ్లు ఎక్కువ అవుతాయి.

బిసి వర్గీకరణ లెక్కలపై వివాదం వస్తుంది. తన పాలన వైఫల్యాలు ఎన్నికల సమయం లో ఎత్తిచూపకుండా, కనపడకుండా కులాల మధ్య విభేదాలు ఎంత ఎక్కువ అయితే జగన్ కి అంత మంచిదనే అభిప్రాయం లేకపోలేదు.

జగన్ సర్కార్ కి గ్రామ స్థాయిలో అధికారికంగా ఉన్న సచివాలయ వ్యవస్థ ద్వారా ఎప్పుడో కులగణన చేసి ఉండవచ్చు. అయితే ఇప్పుడు ఎన్నికల ముందు 'రాజకీయ' శ్రీకారం చుట్టడంలో మతలబులు సైతం ఉన్నాయనే అభిప్రాయం సైతం లేకపోలేదు. కేంద్ర చట్టబద్ధత లేనప్పుడు భవిష్యత్తులో విద్య , ఉద్యోగం లో పెరగబోయే రిజర్వేషన్ల డిమాండ్ నెరవేర్చడం కుదరని పని. ఇది ప్రధాన సమస్య. రాజకీయ పదవులు ఇవ్వడం ద్వారా కవర్ చేసుకోవడమే జగన్ ప్రధాన ఉద్దేశం. అభివృద్ధి లేకున్నా సంక్షేమం, కులం ఈ రెండే బలం అనుకున్న జగన్ కి ఇది ఒక అవకాశం. ఇప్పటికే బిసి, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీలకు పదవులు ఇచ్చిన జగన్ దామాషా ప్రకారం ఎంఎల్ఏ, ఎంపీ సీట్లు కేటాయించే అవకాశం ఉంది. వాస్తవానికి కులం అనేది ఆయా వృత్తుల ద్వారా పుట్టింది. ఆయా కుల వృత్తులకు చేయూత ఇచ్చే పథకాలు తద్వారా ఆర్థిక లబ్ది చేకూర్చగలిగితే ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగం ఉంటుంది. అలా కాకుండా నిధులు, విధులు, అధికారాలు లేని ఉత్తుత్తి రాజకీయ పదవుల వలన ఉపయోగం ఉండదనే అభిప్రాయం ఉంది.

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని విపక్ష ఇండియా కూటమి డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఏపీలో కులాల సర్వే చేపట్టేందుకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నవంబర్ 21 నుంచి ఈ కులాల సర్వే జరగబోతోంది. రెండు నెలల్లో ఈ సర్వే పూర్తి చేసి ఫలితాలు కూడా ప్రకటించేందుకు అధికార వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో తమకున్న వాలంటీర్లు, ఇతర సిబ్బందిని మోహరించబోతోంది. అయితే రాజకీయంగా ఈ సర్వే మరి వైసీపీకి ఆశించిన ప్రయోజనం చేకూరుస్తుందా లేదా అన్న చర్చ సర్వత్రా జరుగుతోంది.

కులాల కుంపట్లతో అలరారే ఆంధ్రప్రదేశ్ లో వాటికున్న ప్రాధాన్యం అంతా ఇంతా కాదు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో అయితే కులాల గురించిన చర్చ తీవ్రంగా జరుగుతుంటుంది. ఇది కొన్ని సంవత్సరాలుగా జరుగుతూ వస్తున్నదే. దీనికి సంబంధించి రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో ఈ ప్రతిపాదన నత్తనడక నడుస్తూ వస్తున్నది. ఏ కులానికి టికెట్లు ఇచ్చారు, ఏ కులానికి టికెట్ ఇస్తే ఓట్లు పడతాయి, నియోజకవర్గంలో ఏ కులం జనాభా ఎంత ఉంది, ఇలాంటి చర్చలు తీవ్రంగా జరుగుతుంటాయి. అన్ని రాజకీయ పార్టీలలో కూడా ఇదే తంతు. వీటి ఆధారంగానే రాజకీయ పార్టీలు టికెట్లు కూడా కేటాయిస్తుంటాయి. ఈ మధ్య మారిన ట్రెండ్ లో రిజర్వుడ్ సీట్లతో పాటు జనరల్ సీట్లలోనూ రిజర్వుడ్ కేటగిరీల అభ్యర్థులకు టికెట్లు ఇస్తూ ఆయా వర్గాల ఓట్లు కొల్లగొట్టేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి.ఇలాంటి సమయంలో ఏపీలో కులగణన చేపట్టడం ద్వారా రిజర్వేషన్ పొందుతున్న వర్గాల ఓట్లను గంపగుత్తగా కొల్ల గొట్టేందుకు అధికార వైసీపీ ఈ నిర్ణయం తీసుకున్నదని అభిప్రాయం నెలకొంది. ఇందులోనూ ముఖ్యంగా రాష్ట్రంలో దాదాపు 50 శాతం ఉన్నారని చెబుతున్న బీసీ ఓట్లను టార్గెట్ చేస్తూ వైసీపీ సర్కార్ ఈ కులాల సర్వే చేపడుతోంది. గతంలో విపక్ష టీడీపీకి దశాబ్దాలుగా అండగా ఉన్న బీసీలు తొలిసారి వైసీపీవైపు మొగ్గడంతో రాష్ట్రంలో భారీ విజయాన్ని అందుకున్న జగన్, ఇప్పుడు దాన్ని సుస్థిరం చేసుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఈ దిశగా అడుగులేస్తున్నారు.ఇదంతా ఓ ఎత్తయితే, రాష్ట్రంలో కులాల సర్వే చేపట్టి ఫలితాలు ప్రకటించడం ద్వారా ఆయా వర్గాలు ఎప్పటి నుంచో జనాభా ప్రాతిపదికన సీట్లు, రిజర్వేషన్లు కేటాయించాలంటూ చేస్తున్న డిమాండ్లకు ఊతం లభించడం ఖాయం. అలాగే కులాల సర్వేలో ఏ కులం జనాభా ఎంత ఉందో తేలిపోతుంది కాబట్టి, దాని ప్రాతిపదికగా కేటాయింపులు పెంచాల్సిన పరిస్థితి, హామీలు ఇవ్వాల్సిన పరిస్థితి కూడా తలెత్తుతుంది. ఇవన్నీ చేసే పరిస్థితి ఉంటే వైసీపీ కచ్చితంగా లబ్ది పొందుతుందని భావిస్తున్నారు. కానీ ఇప్పటికే దీంతో సంబంధం లేకుండానే భారీ సంఖ్యలో సీట్లు, పదవులు ఇస్తున్న వైసీపీకి ఇప్పుడు సర్వేతో కొత్తగా ఒనగూరే ప్రయోజనం ఏమిటన్నది స్పష్టం కాలేదు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ లో విపక్ష టీడీపీ గతంలో దశాబ్దాల పాటు బీసీల ఓట్లతో అధికారం అనుభవించింది. అలాగే బీసీలకు తమ పార్టీలో అత్యున్నత పదవులు కట్టబెట్టింది. అయితే గత ఎన్నికల సమయంలో ఇందులో కొన్ని కులాలు దూరం కావడంతో ఇబ్బందుల్లో పడ్డ టీడీపీ ఇప్పుడు కులాల సర్వేలో జనాభా ఎంతో తేలితే దాని ఆధారంగా మార్పులు చేర్పులు చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే తాము అధికారంలోకి వస్తే ఆయా వర్గాలకు ఏం చేస్తుందనే హామీలు కూడా ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇంకా చెప్పాలంటే ఈ విషయంలో వైసీపీతో పోటీ పడి కేటాయింపులు చేస్తే తప్ప టీడీపీకి ప్రయోజనం ఉండకపోవచ్చని అంచనా. చట్టబద్ధతతో నిమిత్తం లేకుండా ఏపీ ముఖ్యమంత్రి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న సందర్భాలు లేకపోలేదు. గతంలో దిశ చట్టం కు సంబంధించి ఎంతో ఆర్భాటం జరిగింది. కేంద్రం నుంచి చట్టబద్ధతకు సంబంధించిన ప్రక్రియ ముందుకు సాగలేదు. అయినప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాలతో చట్టాన్ని కొంతమేర ముందుకు నడిపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేయబోయే సమగ్ర కుల గణన ప్రభావం పొరుగునే ఉన్న తెలంగాణ రాష్ట్రం పై సైతం చూపే అవకాశాలు సుస్పష్టం. ఏపీలో ఈ ప్రయోగం సక్సెస్ అయితే, ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ బాట పట్టే అవకాశాలు లేకపోలేదు. వాలంటీర్ వ్యవస్థ నుంచి ఇతర అనేక పథకాల అమలు నేపథ్యంలో పలు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వచ్చి వారి రాష్ట్రాలలో అమలు చేసేందుకు ఆసక్తిని కనబరిచాయి. కులగనన విషయంలో కూడా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేసిన అడుగు రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రకంపనలు సైతం సృష్టించే అవకాశాలు లేకపోలేదు.

# ఓటుతోనే ఫిరాయింపులకు అడ్డుకట్ట

- పార్టీ పీరాయింపులపై ఆందోళన కలిగిస్తున్న ఏ.డి.ఆర్. గణాంకాలు
- అధికారం కోసం ప్రలోబాలు పెట్టి గోపీలను ప్రోత్సహిస్తున్న పార్టీలు
- ఇందుకకోసం ప్రజలకు ఇచ్చిన హామీలకు సైతం మంగళం
- సూక్ష్మ స్థాయి ప్రణాళికల రూపకల్పనలో అన్ని పార్టీలు విఫలం
- ప్రజాస్వామ్యానికి తిలోద కాలిచ్చె సంస్కృతి పెరుగుతోంది

**నేదునూరి కనకయ్య**
**9440245771**

చట్టసభలకు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ పిరాయింపులు అప్రతిహతంగా కొనసాగుతూ విలువలకు విడాకులు ఇస్తూ రాజకీయ భ్రష్టా చారనికి పాల్పడి ప్రజాస్వామ్యానికి తిలోద కాలిచ్చె సంస్కృతి నెలకొనడం శోచనీయం.ఇటీవల ప్రజాస్వామ్య సంస్కరణలసంఘం(ఏ.డి.ఆర్) పార్టీ పిరాయింపుల మీద విడుదల చేసిన గణాంకాలునేతల సిగ్గుమాలిన రాజకీయ వైఖరికి పదవీ వ్యామోహానికి దర్పణం పడుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయడానికి టిక్కెట్స్ లభించని అభ్యర్థులు అలకలు తిరుగుబాట్లు పార్టీ పిరాయింపులతో రాజకీయ పార్టీలను రాజకీయ సంక్షోభంలోకి నెట్టివేయడం రాజకీయ చతురతకు ఉనికి గామారింది. ఎన్నికల సమయంలో గోడదూకుడు నాయకులు భారత దేశమశంలో కోకల్లలు ఉన్నారు .ఎన్నికల బరిలో దిగి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనే లక్ష్యంతో భారత దేశ వ్యాప్తంగా 2016 2020 మధ్య కాలములో 433 మంది ఎం. పీలు ఎమ్మెల్యేలు అనాదిగా వున్న స్వపక్షాలకు రాజకీయ పార్టీలకు రాజీనామాలు చేసి పార్టీలను వదిలి వేరే పార్టీలకు వలస పోతున్నారు. దేశములో గత సంవత్సరం ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో 85 మంది ఎమ్మెల్యేల తోపాటు276 మంది అభ్యర్థులు పార్టీలు పిరాయించారు.


అధికార కాంక్ష గెలువాలనే కోరిక ఇతర పార్టీల సభ్యుల మీద ప్రలోబాల వల వేస్తూ తమ పార్టీలోకి వలసలను ప్రోత్సహించే రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి.పార్టీ సిద్ధాంతాలు చెల్లని కాసులైనాయి.పార్టీ విధేయత అంగడి సరుకు అయ్యింది. సీనియారిటీపార్టీకి చేసిన సేవలు అంకిత భావం అడ్రస్ లేకుండా పోయింది. గెలువు గుర్రాల పేరు మీద బి 'సి 'ఎస్సి 'ఎస్టీవర్గాలు చట్ట సభల్లో ప్రవేశానికి అనర్హులైన విచిత్ర పరిస్థితి దాపురించింది.నాయకులు ప్రజల్లో నుండి కాకుండా నొట్ల కట్టోలోంచి వుట్టుకొస్తున్నారు.

ఎన్.ఆర్.ఐ ల అవతారం ఎత్తి పార్టీ టిక్కెట్లు కోట్లు పోసి కొని సేవా భావం వున్న ఉత్తమ వ్యక్తుల స్థానములో ధన స్వాములకు రేపిస్టులకు మాఫియా డాన్ లకు టికెట్ల కేటాయింపులో రాజకీయ పార్టీలుపోటీపడుతున్నాయి.రాజకీయాలలో కార్పొరేట్ శక్తులు .విజ్రుంబిస్తున్నాయి.

అప్పు తీసుకొని ప్రభుత్వ బ్యాంకులు లూటీ చేసిన వారికి రియల్ 'మాఫియా డ్రగ్' మాఫియా గ్యాంగ్ లీడర్స్ కు టిక్కెట్లు ఇవ్వడంలో రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల అనైతిక అరాచక నేతలు మన దేశ ప్రజాస్వామ్యాన్ని పీరాయింపుల స్వామ్యంగ మార్చుతున్నారు.దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తొలి రోజుల్లో రాజకీయాలలో నైతికత పార్టీ సిద్ధాంతాలకు తిలోధాకలిచ్చే సంస్కృతి ప్రభలడం పట్ల మన దేశ ప్రథమ ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సమస్యలు వాటి పరిష్కార మార్గాల పట్ల నాయకులు ప్రచారం చేయడం లేదు.దీర్ఘకాలిక అభివృద్ధి పట్ల నాయకులు ఆసక్తి శ్రద్ధ చూపడం లేదు. తాత్కాలిక తాయిలాలకు ప్రజలను బానిసలు చేస్తూ ఓట్లు వేయించుకొని ప్రజల పాట్లు పట్టించుకోకుండా ప్రజా ప్రగతిని విస్మరిస్తున్నారు.

ఉచిత హామీలు ' ఆర్థిక ప్రలోబాలు మోసం మాటలు వ్యక్తి గత దూషణలు చేయడములో రాజకీయ పార్టీలు పరస్పరం పోటీ పడుతున్నాయి. నేటి రాజకీయాలు నేర చరితుల మయమైనాయి.నీతి నిజాయితీ లేని నాయకులు ప్రజా ప్రతినిదులుగా రూపాంతరం చెంది రాజకీయాలను వాణిజ్య పరం చేశారు.కోట్ల రూపాయలు ఇచ్చి టిక్కెట్ కొనుక్కొని కోట్లాది ధనం ఓటర్లకు పంచి ఎన్నికల్లో గెలిచి పెట్టిన పెట్టుబడి కంటే 10 రేట్లు అక్రమంగా సంపాదించడం కోసం రాజకీయాలు దోహదప డుతున్నాయి. అందిన కాడికి దోచుకోవడం దాచుకోవడమే ప్రజాసేవకు పరమార్థమైంది. ఫిరాయింపుల నిషేధచట్టం అమలుకు నోచుకోక పోవడం వల్ల గంప గుత్తా పార్టీ ఫిరాయింపులు జోరందు కోవడం గమనార్హంప్రజల విశ్వాసం తీర్పుతో సంబంధం లేకుండా అయారాం గయారాంలతో ప్రభుత్వాలు మారిపోయే పరిస్థితులు రాజ్యమేలు తున్నాయి.

ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలుఅభ్యర్థులు నామ మాత్రం మేనిఫెస్టో లు విడుదలచేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటలకు హామీలకు మంగళం పాడే సంస్కృతి నెలకొనడం వల్లసామాన్యుని సాధికారిత 'మహిళా' మైనారిటీ 'యువజన సాధికారిత ఎండ మావిగానే మిగిలిపోయేఅవకాశంఉంది.ప్రజలను కుల' మత ప్రాంతీయ వేర్పాటు వాద పేరున విభజించి పాలించే ఓటు బ్యాంకు రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి.అవినీతి 'అవకాశవాదమే ఆదర్శంగా రాజకీయ పార్టీలు తమ



కార్యక్రమాలను కొనసాగిస్తే రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విద్య అందరికీ వైద్యం అందని ద్రాక్షే అవుతుంది.రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రజల అభిప్రాయాలను సేకరించాలి .పౌరసమాజంతో చర్చించి ప్రజా మేనిఫెస్టో రూపొందించాలి.

పార్టీలు పోటీచేసే అభ్యర్థి నియోజకవర్గ స్థాయిలో సూక్ష్మ స్థాయి ప్రణాళికలతో అమలు చేసే అభివృద్ధి పథకాలు ప్రాజెక్టుల నిర్మాణం మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద పీట వేయాలి .నియోజక వర్గము భౌగోళిక పరిస్థితులు లభించే భౌతిక వనరులు సహజ వనరులు' మానవ వనరుల అభివృద్ధి కోసం అవలంబించే అభివృధి వ్యూహాలు పేదరిక నిర్మూలన' నిరుద్యోగ నిర్మూలన 'వ్యవసాయ పారిశ్రామిక' సేవా రంగాల అభివృద్ధికి చేపట్టే ఆర్థిక విధానాలు ఓటర్లకు పత్రిక ల్లో ప్రకటించాలి.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే బహుముఖ ఆర్థిక సామాజిక వ్యూహాల అమలుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకునే శక్తి సామర్థ్యాలు అభివృద్ధి సంక్షేమం పట్ల అంకిత భావం వున్న ఉత్తమ అభ్యర్థులను చట్ట సభల్లో సభ్యులుగా ఎన్నుకోవడంలో ఓటర్లు తమ విజ్ఞతను ప్రదర్శించాలి . ప్రభుత్వం ప్రజాప్రానిధ్య చట్టానికి సవరణలు చేసి పార్టీ పిరాయింపులను అడ్డుకోవాలి .ఎన్నికల సంఘం పార్టీ పిరాయించిన వ్యక్తిని ఐదు సంవత్సరాల వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడి గా ప్రకటించాలి.

పార్టీ పీరాయించిన వ్యక్తుల జాబితా రూపొందించి పత్రికల్లో ప్రచారం చెయ్యాలి. ఓటర్లు ఉత్తమ అభ్యర్థులనుఎన్నుకోవాలి .తమ అమూల్యమైన ఓటు హక్కు వినియోగించి పార్టీ ఫిరాయింపుదారులను అడ్డుకోవాలి. ఓటరు ఓటు అనే ఆయుధంతో అరాచక అనైతిక అవినీతి పీరాయింపు రాజకీయాలకు చరమ గీతం పాడాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే శక్తి సామర్థ్యాలు ఉన్న ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకోవాలి. పాలనలో పారదర్శకత జవాబు దారీతనం ప్రజలకు అందుబాటులో వుండే అభ్యర్థులకు ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి దోహదపడాలి. ఓటర్లు నిర్లిప్తత విడనాడి ప్రభుత్వాల ఏర్పాటులో క్రియా శీలక పాత్ర పోషించాలి. సుస్థిర రాజకీయ వ్యవస్థఏర్పాటుతో ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం బలోపేతానికి ఓటర్లు ఉద్యమించాలి .

# ఢిల్లీలో పెరుగుతున్న ఎ.క్యు.ఐ

ఈ మధ్యన ఢిల్లీలో గాలి నాణ్యత సూచిక ( ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ - ఎ.క్యు.ఐ) అధికంగా ఉందని, దీని కారణంగా ప్రజలు బయటకు రావడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని చూస్తున్నాం. అసలు ఎ.క్యు.ఐ అంటే ఏమిటి ? దీనిని ఎలా కొలుస్తారు ? కారణాలు , పరిష్కారాలు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఎ.క్యు.ఐ అంటే ....** ఎ.క్యు.ఐ అనేది గాలి నాణ్యత సూచిక. ఇది ఒక ప్రాంతంలో ప్రస్తుతం గాలి ఎంత కలుషితమై ఉందనే దానిని సూచిక విలువ తెలియజేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూవుతాయో ఈ సూచికల విలువల బట్టి తెలుసుకోవచ్చు. గాలిలో ఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవడం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు. అవి పర్టిక్యులేట్ పదార్థం పి.యం 2.5 మరియు పి.యం 10 ( పి.యం 2.5 అనేది 2.5 మైక్రాన్ల కంటే తక్కువ వ్యాసం కలిగిన మరియు పి.యం 10 అనేది 10 మైక్రాన్ల కంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను సూచిస్తుంది ), ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ , సల్ఫర్ డయాక్సైడ్, లెడ్ మరియు అమ్మోనియా ఉద్గారాలు. వీటి రీడింగ్లు ప్రతి గంటకుగుర్తించబడతాయి. ప్రతి దేశం వాయు నాణ్యతా ప్రమాణాల ఆధారంగా వాయు నాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మేటర్ ( పి.యం ) అనేది గణనీయమైన కాలుష్య కారకం. గాలిలో పి.యం 2.5 మరియు పి.యం 10 లను కొలవడం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు మైక్రోగ్రాములలో కణాలను కొలుస్తుంది. ఇది గాలిలో ఉండే ఘన కణాలు మరియు ద్రవ బిందువుల మిశ్రమం. ధూళి, పొగ మరియు మసి వంటి కొన్ని కణాలు మన కళ్ళకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. పవర్ ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్య కారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యలను ఏర్పరుస్తాయి, తద్వారా రేణువులు ఉత్పత్తి అవుతాయి.

**ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఇండియా:** వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు 1981లో వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం ఆమోదించబడింది. నిబంధనలను సరిగా అమలు చేయకపోవడం వల్ల కాలుష్యాన్ని తగ్గించడంలో ఈ చట్టం విఫలమైంది. స్వచ్ఛ భారత్ మిషన్ కింద భారతదేశ వాయు నాణ్యత సూచికను కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వైద్య నిపుణులు, ఎయిర్ క్వాలిటీ నిపుణులు, విద్యావేత్తలు, అడ్వకేసీ గ్రూపులు, ప్రత్యేక నిపుణులతో బృందాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ఐ.ఐ.టి కాన్పూర్ సాంకేతిక అధ్యయనాన్ని అందించింది. 2014 సం.లో ఐ.ఐ.టి కాన్పూర్ మరియు నిపుణుల బృందం భారతదేశానికి ఎ.క్యూ.ఐ పథకాన్ని సిఫా ర్సు చేసింది. 2015సం.లో భారత ప్రభుత్వం ఐ.ఐ.టి కాన్పూర్తో కలిసి నేష నల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ను ప్రారంభించింది.కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు దేశంలోని 240 నగరాలను కవర్ చేస్తూ నేషనల్ ఎయిర్ మానిటరింగ్ ప్రోగ్రామ్ ( జాతీయ వాయు నాణ్యత పర్యవేక్షణ కార్యక్రమం )ని నిర్వహిస్తున్నాయి. ఈ నెట్వర్క్ దేశంలోని 25 రాష్ట్రాలు మరియు 4 కేంద్రపాలిత ప్రాంతాలలో 115 నగరాలు మరియు పట్టణాలు కవర్ చేసే 308 ఆపరేటింగ్ స్టేషన్లను కలిగి ఉంది.ఇవి నిజ-సమయ ప్రాతిపదికన ( రియల్ టైమ్ ) డేటాను అందించే నిరంతర పర్యవేక్షణ వ్యవస్థలు కూడా కలిగి ఉన్నాయి. 2017సం.ని బేస్ ఇయర్గా తీసుకొని 2024 సం. నాటికి పి.యం 2.5 మరియు పి.యం10 సాంద్రతలలో 20%-30% తగ్గించే తాత్కాలిక జాతీయ లక్ష్యంతో 'ది నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్'ను కేంద్రం ప్రారంభించింది. నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స కంటే అధ్వాన్నంగా గాలి నాణ్యతను కలిగి ఉన్న 102 నగరాల్లో ఇది అమలు చేయబడింది. డిసెంబర్ 2019 సం.లో ఐ.ఐ.టి బాంబే, సెయింట్లూయిస్లోని వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన మెక్కెల్వీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ భాగస్వామ్యంతో భారతదేశంలో వాయు కాలుష్యాన్ని అధ్యయనం చేయడానికి ఏరోసోల్ మరియు ఎయిర్ క్వాలిటీ రీసెర్చ్ ఫెసిలిటీని ప్రారంభించింది.

**గాలి నాణ్యత సూచిక యొక్క వర్గాలు:**
నేషనల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆరు ఎ.క్యూ.ఐ కేటగిరీలను ఏర్పాటు చేసింది. వాటిలో మంచి, సంతృప్తికరమైన, మధ్యస్థంగా కలుషితం, పూర్, వెరీ పూర్ మరియు తీవ్రమైనది. ప్రతి వర్గం దానితో అనుబంధించబడిన ఆరోగ్య ప్రభావాలను నిర్దేశిస్తుంది. సామాన్యులు తమ పరిసరాల్లోని గాలి నాణ్యతను అంచనావేయడానికి ఒక సంఖ్య- ఒకరంగు ఒక వివరణగా ఇది ఉంటుంది. ఎ.క్యూ.ఐ విలువ - కేటగిరీ మరియు ఆరోగ్యంపై దాని ప్రభావం వరుసుగా ఇలా ఉంటుంది. 050 మంచిది - కనిష్ట ప్రభావం. 51100 సంతృప్తికరం- సున్నితమైన వ్యక్తులకు చిన్న శ్వాస అసౌకర్యం కలిగించవచ్చు. 101200 మధ్యస్థం - ఉబ్బసం వంటి ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె జబ్బులు ఉన్నవారికి పిల్లలు వృద్ధులకు అసౌకర్యం కలిగించవచ్చు. 201300 పూర్ - దీర్ఘకాలం ఎక్స్పోజర్లో ఉన్న వ్యక్తులకు శ్వాస తీసుకోవడంలో అసౌకర్యం మరియు గుండె జబ్బులు ఉన్నవారికి అసౌకర్యం కలిగించవచ్చు. 301400 వెరీ పూర్ - ఎక్కువసేపు ఎక్స్పోజర్లో ఉన్న వ్యక్తులకు శ్వాసకోశ అనారోగ్యాన్ని కలిగించవచ్చు. ఊపిరితిత్తులు మరియు గుండె జబ్బులు ఉన్నవారిలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. 401-500 తీవ్రమైనది- ఆరోగ్యకరమైన వ్యక్తులపై కూడా శ్వాసకోశ ప్రభావం మరియు ఊపిరితిత్తులు గుండె జబ్బు ఉన్నవారిపై తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించవచ్చు. తేలికపాటి శారీరక శ్రమ సమయంలో కూడా ఆరోగ్య ప్రభావాలు అనుభవించవచ్చు.

**గాలి నాణ్యతను ఎలా కొలుస్తారు?** గాలి నాణ్యత మానిటర్లు నిర్దిష్ట కాలుష్య కారకాలను గుర్తించేందుకు రూపొందించబడిన సెన్సార్లతో అమర్చబడి ఉంటాయి. లేజర్లను లేదా శాటిలైట్ ఇమేజింగ్లను ఉపయోగిస్తూ క్యూబిక్ మీటర్ గాలిలో నలుసు పదార్థాల సాంద్రతను గణిస్తారు. వాయు నాణ్యత డేటాబ్యాంకులు సమగ్ర ఎ.క్యు.ఐ రీడింగ్స్ను నమోదు చేయడానికి ప్రభుత్వ క్రౌడ్-సోర్స్డ్ మరియు శాటిలైట్-డెరైవ్డ్ ఎయిర్ క్వాలిటీ మానిటర్ల నుండి రీడింగ్లను ప్రాసెస్ చేస్తాయి. ఈ డేటాబేస్లు విశ్వసనీయత మరియు కొలిచిన కాలుష్య రకం ఆధారంగా డేటాను విభిన్నంగా అంచనా వేస్తాయి.

**జనక మోహన రావు దుంగ, 8247045230**

(మిగతా రేపటి సంచికలో)

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గాని సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు

### 72 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ 30 పాయింట్లు పెరిగిన నిఫ్టీ 2 శాతానికి పైగా లాభపడ్డ ఎన్టీపీసీ షేరు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. శుక్రవారం ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి నష్టాల్లో కొనసాగిన మార్కెట్లు చివర్లో లాభాల్లోకి మళ్లాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 72 పాయింట్లు లాభపడి 64,905కు పెరిగింది. నిఫ్టీ 30 పాయింట్లు పెరిగి 19,425 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలు మన మార్కెట్లపై ప్రభావం చూపించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్ : ఎన్టీపీసీ (2.12%), టెక్ మహీంద్రా (1.27%), అల్ట్రాటెక్ సిమెంట్ (1.05%), బజాజ్ ఫైనాన్స్ (0.83%), బజాజ్ ఫిన్‌సర్వ్ (0.75%). టాప్ లూజర్స్ : మహీంద్రా అండ్ మహీంద్రా (-1.86%), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ (-1.13%), టైటాన్ (-0.86%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-0.60%), నెస్లే ఇండియా (-0.48%).



## కేఫ్ ఆకాశ దీపావళి స్పెషల్ మీల్



ఆకాశ ఎయిర్ ఆన్‌బోర్డ్ మీల్ సర్వీస్ అయిన కేఫ్ ఆకాశ , దీపాల పండుగను పురస్కరించుకుని దీపావళి స్పెషల్ మీల్ ని ప్రవేశపెట్టింది. ఆకాశ ఎయిర్తో ప్రయాణించే ప్రయాణీకులు సాంప్రదాయ మటర్ కే చోలే మరియు మూంగ్ దాల్ కచోరీ, ఆహ్లాదక రమైన ఫ్యూజన్ డెజర్ట్ మోతీచూర్ లడూ పుడ్డింగ్ మరియు తమకిష్టమైన పానీయాల ఎంపికలతో కూడిన భోజనంతో దీపావళి రుచులను ఆస్వాదిం చవచ్చు, ఈ ప్రత్యేక భోజనం నవంబర్ 2023 అంతటా, ఆకాశ ఎయిర్ నెట్వర్క్లో అందుబాటులో ఉంటుంది మరియు ఆకాశ ఎయిర్ వెబ్సైట్ లేదా మొబైల్ యాప్లో సౌకర్యవంతంగా ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు.

ఆగస్ట్ 2022లో కార్యకలాపాలను ప్రారంభించినప్పటి నుండి, ఆకాశ ఎయిర్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన భోజన అవకాశాలను ప్రవేశపెట్టింది, ఇవి ప్రసిద్ధ పండుగలు మరియు క్రిస్మస్, మకర సంక్రాంతి, వాలెంటైన్స్ డే, హోలీ, ఈద్ అల్-ఫితర్, మదర్స్ డే, అంతర్జాతీయ యోగా దినోత్సవం, వర్షాకాలం, ఓనం, గణేష్ చతుర్థి మరియు దసరా ఇతరాలు. వంటి ప్రత్యేక సందర్భాలలో వేడుకలతో అనుబంధించబడిన ప్రాంతీయ ప్రత్యేకతలతో ప్రేరణ పొందాయి. తమ ప్రియమైన వారి పుట్టినరోజులను ఆకాశంలో జరుపుకోవాలనుకునే విమాన ప్రయాణీకుల కోసం ఎయిర్లైన్ దాని రెగ్యులర్ మెనూలో ముందుగానే ఎంపిక చేసిన కేక్లను కూడా అందిస్తుంది.

## ఐస్ మేక్ రూ. 9.81 కోట్ల వృద్ధి నమోదు

ICE MAKE
Trusted Cooling Partner

హైదరాబాద్ : వినూత్న కూలింగ్ సొల్యూషన్స్లో అగ్రగామిగా మరియు భారతదేశంలో 50కి పైగా శీతలీకరణ పరికరాల యొక్క ప్రముఖ తయారీదారుగా గుర్తింపు పొందిన ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ , 2024 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో కన్సాలిడేటెడ్ నికర లాభంలో 27.07% పెరుగుదలను నివేదించింది. గత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో రూ.7.72 కోట్లను నమోదుచేయగా అది ఇప్పుడు రూ.9.81 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం సంబంధిత మొదటి అర్ధ భాగం లో రూ. 132.22 కోట్ల నుండి 18.23% పెరిగి రూ.156.33 కోట్లకు చేరుకుంది. సమర్థవంతమైన వ్యయ నియంత్రణ మరియు మెరుగైన ఉత్పత్తి మిశ్రమం కారణంగా నిర్వహణ లాభాలు గణనీయంగా మెరుగుపడ్డాయి.


ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ యొక్క సిఎం డి చంద్రకాంత్ పటేల్, మాట్లాడుతూ ఇటీవల ఇన్పుట్ ఖర్చులు, అస్థిరమైన రుతుపవనాలు మరియు ప్రపంచ అనిశ్చితులను పరిగణనలోకి తీసుకుంటే, మా రెండవ త్రైమాసిక ఆదాయాలు స్థిరంగా ఉన్నాయి. భారతదేశంలో ఉత్పాదక రంగంపై పెరిగిన శ్రద్ధతో సహా బలమైన దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, మా వ్యాపారం ముందుకు సాగడం ఆశాజనకంగా ఉంది. మేము ప్రస్తుతం బలమైన ఆర్డర్ బుక్ని కలిగి ఉన్నాము మరియు మొత్తం రూ. 135 కోట్లతో అగ్రగామిగా ఉన్నాము, 30% లేదా అంతకంటే ఎక్కువ వార్షిక వృద్ధి రేటును కొనసాగించడం లో ఇది మాకు తోడ్పడుతుంది అని అన్నారు.

## అమెజాన్‌లో కోటక్ కార్డ్‌లెస్ ఈఎంఐ ఇన్‌స్టంట్ కన్స్యూమర్ ఫైనాన్స్




ముంబై, : కోటక్ మహీంద్రా బ్యాంక్ అమెజాన్ పేలో కార్డ్లెస్ ఈక్వేటెడ్ మంత్లీ ఇన్స్టాల్మెంట్స్) చెల్లింపులను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది ముందస్తుగా ఆమోదించబడిన కస్టమర్లకు తక్షణ వినియోగదారు ఫైనాన్స్కు సులభంగా యాక్సెస్ అందించడానికి వారి మొబైల్ నంబర్ మరియు పాన్ (శాశ్వత ఖాతా సంఖ్య)తో మాత్రమే. అమెజాన్ పేతో వినియోగదారులకు సులభమైన క్రెడిట్ యాక్సెస్ మరియు అతుకులు లేని చెల్లింపు అనుభవాన్ని అందించడంపై దృష్టి పెడుతుంది, ఈ పండుగ సీజన్లో షాపింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుంది. అమెజాన్ ఇన్లోని దుకాణదారులు ఇప్పుడు తమ అధిక-విలువైన ఎలక్ట్రానిక్స్, ఫర్నీచర్, లైఫ్స్టైల్ మరియు అపెరల్ కొనుగోలును డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ లేదా యుపిఐని ఉపయోగించకుండా సౌకర్యవంతమైన నెలవారీ ఈఎంఐలుగా మార్చవచ్చు. ఈ సందర్భంగా కొటక్ మహీంద్రా బ్యాంక్ కన్స్యూమర్ ఫైనాన్స్ బిజినెస్ హెడ్ మిస్టర్ అమిత్ పాథక్ మాట్లాడుతూ, కొత్త కస్టమర్ల నుండి క్రెడిట్ కస్టమర్లకు బలమైన ఆసక్తితో పెద్ద టికెట్ లావాదేవీల ఎమి-సేషన్ను మేము చూస్తున్నాము. ఈఎంఐలావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా వినియోగదారుల ఫైనాన్స్ను సరసమైనవిగా చేయడం వలన జనాదరణ పెరిగింది. ప్రాసెస్ లేదా అనుభవం అవాంతరాలు లేకుండా ఉన్నంత వరకు కస్టమర్లు ఈఎంఐలో చెల్లించడానికి ఇష్టపడతారు. మేము పండుగ సీజన్లో అమెజాన్లో కార్డ్లెస్ ఈఎంఐ చెల్లింపు ఎంపికతో మా కస్టమర్లకు గతంలో కంటే ఈఎంఐ లావాదేవీలను సులభతరం చేస్తున్నాము. అమెజాన్ పే ఇండియా క్రెడిట్ మరియు లెండింగ్ డైరెక్టర్ మయాంక్ జైన్ మాట్లాడుతూ, కొటక్ బ్యాంక్ భాగస్వామ్యంతో కార్డ్లెస్ ని ప్రవేశపెట్టడం కస్టమర్లకు మెరుగైన క్రెడిట్ యాక్సెస్ను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చొరవ భారతదేశం అంతటా వినియోగదారులకు, ముఖ్యంగా పండుగ కాలంలో ఆన్లైన్ షాపింగ్ యొక్క స్థోమత మరియు సౌలభ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది. లో, మేము మా కస్టమర్లకు అనుకూలమైన, కలుపుకొని, సరసమైన మరియు బహుమానమైన డిజిటల్ చెల్లింపులను ఆవిష్కరించడానికి మరియు అందించడానికి కట్టుబడి ఉన్నాము.

## ఫ్లిప్‌కార్ట్ బిగ్ దీపావళి సేల్‌లో మోటరోలా స్మార్ట్‌ఫోన్లపై భారీ తగ్గింపు



5జి స్మార్ట్ఫోన్ బ్రాండ్ మోటరోలా, ఫ్లిప్కార్ట్ బిగ్ దీపావళి సేల్కు ముందు, భారీ తగ్గింపు ధరలలో తన స్మార్ట్ఫోన్లను కొనుగోలు చేయడానికి చివరి అవకాశాన్ని ప్రకటించింది. నవంబర్ 1 నాటికి, ఫ్లిప్కార్ట్ ప్లస్ సభ్యులు ఇప్పుడు మోటరోలా ఎడ్జ్, మోటో జి మరియు మోటో ఇ సిరీస్లలో చాలా స్మార్ట్ఫోన్లను నమ్మశక్యం కాని ఆకర్షణీయమైన బిగ్ దీపావళి సేల్ ధరలకు కొనుగోలు చేయడానికి ముందస్తు యాక్సెస్ను కలిగి ఉన్నారు. ప్రపంచంలోనే అత్యంత సన్నని 5 స్మార్ట్ఫోన్, మోటరోలా ఎడ్జ్ 40, నమ్మశక్యం కాని ధర రూ. 26,999.కు అందిస్తోంది. ఇది అధునాతన ఓఐఎస్- ఫీచర్ హారిజన్ లాక్ షేక్ ఫ్రీ వీడియోలను సంగ్రహించడానికి మరియు 2యుఎ అల్ట్రా పిక్సెల్ టెక్నాలజీ తో అసాధారణమైన ఫోటోగ్రఫీకి హామీ ఇస్తుంది

## రాయల్ ఛాలెంజ్ 'చోజ్‌బోల్డ్' ఆవిష్కరణ

క్రికెట్ సీజన్లో క్రికెట్ ఔత్సాహికులపై అద్భుతమైన పట్టుల మధ్య, 'చోజ్బోల్డ్'కి సిద్ధంగా ఉండండి మరియు క్రికెట్లో అద్భుతం, కళాత్మకత మరియు హద్దులేని ఉత్సాహంతో మునిగిపోండి. రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ముంబై మరియు హైదరాబాద్లలో దేశంలోనే అతిపెద్ద ఫ్రీస్టాండింగ్ 3డి అనమోర్ఫిక్ హోర్డింగ్లను ఆవిష్కరిం చడం గర్వంగా ఉంది. భారత క్రికెట్ జట్టు యొక్క అద్భుతమైన ప్రదర్శనను పురస్కరించుకుని, రాయల్ ఛాలెంజ్ దేశవ్యాప్తంగా అద్భుతమైన అనామోర్ఫిక్ 3డా డిస్ప్లేలను ఆవిష్కరిస్తున్నందుకు గర్వంగా ఉంది, అది మిమ్మల్ని విస్మయానికి గురి చేస్తుంది.



ఇంకా, నయా షేర్, విరాట్ కోహ్లీకి నివాళులర్పిస్తూ, అతని 35వ పుట్టినరోజు సందర్భంగా, బ్రాండ్ థానే, నాగ్పూర్, నాసిక్ వీధులను ప్రకాశిస్తూ అతని కీర్తితో కూడిన గ్రాఫిటీ ప్రదర్శనను సికింద్రాబాద్ మరియు వరంగల్. ఆవిష్కరించడం ద్వారా కళాకారులకు స్థలాన్ని అంకితం చేసింది.

డియాజియో ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రుచిరా జైట్లీ మాట్లాడుతూ, తన సాహసోపేతమైన ఎంపికలకు పేరుగాంచిన అసాధారణమైన క్రికెటర్ విరాట్ కోహ్లీని కలిగి ఉన్న అనామోర్ఫిక్ డిస్ప్లే మరియు గ్రాఫిటీ ఆర్ట్ ద్వారా ఆవిష్కరణ మరియు కళాత్మకత కలయికను ప్రదర్శించడానికి మేము చాలా సంతోషిస్తున్నాము. రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నిజంగా బోల్డా ఎంచుకోవాలని నమ్ముతుంది మరియు ఈ ఇన్స్టాలేషన్ దానికి నిదర్శనం! ఇది ఇప్పటివరకు దేశంలోనే అతిపెద్ద ఫ్రీస్టాండింగ్ అనామోర్ఫిక్ ఇన్స్టాలేషన్. ఈ ఆవిష్కరణ మమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టడమే కాకుండా మా బ్రాండ్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది మరియు దానిని ప్రపంచంతో పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నాము, ప్రతి ఒక్కరినీ అనుభవించడానికి ఆహ్వానిస్తున్నాము.

క్రికెట్ సజావుగా కళతో కలిసిపోయే సమ్మేళనాన్ని ఆవిష్కరిస్తోంది మరియు ప్రతి సందు సజీవ రంగులతో, అపరిమితమైన శక్తితో మరియు నయా షేర్ యొక్క అణచివేత స్ఫూర్తితో ప్రసరిస్తుంది! రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ మీ నగరంలో మాతో కలిసి ఈ ఉల్లాసకరమైన క్రికెట్ వేడుకలో పాల్గొనేందుకు మీకు ఆహ్వానాన్ని అందిస్తోందన్నారు.

## రూ.25,000లకే కొత్త టాటా హారియర్, సఫారీ బుకింగ్‌లు

ముంబై : అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త హారియర్, సఫారీ మోడళ్ల కోసం బుకింగ్లను ప్రారంభించినట్లు భారతదేశపు ప్రముఖ ఆటోమోటివ్ తయారీసంస్థ టాటా మోటార్స్ ప్రకటించింది. అత్యాధునిక సాంకేతికత, సాటిలేని భద్రతా ఫీచర్లు, వినూత్నత, శ్రేష్ఠత పట్ల టాటా మోటార్స్ అంకిత భావాన్ని ఉదహరించే డిజైన్ విలువలని ఏకీకృతం చేయడం ద్వారా మునుపటి మోడల్స్ సాధించిన అసాధా రణ విజయాన్ని అనుసరించి, కొత్త హారియర్, సఫారీలు డ్రైవింగ్ అనుభవాన్ని పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ రోజు నుండి కస్టమర్లు తాము ఎంపిక చేసుకున్న ట్విన్ ఎస్ యూవీని అన్ని అధీకృత టాటా మోటార్స్ డీలర్షిప్లలో లేదా



కంపెనీ వెబ్సైట్లో కేవలం రూ.25,000 లతో బుక్ చేసుకోవచ్చు.

ఈ సందర్భంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర మాట్లాడుతూ, ఈరోజు నుండి కొత్త హ్యారియర్, సఫారీ బుకింగ్లను ప్రారంభించడం పట్ల మేం సంతోషిస్తున్నాం. మా కస్టమర్ల విలువైన ఫీడ్బ్యాక్తో మార్గనిర్దేశం చేయబడిన శ్రేష్ఠత పట్ల మా నిబద్ధత, ఈ లెజెండ్ల ఆధిపత్యం యొక్క కొత్త శకానికి నాంది పలికింది. సామర్థ్యం గల ఓమేగార్క్తో నిర్మించబడిన ఈ ఎస్ యూవీలు తమ అత్యుత్తమ డిజైన్, అధునాతన ఫీచర్లు, ప్రీమియం ఇంటీరియర్స్, బలమైన పవర్ ట్రెయిన్ల వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి. అన్ని విధాలుగా తమను తాము మెరుగ్గా మార్చుకోవడానికి మాత్రమే అవి పునర్నిర్మించబడ్డాయి. టాటా మోటార్స్ ఎస్ యూవీల కొత్త తరంగాలను మీకు అందించడానికి మేం సంతోషిస్తున్నాం. ఈ రెండు ఉత్పాదనలు మా కస్టమర్ల సామర్థ్యాన్ని, మా బ్రాండ్ ఆకాంక్షలను కూడా సూచిస్తాయని విశ్వసిస్తున్నాము! అని అన్నారు.

## శాఖాహారం ఆహారంలో ప్రొటీన్లు లేవా?

ప్రోటీన్లు ఆరోగ్యకరమైన ఆహారంలో ముఖ్యమైన భాగం, వివిధ శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. కానీ భారతదేశం ప్రోటీన్ లోపం యొక్క సమస్యను ఎదుర్కొంటూనే ఉంది, చాలా మంది వ్యక్తులు రోజువారీ తీసుకోవడం అవసరం లేదు. భారతదేశంలో సగటు వయోజన కోసం సిఫార్సు చేయబడిన ప్రోటీన్ తీసుకోవడం ప్రతి కిలోగ్రాము శరీర బరువుకు 0.8 గ్రాములు. అయినప్పటికీ, సగటు వినియోగం సాధారణంగా ప్రతి కిలోగ్రాము శరీర బరువుకు 0.6 గ్రాముల వద్ద ఉంటుం ది

మాంసం మరియు చేపలు వంటి మాంసాహార ఆహారాలతో ప్రోటీన్ల యొక్క సాధారణ అనుబంధం ఉంది. ఈ అపోహను సవాలు చేస్తూ కాలిఫోర్నియాలోని ఆల్మండ్ బోర్డ్ ఇటీవల విశాఖపట్నంలో ఒక సెషన్ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో, న్యూట్రిషన్ వెల్నెస్ కన్సల్టెంట్, షీలా కృష్ణస్వామి, బాదం వంటి సహజ ప్రోటీన్ మూలాలు తరచుగా ఒకరి ప్రోటీన్ అవసరాలను తగినంతగా తీర్చగలవని నొక్కిచెప్పారు. ప్రోటీన్ లేని శాఖాహారం ఆహారం, బరువు పెరుగుట గురించి ఆందోళనలు మరియు ప్రోటీన్ జీర్ణక్రియకు సంబంధించిన సమస్యల గురించి ఆమె సాధారణ అపోహలను పరిష్కరించింది.



దురదృష్టవశాత్తు, నేటికీ, గణనీయమైన సంఖ్యలో భారతీయులకు ప్రోటీన్ యొక్క ముఖ్యమైన ఆహార ఆవశ్యకత గురించి అవగాహన లేదు. ఒక సర్వే ప్రకారం, 73 శాతం మంది భారతీయులు సిఫార్సు చేసిన రోజువారీ ప్రోటీన్ తీసుకోవడంలో విఫలమయ్యారు, 90 శాతం మందికి ఈ కొరత గురించి అవగాహన లేదు.

న్యూట్రిషన్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి, ఫిట్నెస్-సంబంధిత ఆహారాల యొక్క పెరుగుతున్న వాణిజ్యీకరణ వల్ల చాలా మంది ప్రోటీన్ సప్లిమెంట్ల ఆవశ్యకతను తప్పుగా విశ్వసిస్తున్నారని నొక్కి చెప్పారు. బాదం, పప్పులు మరియు పప్పులతో సహా సహజ ప్రోటీన్ మూలాలు ఒకరి ప్రోటీన్ అవసరాలను తీర్చడానికి తరచుగా సరిపోతాయని ఆమె గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. సోయాబీన్, పప్పులు, పప్పులు మరియు గింజలు వంటి మొక్కల ఆధారిత ప్రోటీన్ ఎంపికల లభ్యత గురించి కూడా ఆమె చర్చించారు, బాదంపప్పులు ఒక ముఖ్యమైన ఉదాహరణ. బాదంపప్పులో బరువు ప్రకారం 21.2% ప్రోటీన్లు ఉంటాయి మరియు 30 గ్రా సర్వింగ్లో 6.3 గ్రా ప్రోటీన్లు లభిస్తాయి. అదనంగా, బాదం జింక్, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, విటమిన్ ఇ మరియు విటమిన్ బి2 వంటి పోషకాలకు మూలం అని పోషకాహార నిపుణుడు షీలా కృష్ణస్వామి హైలైట్ చేశారు.

## 'హిస్టరీ హంటర్'లో మనీష్ పాల్‌తో కలిసి డిస్కవరీ అన్వేషణ




ముంబయి : వారసత్వ ఆనవాలు, ప్రముఖ వ్యక్తులు మరియు చారిత్రాత్మక సంఘటనల చుట్టూ ఉన్న సమస్యాత్మక కథలతో భారతదేశ చరిత్ర నేటికీ దేశవ్యాప్తంగా ప్రజలను ఆకర్షిస్తూనే ఉంది. సిరీస్లోని మంత్రముగ్ధులను చేసే కథలు 1500 సంవత్సరాల క్రితం ఉనికిలో ఉన్న ప్రపంచ స్థాయి భారతీయ విశ్వవిద్యాలయం నుండి ఉన్నా యి, ఆ తర్వాత మ్యాప్ మరియు మానవ జ్ఞాపకశక్తి నుండి అకస్మాత్తుగా అదృశ్యమయ్యాయి; ఎటువంటి ఆధునిక యంత్రాలు లేకుండా 80-టన్నుల బండరాయిని 200 అడుగుల ఎత్తులో ఎగురవేయడానికి అనుమతించిన ఒక వివరించలేని ఇంజనీరింగ్ అద్భుతం. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ నవంబర్ 20న డిస్కవరీ ఛానెల్ మరియు డిస్కవరీ+లో 'హిస్టరీ హంటర్' ప్రీమియర్తో భారతదేశపు గొప్ప ఇతిహాసాలు మరియు కథల యొక్క వెలికితీసిన రహస్యాలను పరిశోధిస్తుంది.

మనీష్ పాల్మాట్లాడుతూ మా విభిన్న ప్రకృతి దృశ్యాలలో చెల్లాచెదురుగా ఉన్న పురాతన ఇతిహాసాల దాగి ఉన్న చిక్కులను వెలికితీస్తూ భారతదేశం అంతటా ఉల్లాసకరమైన ప్రయాణాన్ని ప్రారంభించే అవకాశాన్ని హిస్టరీ హంటర్ నాకు అందించింది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీతో కలిసి పని చేయడం ఆహ్లాదకరమైన అనుభవం. ఈ ఉత్కంఠభరితమైన సిరీస్ని ప్రేక్షకులతో పంచుకోవాలని నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను మరియు ఇది వారిని వారి సీట్ల అంచున ఉంచి వారిని ఆకర్షిస్తుందని నమ్ముతు న్నాను. అని అన్నారు.

ఎనిమిది ఎపిసోడ్ల సిరీస్, 'హిస్టరీ హంటర్', నలంద విశ్వవిద్యాలయం, గోల్కొండ కోట, మహా బలిపు రం, తమిళనాడులోని బృహదీశ్వరాలయం, లఖ్పత్ నగరం మరియు సరస్వతి నది వంటి చారిత్రక ప్రదేశాలపై దృష్టి సారిస్తుంది. నానా సాహెబ్ పేష్వా అదృశ్యం మరియు టిప్పు సుల్తాన్ సైనికీకరించిన రాకెట్లను ప్రపంచానికి పరిచయం చేసిన మొదటి వ్యక్తి కాదా అనే సిద్ధాంతాలను కూడా ఈ ప్రదర్శన అన్వేషిస్తుంది.

## బయోజెనోమిక్స్ - యుఎస్‌విల భాగస్వామ్యంతో ఇన్సూక్విక్ లాంచ్

భారతదేశపు మొట్టమొదటి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్, ఇన్సూక్విక్ ని విడుదల చేసినట్లు యుఎస్వి ప్రైవేట్ లిమిటెడ్ మరియు బయోజెనోమిక్స్ ప్రకటించాయి. మధుమేహం ఉన్నవారి చికిత్స అవకాశాలను ఇది మెరుగుపరుస్తుంది.



భారతదేశంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యగా మధుమేహం నిలుస్తుంది. దేశపు జనాభా లో 11.4% అంటే 101 మిలియన్ ల మంది ఈ సమస్య తో బాధపడుతున్నారు. ఇది కాకుండా, అదనంగా 136 మిలియన్ల మంది ప్రీ-డయాబెటిక్ సమస్యతో ఉండటం తో పాటుగా తక్కువ సమయంలో డయాబెటిస్గా మారే అవకాశం కలిగి ఉన్నారు.

ఇన్సూక్విక్ అనేది మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తి. 100% స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి మరియు తయారు చేయబడింది. ప్రపంచ నాణ్యతా ప్రమాణాల కోసం అత్యంత క్లిష్టమైన క్లినికల్ పరీక్షలను ఎదుర్కొంది. ఇది అన్ని మెట్రోలు మరియు టైర్ 1/2 నగరాల్లో అందుబాటులో ఉంది.

యుఎస్ వి ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ తివారీ మాట్లాడుతూ, మధుమేహం ఉన్నవారి జీవిత నాణ్యతను మెరుగుపరచడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా దృఢ నిశ్చయాన్ని బలోపేతం చేయడానికి, ఓరల్ యాంటీ డయాబెటిస్ విభాగంలో అగ్రగామిగా, ఇంజెక్షన్ల విభాగంలోకి మా ప్రవేశం వ్యూహాత్మకమైనది. మా మార్కెట్ ఉనికిని బలోపేతం చేయటం తో పాటుగా మధుమేహం మార్కెట్లో అగ్రగామిగా ఉండాలనే మా ఆకాంక్షను చేరుకునే దిశగా అడుగులు వేయడానికి తోడ్పడుతుంది. మధుమేహంతో బాధపడుతున్న మన ప్రజలకు అంతర్జాతీయ -నాణ్యత కలిగిన ఇన్సులిన్ అస్పార్ట్ను అందించడానికి బయోజెనోమిక్స్తో మేము భాగస్వామ్యం చేసుకున్నాము అని అన్నారు.

బయోజెనోమిక్స్ సహ వ్యవస్థాపకుడు మరియు ప్రెసిడెంట్ డాక్టర్ సంజయ్ సోనార్ మాట్లాడుతూ, వేగంగా పనిచేసే ఇన్సులిన్ విభాగంలో మొదటి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్ మరియు ఇది పదేళ్లకు పైగా ఆర్ అండ్ డి ప్రయత్నాల ఫలితంగా ఉద్భవించింది అని అన్నారు.

### టయోటా టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్

## మరింత విస్తరించేందుకు సిద్ధం



బెంగుళూరు : స్కిల్ ఇండియా మిషన్కి మద్దతిచ్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో భాగంగా టయోటా కిర్లోస్కర్ మోటార్ ఈరోజు బిడాడిలో టయోటా టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ని విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఇది ప్రస్తుత కార్యక్రమాల విజయాన్ని సూచిస్తుంది మరియు కర్నాటకలోని గ్రామీణ యువతను ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులుగా మార్చడానికి నైపుణ్యాలు మరియు జ్ఞానంతో సాధికారత కల్పించడానికి టయోటా టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బలమైన నిబద్ధతను సూచిస్తుంది, తద్వారా సమాజం యొక్క పెరుగుదల, ఉపాధి మరియు అభివృద్ధికి భరోసా ఇస్తుంది.

ఈ కార్యక్రమంలో కర్నాటకఉప ముఖ్యమంత్రి డి కె శివకుమార్, డాక్టర్ శరణ ప్రకాష్ రుద్రప్ప పాటిల్, వైద్య విద్య నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మరియు జీవనోపాధి శాఖ మంత్రి, బెంగళూరు రూరల్ నియోజకవర్గం లోక్సభ, పార్లమెంటు సభ్యుడు డి కె సురేష్, మాగాడి నియోజకవర్గం శాసనసభ్యుడు హెచ్సి బాలకృష్ణ, రాష్ట్ర ఫిషరీస్, ఓడరేవులు మరియు అంతర్గత రవాణా శాఖ మంత్రి మంకల్ ఎస్ శ్రీ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మరియు చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ స్వప్నేష్ ఆర్ మారు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్ మరియు చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ , శ్రీ సుదీప్ఎస్ దాల్వి, , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్, జి శంకర తదితరులు పాల్గొన్నారు.

## జీతెలుగులో ఇస్మార్ట్ దీపావళి స్పెషల్ ఎపిసోడ్





హైదరాబాద్ । వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు ఈ దీపావళిని నాన్ఫిక్షన్ షో తెలుగు మీడియం ఇస్మార్ట్ ఈ దీపావళికి ప్రత్యేక ఎపిసోడ్తో మీ ముందుకు రానుంది. సీనియర్ హీరో నరేష్ ఈ కార్యక్రమంలో భాగమై మొదటిసారి తెలుగు బుల్లితెరపై ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తున్నారు. మీ ముంగిళ్లలో ఆనంద కాంతులు వెలిగించే తెలుగు మీడియం ఇస్మార్ట్ దీపావళి స్పెషల్ ఎపిసోడ్ నవంబర్ 12న రాత్ర 9 గంటలకు ప్రసారం అవుతుంది.

తెలుగు ముంగిళ్లలో వెలుగులు నింపే దీపాల పండుగ దీపావళి. తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకునే ఈ పండుగను జీ తెలుగు తెలుగు మీడియం ఇస్మార్ట్ వేదికగా ప్రత్యేక ఎపిసోడ్తో వైభవంగా నిర్వహించనుంది. దీపావళి స్ఫూర్తిని మీ ఇళ్లలోకి తీసుకురావడం ద్వారా ఈ అందమైన పండుగ సారాంశానికి అనుగుణంగా ఈ ఎపిసోడ్ ను రూపొందించారు. తెలుగు సంప్రదాయాల ఆప్యాయతకు, సమగ్రతకు ప్రతీకగా నిలిచే నలుగు స్నానంతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు హృదయాన్ని హత్తుకునే అనుభూతిని కలిగిస్తాయి. సంప్రదాయ నరకాసుర వధతో సహా దీపావళి వేడుకల సారాంశాన్ని ఈ ఎపిసోడ్ అందరికీ అందిస్తుంది. ఇక ఈ సంప్రదాయ వేడుకల్లో గ్రామస్థుల కోరికతో విదేశీ కంటెస్టెంట్లలో ఒకరైన అలెక్స్ చీర కట్టుకుని ర్యాంప్ వాక్ చేయడం ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్తోపాటు అందమైన పల్లె వాతావరణానికి, గ్లామర్ ప్రపంచానికి మధ్యగల పోలికలు, తేడాల వివరణతో కూడిన సంభాషణ ఆద్యంతం నవ్వులు పూయిస్తుంది.

### జస్ట్‌డయల్ డిజిటల్‌లో

## రాజమండ్రి ఎంఎస్ఎంఈలు



రాజమండ్ర అతిపెద్ద నగరంగా, నగరం యొక్క ఆర్థిక ప్రకృతి దృశ్యం వస్త్ర, కాగితం, పొగాకు మరియు అభివృ ద్ధి చెందుతున్న వ్యవసాయ రంగం, ముఖ్యంగా వరి మరియు చెరకు సాగులో గణనీయంగా ప్రభావితమైంది. దేశంలోని అతిపెద్ద క్లాత్ మార్కెట్లలో ఒకటైన రాజమండ్ర ఒక ముఖ్యమైన వ్యాపార కేంద్రంగా పేరు పొందింది, వస్త్రం మరియు బులియన్ వ్యాపారంలో ముంబై తర్వాత రెండవది. పారిశ్రామిక కేంద్రంగా సేవలందిస్తున్న నగరమిది. అనేక ప్రభుత్వ మరియు ప్రైవేట్ పరిశ్రమలకు నిలయంగా ఉంది, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. డిజిటలైజేషన్ మరియు వ్యాపార సాధికారత దిశగా రాజమండ్ర ప్రయాణంలో జస్ట్డయల్ కీలక పాత్ర పోషించింది. నగరం యొక్క అభివృద్ధి చెందుతున్న ఎంటర్ప్రైజెస్ మరియు జస్ట్డయల్ యొక్క డిజిటల్ శక్తి మధ్య ఈ భాగస్వామ్యం వృద్ధి, ఆవిష్కరణ కనెక్టివిటీ పరంగా కొత్త శకానికి నాంది పలికింది.

రాజమండ్రలోని స్థానిక వ్యాపారాలు తమ డిజిటల్ ఉనికిని మెరుగుపరచుకోవడానికి మరియు పోటీతత్వ ల్యాండ్స్కేప్ను నావిగేట్ చేయడానికి ఈ ప్లాట్ఫారమ్ను ఉపయోగించుకుంటున్నందున, జస్ట్డయల్ నగరంలోని వ్యవస్థాపకులతో కలిసి పని చేస్తూనే, డిజిటల్ సాధనాలతో వారికి సాధికారత కల్పిస్తోంది. అని అన్నారు

### మహీంద్రా అండ్ మహీంద్రా

## రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు




ముంబై, : మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు ఈ కంపెనీ మరియు ఏకీకృత మహీంద్రా గ్రూప్ యొక్క 2023 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ఆమోదించింది.

మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనీష్ షా మాట్లాడుతూ, రెండో త్రైమాసికం సమయంలో, ఆటో, ఫార్మ్ మరియు సర్వీసెస్లో నిర్వహణ పనితీరు బలంగా ఉంది. ఆటో వేగంగా వృద్ధి చెంది దాని నిర్వహణ లాభాలను రెట్టింపు చేసింది. కఠినమైన మార్కెట్ పరిస్థితి ఉన్నప్పటికీ వ్యవసాయం నిలకడగా కొనసాగుతోంది. సేవలలో, దాని అత్యల్ప జీఎస్3ని కలిగి ఉంది మరియు దాని పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేయడానికి టర్న్అరౌండ్ ట్రాక్లో ఉంది. గ్రోత్ జెమ్స్ 5 ఛాలెంజ్లో బాగా పురోగమిస్తోంది. టెక్ఎం కష్టతరమైన త్రైమాసికంలో ఉంది, మేము ఇప్పుడు వ్యాపారంలో పరివర్తన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నాము. 18% వృద్ధితో, మా ప్రధాన వ్యాపారాలను మార్చడం ద్వారా మరియు వృద్ధి రత్నాల కోసం 5 సవాలును గ్రహించడం ద్వారా మేము డెలివర్ స్కేల్కు బాగానే ఉన్నామన్నారు.



# తెలంగాణ ఎన్నికల పర్వం




# సృజనాత్మకతను ప్రేమించండి



- స్థానికతను ప్రోత్సహించండి
- ఈ ఏడాది దీపావళిని ప్రత్యేకంగా మార్చండి
- ఆనందంగా పండుగ జరుపుకోండి
- దేశ ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ : దీపావళి అంటే దీపాల పండుగ. హిందువుల ప్రధాన పండుగలలో ఒకటైన దీపావళిని దేశవ్యాప్తంగా ఎంతో వైభవంగా, ఉత్సాహంగా జరుపుకుంటారు. ఏడాది కూడా దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ. అంతే కాదు. మోడీ ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పంచుకున్నారు. అందులో వోకల్ ఫర్ లోకల్‌ను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ప్రధాని పిలుపు ఇచ్చారు. ఈ ఏడాది దీపావళిని దేశంలోని భారతీయుల కోసం ప్రత్యేకంగా మార్చాలని ప్రధాని మోడీ కోరారు. ఈ మేరకు ప్రధాని నరంద్ర మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో ఇలా రాసుకొచ్చారు. 'వాస్తవానికి, 140 కోట్ల మంది భారతీయుల కృషి గురించి ఈ దీపావళిని చేద్దాం. పారిశ్రామికవేత్తల సృజనాత్మకత, అలసిపోని స్ఫూర్తి కారణంగానే మనం 'వోకల్ ఫర్ లోకల్'తో భారతదేశ పురోగతిని నడిపించగలము. ఈ ఏడాది దీపావళి పండుగను సంబరంగా జరుపుకుందాం' అని దేశ ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. 'వోకల్ ఫర్ లోకల్' అనే నినాదానికి మద్దతు ఇచ్చేందుకు ఈ దీపావళి పండగకు దేశ ప్రజలంతా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇచ్చారు. దీనితో పాటు, కిరణ్ షా అనే వినియోగదారు షేర్ చేసిన వీడియోను ప్రధాని మోడీ రీపోస్ట్ చేశారు. ఆ వీడియోలో, ప్రజలు స్థానిక విషయాలపై దృష్టి పెట్టాలని, వాటిని తమ ఎంపికగా మార్చుకోవాలని కోరారు. 'వోకల్ ఫర్ లోకల్ మిషన్, దానితో వచ్చే సృజనాత్మకతను ప్రేమించండి! ఈ దీపావళికి భారతీయ పారిశ్రామికవేత్తలు, వ్యాపారాలపై లక్ష్మీదేవి తన ఆశీర్వాదాలను కురిపిస్తుంది!' అంటూ రాసుకొచ్చారు ప్రధాని మోడీ. అలాగే ఈ ఏడాది దీపావళి పండుగ సందర్భంగా దేశ ప్రజలు అందరూ స్థానికంగా తయారు చేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. దేశంలో తయారైన వస్తువులను కొనడమే కాకుండా వాటితో సెల్ఫీ ఫోటోలు కూడా దిగాలని ఆయన సూచించారు. ఆ ఫోటోలను నమో యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు ప్రధాని. ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపో దేశవ్యాప్తంగా స్పందనలు భారీగా వెల్లువెత్తుతున్నాయి.

# మోడీపై రాహుల్ విసుర్లు

- ఆయన ధరించేవి లక్షలు ఖరీదు చేసే సూట్లు
- నేను ధరించేది టీ షర్ట్‌నే
- కుల గణనపై నా ప్రస్తావనే కులంపై ఆయన మౌనానికి కారణం
- మధ్య ప్రదేశ్‌లో రాహుల్ ఎన్నికల ప్రచారం



భోపాల్ : ఈ నెల 17న ఎన్నికలు జరగనున్న మధ్య ప్రదేశ్‌లో ప్రచార సభల్లో పాల్గొంటున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'ప్రధాని లక్షల రూపాయలు ఖరీదు చేసే సూట్‌లు ధరిస్తుంటారు. నేను ఈ తెల్ల టీ షర్ట్ మాత్రమే ధరిస్తుంటాను' అని రాహుల్ చెప్పారు. సత్నాలో ఒక ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ, 'నేను ప్రధాని మోడీ ప్రసంగాన్ని విన్నాను. తాను ఒబిసి తరగతికి చెందిన వాడినని ఆయన ప్రతి చోట ప్రతి ప్రసంగంలో చెబుతుంటారు. ఒక రోజు ఆయన కనీసం లక్షల రూపాయలు విలువ చేసే ఒకటి రెండు సూట్‌లు ధరిస్తుంటారు. మోడీ వేసిన దుస్తులనే వేసుకుం టుండడం మీరు చూశారా ? నేను ఒకే ఒక తెల్ల టీ షర్ట్ ధరిస్తుంటాను. ఆయన ప్రసంగాలలో కులం ప్రస్తావన ఎందుకు మాయం అయిందో మీకు తెలుసా ? నేను కుల గణన గురించి మాట్లాడసాగడమే అందుకు కారణం. నేను ఆ విషయం మాట్లాడడం ప్రారంభించినప్పటి నుంచి భారత దేశంలో కులం అనేదే లేదు అని మోడీ చెప్పసాగారు' అని పేర్కొన్నారు. మధ్య ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వేసే తొలి అడుగు కుల గణన చేపట్టడం అని కూడా రాహుల్ ప్రకటించారు.

### 11.5 కోట్ల పాన్ కార్డులను

# డీయాక్టివేట్ చేసిన కేంద్రం

- పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేసుకోవాలని చెబుతున్న కేంద్రం
- ఇప్పటికే పలు మార్లు గడువు పొడిగింపు
- జూన్ 30తో ముగిసిన గడువు



న్యూఢిల్లీ : పాన్ కార్డులను ఆధార్‌తో లింకు చేసుకోవాలని కేంద్రం ఎప్పటి నుంచో చెబుతోంది. ఆ మేరకు పలు మార్లు గడువు పెంచుతూ వచ్చింది. పొడిగించిన గడువు కూడా ఈ ఏడాది జూన్ 30తో ముగిసింది. ఈ నేపథ్యంలో, 12 కోట్లకు పైగా పాన్ కార్డులు ఆధార్‌తో అనుసంధానం కానట్లు కేంద్రం గుర్తించింది. వాటిలో 11.5 కోట్ల పాన్ కార్డులను డీయాక్టివేట్ చేసింది. మధ్య ప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్ గౌర్ అనే సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కార్యకర్త ఈ విషయమై కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం (సీబీడీటీ) నుంచి వివరణ కోరారు. చంద్రశేఖర్ గౌర్ దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు సీబీడీటీ సమాధానం ఇచ్చింది. నిర్ణీత గడువు లోపు ఆధార్‌తో అనుసంధానం చేయని 11.5 కోట్ల పాన్ కార్డులను డీయాక్టివేట్ చేసినట్లు వెల్లడించింది. దేశంలో పాన్ కార్డులు కలిగి ఉన్న వారు 70.24 కోట్ల మంది అని, వారిలో 57.25 కోట్ల మంది ఆధార్‌తో పాన్ కార్డు అనుసంధానం చేసుకున్నారని వివరించింది. ప్రస్తుతం పాన్ కార్డు దరఖాస్తు సమయంలోనే ఆధార్ లింక్ చేస్తారు. 2017 జూలై 1కి ముందు పాన్ కార్డు పొందిన వారికి ఆ సౌలభ్యం లేదు. వారు తమ పాన్ కార్డుకు ఆధార్ లింక్ చేసుకోవడం తప్పనిసరి.

# ఇక పోరాటమే



- రాజ్యాధికారంలో వాటా మా హక్కు
- వ్యక్తి ప్రయోజనం కంటే జాతి ప్రయోజనమే ముఖ్యం
- బీసీ సీఎం కాదు... చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కావాలి
- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి
- బడ్జెట్‌లో బీసీలకు రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి
- 13, 14 తేదీల్లో చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి
- బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బొల్లా మహేందర్ నియమించిన సందర్భంగా ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వ్యక్తి ప్రయోజనాల కంటే జాతి ప్రయోజనాలు ముఖ్యమని, బీసీ సీఎం ఒక్కటే కాదు..50శాతం బీసీ ఎమ్మెల్యేలు ఉండాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఏపీ బీసీ సంఘం అధ్యక్షుడు డా.మారేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బొల్లా మహేందర్‌ను ఎన్నిక చేసి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 13,14న పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అంధోళన కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ – పార్లమెంట్ ఎన్నికలలో బి సి లకు అన్ని రాజకీయ పార్టీలు బి సి లకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. బి.సి లకు అన్యాయం చేసే పార్టీల బరతం పడతామని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 75 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు. బి.సిలకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలనే డిమాండ్ సమర్పించారు. రాజకీయ రంగంలో బి.సి ల ప్రతినిత్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటివల సేకరించిన గణాంకాల ద్వార తెలిది. కేంద్ర మంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీ లు, కౌన్సిల్సు లో 75 సంవత్సరాల బి.సి ల ప్రాతినిద్యం సర్వే చేసి లేక్కిచగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. బి.సిలకు విద్యా–ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉన్నవి. కాని రాజకీయ రిజర్వేషన్లు పెట్టలేదు. అంతేకాదు / లకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సిలకు పెట్టలేదు. సామాజిక వర్గాలను విభజించి పాలిస్తున్నారని విమర్శించారు. బి.సి లకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని గణాంకాలు తెలువు తునాయి 29 రాష్ట్రాలలో 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి. పార్లమెంట్ సభ్యులు లేరు.అలాగే లోక్ సభలో 545 లోక్ సభ సభ్యులలో బి.సి లు కేవలం 96 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ లో 119 , లు ఉంటే బి.సి లు కేవలం 22 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్టంలో 33 జిల్లాలు ఉండగా 20 జిల్లాల నుంచి ఒక్క బి.సి శాసనసభ్యులు లేరు. 129 బి సి కులాలు ఉండగా 120 కులాలు ఇంతవరకు అసెంబ్లీ గడప తొక్కలేదు. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదెలా ప్రజాస్వామ్యమ వుతుంది. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్ట సభలలో బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలువుతుంది. 56 శాతం జనాభా గల బి.సి లకు ప్రాతినిధ్యం ఏది? బి.సిలు ఓట్లు వేయడానికేనా డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతం గా వుంది. ఇలాంటి పరిస్తితులలో డబ్బులు లేని బి.సి లు ఎన్నికలలో గెలవలేరని హెచ్చరించారు. అనంతరం బొల్లా మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పినందుకు ఆర్. కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. త్వరలోనే తెలంగాణలో అన్ని జిల్లాలను పర్యటించి బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కమిటీల నియామకం చేపడతామని తెలియజేస్తున్నాను డిసెంబర్లో జరగనున్న శీతాకాలం సమావేశాల్లో పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని కార్యక్రమానికి తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు మహేందర్, రాజేందర్, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, రాజ్ కుమార్, సుధాకర్, శ్రీనివాస్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: నారాయణఖేడ్ నియోజకవర్గం లో బిజెపి జెండా ఎగరడం ఖాయం.... డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ అభివృాఎద్ధి సాధ్యం... నారాయణఖేడ్ బిజెపి అభ్యర్థి జనావాడే సంగప్ప... నారాయణఖేడ్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి జనవాడ సంగప్ప అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి బిజెపి కార్యకర్తలు సమావేశంలో మాట్లాడారు... ఉచిత విద్య వైద్యం నినాదంతో బిజెపి ముందుకు సాగుతుందన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఆరు వారంటీలను ప్రజలు ఎవరు నమ్మడం లేదని ఆయన అన్నారు..నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృాఎద్ధిలో ఆదర్శంగా మారుస్తానని ఆయన అన్నారు.. నారాయణఖేడ్ ప్రజలు పేదింటి బిడ్డ ఆయన బిజెపి అభ్యర్థి సంగప్పను గెలిపించాలని కోరారు.. తెలంగాణ ప్రజలు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీపై ఎంతో ఆగ్రహంతో ఉన్నారన్నారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.. స్థానిక నారాయణఖేడ్ ఎమ్మెల్యే బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ అవినీతికి మారుపేరని విమర్శించారు.. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృాఎద్ధి సాధ్యమవుతుందని.. ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.. నారాయణఖేడ్ నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు.. నారాయణఖేడ్ నియోజకవర్గం లో ప్రజలందరికీ ఉచితంగా ఖర్చు లేని వైద్యాన్ని అందిస్తానని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్.. కేట్ నియోజకవర్గం బిజెపి నాయకులు పత్రి రామకృాఎష్ణ, పట్నం మాణిక్యం, సర్పంచులు గడ్డం సుధాకర్, దమ్ము సాయిలు, మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్, మంగళ కృాఎష్ణ సంగమేశ్వర్, బుగుడాల కృాఎష్ణ. బాబు నాయక్. సురేష్ సుభాష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

- 13న నామినేషన్ల పరిశీలన...15న ఉపసంహరణ
- 19 నియోజకవర్గాల్లో 2500 పైగా నామినేషన్లు దాఖలు
- అత్యధికంగా గజ్వేల్, మేడ్చల్ నియోజకవర్గాల్లో నామినేషన్లు
- గజ్వేల్‌లో యాభై, మేడ్చల్‌లో ముప్పై వరకు నామినేషన్లు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మధ్యాహ్నం 3 గంటలతో గడువు ముగిసింది. 3 గంటల తర్వాత లైన్‌లో ఉన్నవారికి మాత్రం నామినేషన్లు వేసే అవకాశం కల్పించింది. ఈనెల 13న అధికారులు నామినేషన్లు పరిశీలించనున్నారు. ఈనెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. ఇక ఈ నెల 30న 119 నియోజకవర్గాల్లో ఒకేసారి పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడ నున్నాయి. ఈసారి టీడీపీ, వైఎస్సార్‌టీపీ పోటీ నుంచి తప్పుకున్నాయి. వైఎస్సార్‌టీపీ మాత్రం అధికారికంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలిపింది. ఇక కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా సీపీఐ కొత్తగూడెం నుంచి బరిలోకి దిగింది. సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేస్తోంది.119 నియోజకవర్గాల్లో రెండు వేల ఐదు వందలకు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యధికంగా గజ్వేల్, మేడ్చల్ నియోజకవర్గాల్లో నామినేషన్లు వేశారు. గజ్వేల్‌లో యాభై, మేడ్చల్‌లో ముప్పై వరకు నామినేషన్లు వేశారు. 118 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లు వేశారు. ఒక స్థానం సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. గతంతో పోలిస్తే ఈసారి కాంగ్రెస్‌కు రెబల్ బెడద కూడా తగ్గింది. ఒకటి, రెండు స్థానాలు మినహా ఎక్కడా రెబల్స్ బెడద లేదు. నామినేషన్ల ఉపసంహరణ నాటికి కాంగ్రెస్ నుంచి సింగిల్ అభ్యర్థులు ఉండే ఛాన్సుంది. ఇక కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, గజ్వేల్‌లో బీజేపీ నేత ఈటల రాజేందర్ పోటీ చేస్తున్నారు. కామారెడ్డిలో ఆఖరి నిమిషంలో రేవంత్‌రెడ్డి దాఖలు చేశారు. ఇక పోలింగ్‌కి మరికొన్ని రోజులే ఉండడంతో ఇక ప్రచారం ఊపందుకోనుంది.

### పార్టీ అభ్యర్థితో నామినేషన్ వేయించేందుకు

# కారు డ్రైవర్‌గా మారిన కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తమ పార్టీ అభ్యర్థితో నామినేషన్ వేయించేందు ఎమ్మెల్సీ కవిత కారు డ్రైవర్‌గా మారారు. రెండవ సెట్ నామినేషన్ వేసేందుకు ఎమ్మెల్సీ కవితతో కలిసి అంబాసిడర్ కారులో ఎమ్మెల్యే గణేష్ గుప్తా ర్యాలీగా బయలు దేరారు. కవిత స్వయంగా కారును నడిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. గణేష్ గుప్తా చేసిన అభివృాఎద్ధి, బీఆర్ఎస్ పథకాల వల్ల గెలువు ఖాయమన్నారు. మూడవసారి ముఖ్యమంత్రి అయ్యే రికార్డ్ కేసీఆర్‌కి దక్కుతుందని కవిత జోస్యం చెప్పారు. ప్రజల ఆదరణ ప్రేమ వల్ల గెలువు ఖాయమన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గులాబీ బాస్ కేసీఆర్‌ను గద్దె దించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కోమటిరెడ్డి సోదరుల కలయికతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీట్లన్నీ కాంగ్రెస్ కైవసమేనన్నారు. రాష్ట్రంలో 90 సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తన రాజీనామాతోనే మునుగోడు నియోజకవర్గంలో రూ.500 కోట్లతో అభివృద్ధి ఖాయమన్నారు. మునుగోడులో కాంగ్రెస్ గెలిస్తే సిద్దిపేట, సిరిసిల్ల మాదిరిగా అభివృద్ధి చేస్తానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

# హామీలను విస్మరించిన కేసీఆర్

### కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చి విస్మరించిన ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ విమర్శించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ లో ఎలాంటి అభివృాఎద్ధి జరగలేదన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదన్నారు. కర్ణాటక లో రూ. 3వేల రూపాయల భృాఎతి ఇవ్వలేదని, కాంగ్రెస్ ఇచ్చే హామీలన్నీ అబద్ధాలే అమలు చేయదన్నారు. ఉచిత బియ్యం, గృాఎహలక్ష్మి, గృాఎహజ్యోతి పథకం కూడా సరిగా అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో పై ప్రజలకు నమ్మకం లేదనే గ్యారెంటీ అనే కొత్త పదాన్ని తీసుకుని వచ్చిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం హామీలను నెరవేర్చదు, అవినీతి మాత్రం జరుగుతుంది.అభివృాఎద్ధి కి నిధులు ఉండవు. కానీ అవినీతి కి మాత్రం డబ్బు ఉంటుందని, తెలంగాణ ను కాంగ్రెస్ కు ఏటీఎం కానివ్వబోం. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని కాంగ్రెస్ ఎందుకు చెప్పడం లేదు? కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పరిశ్రమలు రావు , అభివృాఎద్ధి జరగదు. దేశం లో అనేక రాష్ట్రాల్లో ఉద్యోగాలు వచ్చినా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాత్రం రావు అని అన్నారు. ఐటీఐ ని ఇప్పటివరకు ఆధునీకరించలేదు. ఐటీఐలలో 1953 లో సంవత్సరంలో కొన్న పరికరాలతోనే ఇప్పటికీ ట్రైనింగ్ ఇస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య ఎలాంటి తేడా లేదు.భారత్ ను బలోపేతం చేయడం కోసం ఆర్థిక వ్యవస్థ ను బలోపేతం చేయడం బీజేపీ మూల సిద్ధాంతం అని అన్నారు. 75ఏళ్లలో జరగాల్సిన అభివృాఎద్ధి తెలంగాణ లో జరగలేదు. బీసీ లీడర్ షిప్ తో అనేక రాష్ట్రాల్లో అభివృాఎద్ధి జరిగిందన్నారు. ఇప్పుడు తెలంగాణ లో అభివృాఎద్ధి జరగాలంటే బీసీ లకు అధికారం ఇవ్వాలని బీజేపీ నిర్ణయించింది. అందుకోసం ఇప్పుడు రాష్ట్రంలో బీసీ లీడర్ షిప్ ను పెంపొందిస్తోందన్నారు.

## తిరుమల సమాచారం

# శ్రీవారి సేవలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి



తిరుమల, మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని ప్రాతఃకాల సమయంలో అభిషేక సేవలో పాల్గొని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి ముందుగా ధ్వజ స్థంభానికి మొక్కి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారి దర్శన అనంతరం రంగ నాయక మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలకగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీర్థ ప్రసాదాలు, శ్రీవారి చిత్ర పటాన్ని అందచేశారు.

# వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ ప్రెస్ క్లబ్‌లో బ్రహ్మకుమారీల దీపావళి పండుగ వేడుకలు

- జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు చిందించాలి
- జాతీయ బాల కళాకారులకు అభినందన
- మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాజిక ఆరోగ్యం, సమాజ చైతన్యానికి వారధులుగా పని చేసే జర్నలిస్టుల జీవితాల్లో నిత్యం వెలుగులు చిందించాలని మహా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన దీపావళి వేడుకలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను ఇస్తూ ఈ దీపావళిని జర్నలిస్టులు కుటుంబ సభ్యులు జరువుకోవాలన్నారు. విశ్వభారత్ స్వచ్ఛంధ సేవాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.రమేష్ మాట్లాడుతూ విశాఖ నుంచి రాష్ట్ర బృందంగా న్యూఢిల్లీ బాలోత్సవానికి హాజరవుతున్న బాల కళాకారులను అభినందించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీకలుగా దీపావళి, సంక్రాంతి పండుగలను అభివర్ణించారు. బ్రహ్మకుమారి రామేశ్వరి మాట్లాడుతూ సనాతన సంప్రదాయాలు, ఆచారాలు పండుగల రూపంలో మేళవించి జరువుకుంటున్నాం. సామాజిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలను ఆశించి మన పూర్వికులు మనకు ఈ పండుగల విధానాలను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు, సీనియర్ జర్నలిస్ట్. కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, సంఘమిత్ర సేవా సంస్థ సారధి సూరిబాబు, కళాసంస్థల ప్రతినిధులు బాదంగిరిసాయి, నాంచారయ్య, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# సరళతరంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల నిబంధనలు

- వీలైనంత వేగంగా జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరుస్తాం
- వైసిపి ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వై .వి. సుబ్బారెడ్డి





విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు నిబంధనలు సరళతరంగా ఉంటాయని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. వీలైనంత వేగంగా జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృత నిశ్చయంతో వున్నారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలి స్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు జరపాలని నిర్ణయిస్తూ క్యాబినెట్ ఆమోదించిన నేపథ్యంలో విశాఖ అక్రిడేటెడ్ జర్నలిస్ట్ ల హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం దస్పల్లా హోటల్లో ఏర్పాటు చేసిన థాంక్స్ గివింగ్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 98.9శాతం నెరవేర్చిందని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టులకి ఇళ్ళ స్థలాలు కేటాయింపు చేశారని అన్నారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ప్రతీ జర్నలిస్టుకు సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇటీవల కాలంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలను కేటాయిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం దీపావళి కానుకగా అభివర్ణించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 నుంచి 20 వేల మంది జర్నలిస్టులకు సొంత ఇంటి కల నెరవేరనుందని అన్నారు . అర్బన్, రూరల్ అనే తారతమ్యం లేకుండా జర్నలిస్టులందరికీ సమానంగానే ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. సమాజం కోసం జర్నలిస్టులు పనిచేస్తున్నారని వారి కోసం తాము అండగా ఉంటామని అన్నారు. న్యాయవ్యవస్థకు ఎటువంటి స్వేచ్ఛ ఉందో, జర్నలిస్టులకు కూడా అదే విధమైన స్వేచ్ఛ ఉండాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. పత్రికా యాజమాన్యాల వైఖరి ఎలా ఉన్నా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను ప్రభుత్వానికి తెలియజేసే ఉన్నతమైన వ్యవస్థ జర్నలిజమని అన్నారు. జర్నలిస్టులకు మంజూరు చేసే ఇళ్ల స్థలాలకు సంబంధించి ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వ ఉత్తర్వులు వస్తాయని, ఇందులో జర్నలిస్టులకు ఇబ్బందికరమైన ఆంక్షలు ఏమైనా ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి. జర్నలిస్టులకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనే విధంగా చూస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్ మా ట్లాడుతూ జర్నలిస్టులకి స్థలాల కేటాయింపు ప్రక్రియ మూడు నెలల లోవు పూర్తి చేస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. కరోనా కాలంలో కూడా జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి పని చేశారని, అప్పట్లో ఇబ్బంది పడిన వారికి కూడా ఇళ్ల స్థలాలు కేటాయిస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు కేజీ రాఘవేందర్ రెడ్డి, జి జనార్దన్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయింపు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గత రెండు నెలల కాలంలో తమ సొసైటీ చేసిన కృషిని వివరించారు. వైసిపి ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వైవి సుబ్బారెడ్డి జిల్లా మంత్రి అమర్నాథ్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున అందించిన సహకారాన్ని తాము ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటామని చెప్పారు. సుదీర్ఘ కాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కల నెరవేరుతుండటం తో ప్రతీ జర్నలిస్టు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. విశాఖ నగరానికి దగ్గరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించేలా ప్రయత్నం చేయాలని కోరారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్ మాట్లాడుతూ ఈ ఏడాది అక్రిడేషన్ ఉన్న వారిని మాత్రమే కాకుండా 2006 నుంచి 2019 వరకూ అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులను కూడా ఇళ్ల స్థలాల కేటాయింపులో పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా జర్నలిజాన్నే వృత్తిగా చేసుకుని అక్రిడేషన్ లేకుండా ఉన్న పాత్రికేయులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఇటీవల కాలంలో పలు కారణాలతో వృత్తి చెందిన జర్నలిస్టులు, తీవ్ర అనారోగ్యంతో వృత్తికి దూరమైన పాత్రికేయులకు కూడా మానవతా దృక్పథంతో ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, ఏపీఎంఎస్ఎండీసీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జీవి, విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవ సలహాదారులు పి. సత్యనారాయణ, ధవలేశ్వరం రవికుమార్, ఉపాధ్యక్షులు పి. రామకృష్ణ, కోయిలాడ పరుశురాం, దుక్కా మురళీకృష్ణ రెడ్డి, ఉమామహేశ్వరరావు, రవిచంద్ర, సహాయ కార్యదర్శి ఎం చిట్టిబాబు, అనురాధ, బందరు శివప్రసాద్, ఉప్పల భాస్కర్ రావు, పి .శ్రీనివాసరావు,కోశాధికారి ఆలపాటి శరత్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్, పీఏ రావు, ప్రత్యేక ఆహ్వానితులు ఈశ్వర్, కమల్ , కార్యవర్గ సభ్యులు విజయలక్ష్మి, బి.శ్రీనివాసరావు, పాలికి రవి కుమార్, కే .ఎం. కీర్తన్, పి.ఈశ్వరరావు, స్వామి, శ్రీధర్, లక్ష్మణరావు, అనీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

**హోమ్ మంత్రి తానేటి వనిత**



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం కొవ్వూరు మండలం దొమ్మేరు సావరం సచివాలయం-2 పరిధిలో నిర్వహించారు. సచివాలయం పరిధిలో జగనన్న ప్రభుత్వ పాలనలో ఇప్పటివరకూ అందించిన డీబీటీ, నాన్ డీబీటీ పథకాల లబ్ధిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ఆమె ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే.. బుక్ లెట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ జగనన్న మనకి మళ్ళీ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. దొమ్మేరు సావరం సచివాలయం 2 పరిధిలో ఎప్పటి వరకు డిబిటి, నాన్ డీబీటీ కింద 27 కోట్ల 82 లక్షల 68 వేల రూపాయలకు పైగా అందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 69 వేల 459 కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు.

ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఈ రోజున మన కుటుంబంలో ఒక ఇంటి పెద్దగా, ఒక కొడుకుగా, ఒక మనవడిగా, ఒక అన్నగా, ఒక తమ్ముడిగా, పిల్లలకు ఒక మేనమామగా ఈ రోజున మన అందరి కుటుంబాలలో కూడా ఇమిడిపోయారని తెలిపారు. ఏ ముఖ్యమంత్రి కూడా ఆ విధంగా ప్రజల్ని ఇంతలా ఓన్ చేసుకున్నది లేదన్నారు. ప్రజలందరి అవసరాలు కూడా తెలుసుకుని వివిధ సంక్షేమ పథకాల రూపంలో వారికి అందిస్తున్నారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా తీరుస్తున్నారన్నారు. అందుకే ఇలాంటి పాలన ప్రజలు మళ్లీ పొందాలంటే కచ్చితంగా ఈ రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని స్పష్టం చేశారు. అందుకే ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందకు కావాలంటే.. కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. వాలంటీర్స్, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు అందరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మళ్లీ మరోసారి ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వాదించాలని హోంమంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేధావుల చర్చ మార్పునకు నాంది

**సిలికాన్ వాలీగా విశాఖ అభివృద్ధి**



విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : మేధావుల చర్చ మార్పుకు నాందిగా నిలుస్తుందని ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్ర విశ్వ విద్యాలయంలో విశాఖపట్నం జిల్లా ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లా సమానంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరొక సిలికాన్ వాలీగా ముంబై నగరాన్ని ధీటుగా విశాఖ నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. రాజకీయ పార్టీలు జిల్లాల వారీగా తాము చేయబోయే ప్రగతిని తమ మేనిఫెస్టో లో పొందుపరచాలని వీటిపై మేధో చర్చ జరిపి విశ్లేషణలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాల వారీగా నిర్వహించే ఇటువంటి సదస్సులు అక్కడ మేధావులు అందించే సూచనలు తీసుకుని వీటి ఆధారంగా తయారుచేసిన నివేదికను రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోల రూపకల్పనలో ఉపయోగించాలని సూచించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి సైతం అభివృద్ధి ఫలాలు అందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. వారికి నేరుగా సంక్షేమం ఫలాలను చేరువ చేయడం ఎంతో అవసరమని చెప్పారు. పొడవైన తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్లో సముద్ర ఆధారితంగా సంపద సృష్టించడం, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ఎంతో అవసరమని చెప్పారు. ఏయు ఆర్థిక శాస్త్ర విశ్రాంత ఆచార్యులు కె.శ్రీరామమూర్తి మాట్లాడుతూ సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రగతి కలిసి సాగాలని సూచించారు. ప్రజలను సామర్థ్యవంతులుగా తీర్చిదిద్దడమే నిజమైన అభివృద్ధి అని చెప్పారు. ప్రజలు ఆర్థిక స్వావలంబనకు చేరుకోవడం ఎంతో అవసరమని వివరించారు. సముద్ర వనరులను సమగ్రంగా, సక్రమంగా వినియోగించాలని ఆయన సూచించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ విసి హనుమంతు లజపతిరాయ్ మాట్లాడుతూ అభివృద్ధిపై విద్యావంతులకు అవగాహన కలిగి ఉండడం ఎంత అవసరమని చెప్పారు. విశాఖ నగరం రాష్ట్రానికి ఒక గ్రోత్ ఇంజన్ గా పని చేస్తుందని అన్నారు. రాజకీయ దృక్కోణంలో మాట్లాడం ఎంత మాత్రం సరికాదని చెప్పారు. నాణ్యమైన సేవలే అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తాయని చెప్పారు. గ్రోత్ - డెవలప్మెంట్ మధ్య ఉండే స్వల్ప వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. నాడు- నేడు అనే ఒక సంక్షేమ పథకంతో నేడు రాష్ట్రంలో నాణ్యమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సైతం అందిస్తున్న విధానం ఒక ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 14 దేశాలు బహుళ రాజధానులను కలిగి ఉన్నాయని అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ మూడు రాజధానులు కలిగి ఉండడం జరుగుతోంది చెప్పారు. స్థూల జాతీయా సంతోషాన్ని- ఆనందసూచికను సైతం పరిగణలోనికి తీసుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు మాట్లాడుతూ నేడు ప్రజల అవసరాలు పెరుగుతున్నాయని చెప్పారు. స్థానికంగా సమస్యలపై పరిశోధనలను విశ్వవిద్యాలయాలు చేస్తున్నాయని, వీరి సూచనలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. ప్రతి జిల్లాలో ఉండే వనరులు, అవకాశాలు, అడ్డంకులపై విస్తృతంగా చర్చించాలని చెప్పారు. విభజన సమయంలో వెనుకబడిన జిల్లాలుగా పరిగణించబడిన ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేంద్రం సత్వరం విడుదల చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ మణిరాం,కార్యక్రమంలో కామర్స్ మేనేజ్మెంట్ ఆచార్యులు ఆచార్య పి విశ్వనాథం,చైతన్య స్రవంతి అధ్యక్షురాలు డాక్టర్ శిరీన్ రహమాన్,డాక్టర్ పెంటకోట రామారావు, భరణికాన రామారావు పలువురు నిష్ణాతులు, సమాఖ్య నేతలు ప్రసంగించారు.

# దద్దరిల్లిన ధరణికోట

- జనసంద్రమైన అమరావతి
- పాదయాత్రలో పాల్గొన్న ఎంపీ విజయసాయిరెడ్డి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది శుక్రవారం నాడు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతిలో నిర్వహించిన బహిరంగ సభకు ప్రజల నుంచి అనూహ్య ఆదరణ లభించింది. సభ ఆద్యంతం జైజగన్ నినాదంతో దరణికోట దద్దరిల్లింది. ధరణికోట బస్సుయాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.. పెదకూరపాడు నియోజకవర్గం పరిధిలోని బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు, అమరావతి మండలాల నుంచి పెద్ద ఎత్తున ఈ సభకు ప్రజలు హాజరయ్యారు..ముందుగా ధరణికోటలోని ఒక కళ్యాణ మండపంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు నేతృత్వంలో నియోజకవర్గంలోని ప్రజలను ప్రభావితం చేసే వ్యక్తులుతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ధరణికోటలో ఈబస్సు యాత్ర ప్రారంభమైంది..ఈ బస్సు యాత్రకు ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, నందిగం సురేష్, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు పాల్గొన్నారు.. హోసూరు రోడ్డులో ప్రారంభమైన పాదయాత్రకు పెద్దకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు, దక్షిణ కోస్తా జిల్లాల పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అమరావతి వరకు 5 కిలోమీటర్లు మేర పాదయాత్ర కొనసాగించారు..నియోజకవర్గ నలుమూలల నుండి అమరావతికి జనం భారీగా తరలివచ్చారు. అనూహ్య రీతిలో తరలివచ్చిన జనంతో అమరావతి ప్రదాన రోడ్లన్నీ కిక్కిరిసాయి. ఎటు చూసినా పార్టీ జెండాలు జై జగన్ నినాదాలతో అమరావతి హోరెత్తింది. బహిరంగ సభకు మంత్రి విడుదల రజిని,ఎమ్మెల్యే కొలుసు పార్ధసారది, ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడు, సిని నటుడు అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిజేఏసి అమరావతి ఎన్టీఆర్ జిల్లా మహిళా విభాగం జిల్లా కమిటీ ఎన్నిక



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం ఎన్టీఆర్ జిల్లా శాఖ కమిటీ ఎన్నిక విజయవాడలోని రెవెన్యూ భవన్ లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి బొప్పరాజు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 92 రోజుపాటు ఏపిజేఏసి అమరావతి ఆధ్వర్యంలో చేసిన పోరాటం ద్వారా మహిళాఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసామని తెలిపారు. ఏ రంగం అభివృద్ధిలో అయినా మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, రాష్ట్రంలోని మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపిజేఏసి అమరావతి చిత్త శుద్ధితో పని చేస్తుందని ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదర్ లు పేర్కొన్నారు. ఈసమావేశంలో ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ పారే లక్ష్మి, జనరల్ సెక్రటరీ పొన్నూరు విజయలక్ష్మి, అసోసియేట్ చైర్ పర్సన్ శివకుమారి రెడ్డి, ట్రెజరర్ జి.పావని, ఏపిజేఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి. ఎన్టీఆర్ జిల్లా ఏపిజేఏసి అమరావతి చైర్మన్ డి ఈశ్వర్ జనరల్ సెక్రెటరీ వై. శ్రీనివాసరావు,ఔట్ సోర్సింగు కాంట్రాక్టు ఉద్యోగుల జెఏసి ప్రధానకార్యదర్శి అల్లం సురేష్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మహిళా విభాగం చైర్ పర్సన్ పారె లక్ష్మి మాట్లాడుతూ ఏపీజేఏసీ అమరావతి పక్షాన ఎన్టీఆర్ జిల్లా మహిళా ఉద్యోగుల ఐక్యతను చాటి చెబుతామని, బాధ్యతలతోపాటు హక్కుల కోసం పోరాడతామని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎన్టీఆర్ జిల్లా మహిళా విభాగం కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి వివిధ విభాగాల నుంచి అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు తరలివచ్చారు.

**నూతనంగా ఎంపికైన ఏపీజేఏ అమరావతి ఎన్టీఆర్ జిల్లా మహిళా విభాగం కమిటీ..**

చైర్ పర్సన్ జి.జ్ఞానలలిత(రెవెన్యూ), జనరల్ సెక్రెటరీ యం.స్వరాజ్య లక్ష్మి (ఆర్టీసి) ట్రెజరర్ ఎం.శివకుమారి (గ్రామసచివాలయం), అసోసియేట్ చైర్ పర్సన్ కె.ఎస్తేరురాణి (మున్సిఫల్ డిపార్టుమెంటు), కో చైర్ పర్సన్స్ 1.యన్.మాదవి (పంచాయితీరాజ్ ఇంజనీరింగు డిపార్ట్మెంట్), 2.ఏ.మాదవి (సమగ్రశిక్షా) 3. కే. సువార్తమ్మ (ఆర్టీసీ), 4.యం.అన్నపూర్ణ (వీ ఆర్ వో అసోసియేషన్), సెక్రటరీస్ 1.వై.ఉషారాణి (కో-ఆపరేటీవ్ ), 2.యం.ఆశాజ్యోతి (ఔట్ సోర్సింగ్), 3.ఏ.వెంకటేశ్వరమ్మ (క్లాస్-4 అసోసియేషన్).

# ఫైబర్ నెట్‌లో ఓటు సినిమా విడుదల

**ఓటు చిత్రంతో హీరో, హీరోయిన్లుగా పరిచయమవుతున్న శౌర్య, తన్వీ నేగిలు**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఫైబర్ నెట్ ద్వారా ఐదో సినిమాగా ఓటు మూవీని శనివారం ఫస్ట్ డే ఫస్ట్ షోగా ప్రదర్శిస్తున్నట్లు ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి తెలిపారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 3వ ఫ్లోర్ లోని ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఓటు చిత్ర బృందంతో కలిసి మీడియాతో ఆయన సినిమా విశేషాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఫస్ట్ డే ఫస్ట్ షో లో భాగంగా ఫైబర్ నెట్ లో 5వ సినిమాగా ఓటు సినిమాను శని వారం ప్రదర్శించనున్నామని పేర్కొన్నారు. కేవలం రూ. 39 చెల్లించి ఇంటిల్లి పాది ఇంట్లో కూర్చుని సినిమాను 24 గంటల సమయంలో ఎన్నిసార్లైనా వీక్షించవచ్చని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న సినిమాలకు చేయుతనివ్వాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఓటు సినిమాకు రవి దర్శకత్వం వహించగా, హ్రితిక్ శౌర్య, తన్వీ నేగిలు హీరో, హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారని, సంగీతం అగస్త్య అందించగా డివోపీగా రాజశేఖర్ వ్యవ హరించారని వివరించారు. సందేశాత్మకంగా రూపొందించిన ఇలాంటి సిని మాలను ప్రజలు ఆదరించాలని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి కోరారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల కోసం

# వాయిస్ ఆఫ్ జి.యస్.డబ్ల్యూయస్

**ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం,ఉద్యోగ బాధ్యతల గురించి గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో శనివారం నుండి వాయిస్ ఆఫ్ జి.యస్.డబ్ల్యూ యస్ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా వెల్లడించారు. గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా ఆధ్వర్యంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల శ్రేయస్సు,సమస్యల పరిష్కారం, ఉద్యోగ బాధ్యతలు,ఉద్యోగ సంఘం అవసరం,గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ బలోపేతం,తదితర అంశాల గురించి ప్రతి రెండవ, నాల్గవ శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8:30 గంటల వరకు రెండున్నర గంటల పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతో నేరుగా మాట్లాడి ద్వారా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం, సలహాలు సూచనలు స్వీకరించడం, విధి నిర్వహణలో ఉద్యోగుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలనే సత్సంకల్పంతో తమ సంఘం తరవున ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 8977563138 కు ఉద్యో గులు ఫోన్ చేయాలని తెలిపారు. ఇదే నెంబర్ పై వాట్సప్ ద్వారా కూడా సంప్రదించవచ్చుని, అలాగే . అనే మెయిల్ ఐడి ద్వారా కూడా ఉద్యోగులు సంప్రదించవచ్చు అని తెలి పారు.

ఈ సదవకాశన్ని విని యోగించుకొని ఉద్యోగుల సమస్యల పరిష్కారం అభివృద్ధికి సచివాలయ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ పూర్తి సహకారం అందించాలని, ఇప్పటివరకు సచివాలయ ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఎన్నో సేవలు అందించామని, భవిష్యత్తులో సైతం ఉద్యోగులకు మెరుగైన సేవలందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా తెలిపారు.

Repco Home Finance

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**విశాఖపట్నం ఆఫీస్ : డి.నెం. 48-14-44, ఆనంద్ టవర్స్, అసిల్‌మెట్ట, రామా టాకీస్ రోడ్, విశాఖపట్నం - 530016**

**డిమాండ్ నోటీసు**

**రుణగ్రహీత: శ్రీ V. నగేష్, S/o. శ్రీ వెంకట రేవా,** యూనిట్ నెం.S1, 2వ అంతస్తు, D.No.25-21-3/5, RR రెసిడెన్సీ, చాగంటివారి వీధి, విశాఖపట్నం - 530027. **అలాగే ఇక్కడ:** డో.నం.20-154, శివానంద నగర్, సింహాచలం, శ్రీనివాస నగర్ దగ్గర, విశాఖపట్నం - 530027. **సహ-రుణగ్రహీత I : శ్రీమతి లలిత,** W/o. శ్రీ V. నగేష్, యూనిట్ No.S1, 2వ అంతస్తు, డో.నం.25-21-3/5, RR రెసిడెన్సీ, చాగంటివారి వీధి, శ్రీనివాస నగర్ దగ్గర, విశాఖపట్నం - 530027. **అలాగే వద్ద :** డో.నం.20-154 , శివానంద నగర్, సింహాచలం, శ్రీనివాస నగర్ దగ్గర, విశాఖపట్నం - 530027. **సహ-రుణగ్రహీత II : శ్రీమతి అనపూర్ణ,** W/o. శ్రీ వెంకట రేవా, యూనిట్ నెం.S1, 2వ అంతస్తు, డో.నం.25-21-3/5, RR రెసిడెన్సీ, చాగంటివారి వీధి, విశాఖపట్నం -530027. **ఇంకా వద్ద :** డో.నం.20-154, శివానంద నగర్, సింహాచలం, విశాఖపట్నం - 530027. **హామీదారు : శ్రీ సూరిబాబు,** S/o.శ్రీ అప్పల నాయుడు, డో.నం.11-165, ప్లాట్ నెం.103, ఆదివివరం గ్రామం , చిన్నగదిలి మండలం, విశాఖపట్నం - 530028.

**డిమాండ్ నోటీసు తేదీ: 16-05-2023, లోన్ A/C నం.1321870000947, మంజూరు తేదీ: 11-01-2012, లోన్ రకం: ఇల్లు/ఫ్లాట్ కొనుగోలు, మొత్తం: రూ.4,00,000/- NPA తేదీ: 28-02-2023, లోన్ బకాయి మొత్తం రూ. 2,11,668/- 15-05-2023** నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి యొక్క వివరణ**

23 చ.మీటర్లు కొలిచే సైట్ యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్ గజాలు లేదా 19.230 చ. మీటర్లు మొత్తం 204.52 చ॥ గజాలు విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా, 600 ఎస్ఎఫ్. అ॥లు కొలిచే రెసిడెన్షియల్ యూనిట్ No.S-1తో పాటు. 2వ అంతస్తులో అడుగులు D.No.25-21- 3/5, Asst.No. 100000/10106 "R.R రెసిడెన్సీ" చాగంటివారి వీధిలో వార్డు నెం.2లో T.S. మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని గోడేవారి వార్డు నెం.336 మరియు సరిహద్దు: తూర్పు: శ్రీ అప్పికొండ వెంకటరమణ మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: శ్రీ కొమ్మోజు శ్రీనుకు చెందిన ఆస్తి, పశ్చిమం: శ్రీ సూరద సత్తయ్యకు చెందిన ఆస్తి. మరియు ఇతరులు, ఉత్తరం: మునిసిపల్ రోడ్, రెండవ అంతస్తులోని రెసిడెన్షియల్ యూనిట్ No.S.-1 సరిహద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: కామన్ కారిడార్, పశ్చిమం: రెసిడెన్షియల్ యూనిట్ No.S-2, ఉత్తరం: ఓపెన్ స్పేస్

**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి చెప్పిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు రుణ ఒప్పందాన్ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున , మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. **పైన పేర్కొన్న రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు / హామీదారులకు** తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు **పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. రిజిస్టర్డ్ ద్వారా మీ అందరికీ అక్నాలెడ్జ్ డ్యూతో నోటీసు పంపబడింది.** ఈ నోటీసు **తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు** బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో **రెప్కో 2మ్ ఫైనాన్స్ లిమిటెడ్,** సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కు, అమ్మకం అప్పగించడం, సెక్యూర్డ్ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం. ఆస్తులు, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి ఎవరినైనా నియమించండి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయండి. సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క 13 (8) ప్రకారం, మేము మీ దృష్టిని ఆకర్షిస్తాము. సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు, ఒకవేళ సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత రుణదాత ద్వారా విధించే ఛార్జీలు మరియు ఖర్చులు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి మీరు నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

**తేదీ: 16-05-2023**

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

## తెలంగాణ ఎన్నికల్లో దూసుకుపోతున్న

# ప్రచార రథాలు

- అన్ని పార్టీలలో కనిపిస్తున్న హంగులు
- వాహన శ్రేణిలో ప్రత్యేక నిర్మాణాలు




ఎన్నికల్లో ప్రచార వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఇవి లేకుంటే పని ముందుకు సాగదు. మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రచార రథాలకు భారీగా డిమాండ్ బాగా పెరిగింది. ఇందులో భాగంగా పలువురు నాయకులు హైదరాబాద్‌లోని పలు చోట్ల ప్రచార వాహనాలను ఆధునిక హంగులతో తయారు చేయించుకుంటున్నారు. తెలంగాణలో ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. ఓ వైపు అభ్యర్థులు, అభ్యర్థిత్వాలు ఖరారైన నాయకులు, తమ అనుచరులు, పార్టీ శ్రేణులతో కలిసి గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ ఇంటింటికీ తిరుగుతున్నారు. మరోవైపు ప్రచారానికి కావాల్సిన సామగ్రి, వాహనాలను సిద్ధం చేసుకుంటున్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు ప్రచార రథాలను ఆధునిక హంగులతో తయారు చేయించుకుంటున్నారు.

## ప్రచారంలో కీలక పాత్ర



గెలుపు బాటలో అభ్యర్థుల హోరాహోరీ–పాదయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఓట్ల వేటఈ నేపథ్యంలోనే అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసేందుకు, ఓటర్లకు స్పష్టంగా కనిపించేలా ప్రచార రథాలను తమ అభిరుచికి తగినట్లు తయారు చేయించుకుంటున్నారు. పార్టీ గుర్తులు, ముఖ్య నేతల చిత్రాలతో పాటు అభ్యర్థి కూడా కనిపించే విధంగా సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ప్రచార రథాల తయారీకి హైదరాబాద్ కేంద్రంగా మారింది. తద్వారా కొన్ని వందల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. దోమలగూడలోని చిన్న ఆర్ట్ సంస్థ ఈ ప్రచార రథాలకు పేరుగాంచింది. నాడు ఎన్టీఆర్ ఎన్నికల ప్రచార వాహనాన్ని.. సంస్థ యజమాని చందర్‌రావు అత్యంత ఆకర్షణీయంగా రూపొందించారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రతి ఎన్నికల్లో వందలాది ప్రచార రథాలను.. పార్టీల అభీష్టానికి అనుగుణంగా తయారు చేస్తున్నారు. తద్వారా నేతల మన్ననలను పొందుతున్నారు. పార్టీల ప్రచార రథాలను తయారుచేస్తున్నాం. ప్రజల్లోకి వెళ్లే విధంగా వీటిని రూపొందిస్తున్నాం. ఎన్నికల ప్రచార రథాలే కాకుండా.. ఇతర భకి కార్యక్రమాలకు సంబంధించి తయారుచేస్తాం. – చందర్‌రావు, చిన్న ఆర్ట్ సంస్థ యజమాని పల్లెబాట పట్టిన పార్టీలు – అధికారం దక్కాలంటే ఆమాత్రం తిప్పలు తప్పవు మరి దోమలగూడలోని ఎన్టీఆర్ మైదానంలో తాత్కాలికంగా, అరవింద్ కాలనీలోని తన నివాసం వద్ద వీటిని తయారు చేస్తున్నట్లు సంస్థ యజమాని చందర్‌రావు తెలిపారు. ఎన్నికల ప్రచార రథాలే కాకుండా ఇతర భక్తి కార్యక్రమాల రథాలను కూడా తయారు చేస్తామని చెప్పారు.

## ప్రధాన ప్రాంతాల్లో ప్రచార రథాలు




ప్రధాన ప్రాంతాల్లో తమ ప్రచార రథాలు కనబడేలా అభ్యర్థులు ప్లాన్ చేసుకుంటున్నారు. తద్వారా ఓటర్లను ఆకర్షించడానికి ఎంతగానో దోహదపడతాయని భావిస్తున్నారు. ఎందుకంటే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించేందుకు వీలు కాకపోవడంతో.. వీటిపైనే దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా ప్రచార రథాలకు డిమాండ్ అధికంగా ఉంది. ఎన్నికల తేదీ వచ్చేసింది.. ఊరువాడ, పల్లెపట్టణం తేడా లేకుండా పార్టీల జెండాలు రెపరెపలాడబోతున్నాయి మైకుల మోతలతో ప్రచారం ఊపందుకుంటోంది. ఏ పార్టీ ప్రచారమైనా మస్ట్‌గా ఉండేటివి ప్రచార వాహనాలే అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేకుండా ప్రతి పార్టీ ఎన్నికల ప్రచారాలతో గెలుపు బాట పట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా తిరగనున్న ప్రచార రథాలకు డిమాండ్ పెరిగింది. ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు పార్టీల నేతలు ప్రచారం షురూ చేసారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎక్కడ చూసిన ప్రచార వాహనాలు రేడి అవుతున్నాయి..దీంతో సిటీ లోని కార్పెంటర్స్, ఫ్లెక్సీ డిజైనర్స్, ఆర్టిస్ట్ లు ప్రచారపు వాహనాల తయారీలో బిజీ అయ్యారు.

## ఎన్నికల అధికారుల నిఘా?

ఇప్పుడు ప్రతి నియోజకవర్గంలోనూ ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, నిఘా బృందాలు, వీడియో నిఘా బృందాలు సంచరిస్తూ ఉంటాయి. ఆయా అభ్యర్థుల ప్రచార వ్యయాన్ని పరిశీలిస్తూ.. అధికారిక లెక్కలోకి రాని, అనుమతి లేని పోస్టర్లను తొలగించటం, అనుమతించని ఖర్చును 'షాడో రిజిస్టర్ల'లో నమోదు చేయటం ఈ బృందాల పని. ప్రతి తరహా ఖర్చుకూ నిర్దిష్ట ధరలు ఉంటాయి. అవి మారవు. ఒక ప్లాస్టిక్ కుర్చీని అద్దెకు తీసుకోవటానికి ఆరు రూపాయలు, ఒక ప్లేటు భోజనానికి 100 రూపాయలు. ఏదైనా వార్తా పత్రికలో వచ్చిన ఏదైనా కథనం 'డబ్బులు చెల్లించిన కథనమా' – అంటే వార్త ముసుగులో వచ్చిన వాణిజ్య ప్రకటనా అనేది దర్యాప్తు చేయటానికి కూడా ఒక బృందం ఉంది. ఒకవేళ అది చెల్లింపు కథనమని తేలితే ఆ ఖర్చును కూడా సదరు అభ్యర్థి ఖాతాలో కలుపుతారు. వ్యక్తిగత అభ్యర్థులు చాలా పరిమితంగా ఉంటే ప్రచారం కోసం రాజకీయ పార్టీలు చేసే వ్యయం మీద ఎటువంటి పరిమితీ లేదు. దీనివల్ల అందరికీ సమాన అవకాశం ఉండేలా చూడటమనే లక్ష్యమే నీరుగారిపోతుంది.

## తయారీదారులకు భలే గిరాకీ



ఏది ఎమైనా ఎలక్షన్ పుణ్యమా అని రెండు చేతులా పనిదొరికిందంటున్నారు కార్మికులు. ఈ బండ్ల పైన ఎలక్షన్ తేదీని తమ పార్టీ గుర్తు ను హైలెట్ చేస్తారు.ఎక్కువగా డీసీఎం , గూడ్స్ ఆటోలోనే ప్రచారం చేస్తారని, ఒక్కో అభ్యర్థి నాలుగు నుండి ఐదు ప్రచార రథాలను తయారు చేయించుకుంటన్నారంటున్నారు. ప్రచార రథాల తయారీ దారులు..క్యాండెట్లకు స్పేషల్‌గా వారి పార్టీ అమలు చేసిన సంక్షేమపథకాలు అధికారంలోకి వస్తే కొత్తగా అమలు చేసే పథకాలను వాహనాలపై కనిపించేల ఒక వాహనం.. కళకారులు ఆట పాటలకు మరో వాహనం సిద్ధం చేస్తున్నామంటున్నారు ఇలా ఒకే సారి బల్క్ గా అర్డర్స్ వస్తున్నాయంటున్నారు వాహనాల తయారీ దారులు. ప్రచార వాహనాలతో పాట ఫ్లేక్సీలకు కండువాలకు..జెండా..టోపిల పార్టీ వస్త్రాలకు ఫుల్ డిమాండ్ మార్కెట్‌లో కనిపిస్తుంది. హైదరాబాద్ నుండి అన్ని జిల్లాలకు వాహనాలను రేడీ చేసి పంపిస్తున్నారు పార్టీల నేతలు.

## ఎన్నికల ప్రచారంలో ఖర్చు నిర్ణయించిన సీఈసీ




ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఎంత మొత్తం ఖర్చు పెట్టాలనే విషయంలో ప్రతి ఎన్నికలకూ ఎన్నికల కమిషన్ మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ నిబంధనలు ఎంత కఠినంగా ఉన్నాయంటే.. ఇప్పుడు ఎంతగా వెదికినా వీధి స్థాయి ప్రచారాలు కనిపించటం చాలా అరుదు. పోస్టర్లు, గోడల మీద పెయింటింగ్‌లు, జండాలు, లౌడ్ స్పీకర్లలో పాటలు, కోలాహలంగా ఉండే ప్రదర్శనలు.. అన్నీ అదృశ్యమయ్యాయి. ఎన్నికల వ్యయాన్ని పర్యవేక్షించటానికి 2010లో అప్పటి ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్.వై.ఖురేషి ఓ కొత్త విభాగాన్ని ఏర్పాటు చేశారు. కొత్త నిబంధనలు రూపొందించారు. అప్పటి నుంచీ అభ్యర్థులు తాము ప్రచారం కోసం డబ్బు ఎలా ఖర్చు పెడతాము అనే విషయాన్ని ముందుగానే ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాలి.

## ముందస్తుగానే ప్రచార రథాలు తయారు



15 రోజుల్లో ఒక సంస్థకు బీఆర్‌ఎస్ నేతల నుంచి 25, కాంగ్రెస్ నేతల నుంచి 20 ఆర్డర్లు రాగా బీజేపీ నేతల నుంచి ఏకంగా 60 బుకింగ్‌లు వచ్చినట్లు ఓ సరఫరాదారుడు తెలిపాడు. బీజేపీ నుంచి ఎక్కువ బుకింగ్‌లు రావడం ఆశ్చర్యం కల్గిస్తోందని అంటున్నాడు. బీఆర్‌ఎస్ ఎక్కువమంది సిట్టింగ్‌లకే టికెట్లు కేటాయించింది. దీంతో ఇప్పటికే కొంతమందికి ప్రచార వాహనాలు కలిగి ఉండటంతో తక్కువ ఆర్డర్‌లు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్, బీజేపీ ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు.

## జాతీయ పార్టీల నుండి ప్రాంతీయ పార్టీల వరకు



అసెంబ్లీ ఎన్నికలు కావడంతో లోకల్ పార్టీ నుండి సెంట్రల్ పార్టీ దాకా ప్రతి ఒకరు తమ స్థాయి లో జోరుగా ఎన్నికల ప్రచారం చేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే సిటిలోని అనేక చోట్ల చాలమంది కార్మికులు ప్రచార వాహనాలను రెడీ చేసే బిజీలో పడ్డారు. దాదావు ఒక వాహనాన్ని రెడీ చేయడానికి ఐదు ఆరు గంటల సమయం పడుతుందని అంటున్నారు కార్పేంటర్స్ ఓటర్లు అట్రాక్ట్ అయ్యే విధంగా పార్టీ రంగులు పథకాలు నాయకుల పేర్లతో ప్రచార రథాలు సిద్ధం చేస్తున్నట్టుగా చెప్పారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఈ ప్రచార వాహనాలను సిద్ధం చేస్తున్నారు. ఇలా రెడీ అయినా వాహనాలకు మంచి డెకరేషన్ చేసి మైక్ సెట్‌ను ఫిక్స్ చేసి ఫ్లెక్సీలను కడుతారు. ఇప్పుడు టెక్నాలజీ పెరగడంతో డిజిటల్ ఫ్లెక్సీలకు మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో డిజిటల్ బ్యానర్లు.ఫ్లెక్సిలను ప్రచార రథాలకుఅమరుస్తున్నారు. కొన్ని పార్టీల అభ్యర్థులు ఖరారు కాగా మరికొన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించపోయినప్పటికీ.. ఎవరికి వారు తామే అభ్యర్థులమంటూ కొందరు నేతలు ప్రచార రథాలను సిద్ధం చేసుకుంటున్నారు.

*విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో,*
*9391618181*





# క్రికెట్ చరిత్రలోనే ఇలాంటి క్యాచ్ ఎప్పుడూ చూసి ఉండరు

కొచ్చి : కేరళ ప్రీమియర్ లీగ్ (కెపిఎల్)లో ఒక వికెట్‌కీపర్ పట్టిన క్యాచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మామూలుగా వికెట్‌కీపర్లు డైవ్ చేస్తూ క్యాచ్‌లు పడుతుంటారు. మరికొన్ని సమయాల్లో పక్కన ఉన్న ఫీల్డర్లు క్యాచ్ వదిలేస్తే లటుక్కున పట్టేస్తూ ఉంటారు. కానీ ఈ వికెట్‌కీపర్ పట్టిన క్యాచ్ మాత్రం క్రికెట్ చరిత్రలోనే నెవ్వర్ బిఫోర్, ఎవర్ ఆఫ్టర్ అని చెప్పవచ్చు. కేరళ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా కేపీఏ 123, కేసీఎస్‌ఏ కాలికట్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో కేసీఎస్‌ఏ కాలికట్ బ్యాటర్ సందీప్ ఇచ్చిన క్యాచ్‌ను కేపీఏ కీపర్ అద్భుతంగా డైవ్ చేస్తూ అందుకున్నాడు. అయితే, డైవ్ చేసిన సమయంలో బాల్ కాస్తా చేతుల్లో పడి, ఆపై కీపర్ వీపు మీదకు చేరింది. అయితే, వికెట్‌కీపర్ చాకచక్యంగా దానిని ఒడిసి పట్టాడు. దీనితో ఫీల్డర్లతో పాటు అంపైర్లు, బ్యాటింగ్ జట్టు సభ్యులు కూడా నవ్వు ఆవుకోలేకపోయారు. ఇన్నింగ్స్ మూడవ ఓవర్‌లో ఆ ఘటన జరిగింది. పేస్ బౌలర్ ఫిరాస్ మహ్మద్ వేసిన బంతి కాస్త స్వింగ్ అయి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని కీపర్ వైపువెళ్లింది. దీనితో కుడి వైపు డైవ్ చేస్తూ ఆ క్యాచ్ అందుకున్నాడు వికెట్‌కీపర్. ఆ క్యాచ్ 'నెవ్వర్ బిఫోర్, ఎవ్వర్ ఆఫ్టర్' అని కొంత మంది కామెంట్లు చేస్తున్నారు. మరి కొంత మంది మాత్రం వికెట్‌కీపర్ టాలెంట్ సూపరహో అంటూ కామెంట్స్ చేస్తున్నారు. భారీ శరీరం ఉన్నా డైవ్ చేస్తూ క్యాచ్ అద్భుతంగా అందుకున్నాడని కితాబు ఇస్తున్నారు. రెడ్ టెన్నిస్ బాల్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో కాలికట్ జట్టు ఏడు ఓవర్లలో 32 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ టార్గెట్‌ను కేపీఏ 123 జట్టు 4.4 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# ఆ బెంగ తీరితే టీమిండియాకు ఎదురేదీ ?



2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో రోహిత్ శర్మ మొదటి పది ఓవర్లలో ఇప్పటి వరకు 265 పరుగులు సాధించాడు. టోర్నీలో రోహిత్ శర్మ చేసిన పరుగులు 442 కాగా, పవర్ ప్లేలో వచ్చినవే 265 పరుగులు కావడం విశేషం.

- రేపు ఇండియా, నెదర్లాండ్స్ మ్యాచ్
- ఇప్పటికే సెమీఫైనల్ చేరిన టీమిండియా
- సెమీస్ ముందు ఓ అంశంపై కలవరపడుతున్న ఇండియా
- సరైన ఫినిషర్ లేకపోవడమే సమస్య

బెంగళూరు : వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో టీమిండియా అద్భుత ఆట తీరుతో సెమీఫైనల్ చేరుకుంది. ఆడిన ఎనిమిది మ్యాచ్‌లలోనూ జయకేతనం ఎగురవేసిన రోహిత్ సేన సెమీస్ చేరిన తొలి జట్టుగా నిలిచింది. లీగ్ మ్యాచ్‌లలో భాగంగా టీమిండియా తన ఆఖరి మ్యాచ్‌ను నెదర్లాండ్స్‌తో ఆడనున్నది. బెంగళూరు వేదికగా ఆదివారం ఆ మ్యాచ్ జరగనున్నది. ఆ మ్యాచ్‌లో ఫలితం ఎలా ఉన్నా టీమిండియా సెమీస్ బెర్త్ ఇప్పటికే ఖరారైపోయింది. అయితే, నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌కు ముందు ఒక విషయం టీమిండియాను కలవరపెడుతోంది. డచ్ టీమ్‌తో జరిగే మ్యాచ్‌లో ఈ విషయంలో మెరుగు కావాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఇక 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టీమిండియా అద్భుత విజయాలకు కెప్టెన్ రోహిత్ శర్మ అందిస్తున్న మెరుపు ఆరంభాలు కూడా ఒక కారణమని భావించవచ్చు. పవర్ ప్లేలో పవర్ హిట్టింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను చీల్చి చెండాడుతున్న హిట్ మ్యాన్ మానసికంగా వారిని దెబ్బ తీస్తున్నాడు. ఉన్నంతసేపు ప్రత్యర్థి బౌలర్లతో చెడుగుడు ఆడుకుంటున్న రోహిత్ ఎక్కువసేపు క్రీజులో నిలిస్తే టీమిండియా గ్రాండ్ విక్టరీ ఖాయం. ఈ టోర్నీలో తొలి పవర్ ప్లేలో ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్‌గానూ రోహిత్ శర్మ కొనసాగుతున్నాడు. ఇక ఆ తదుపరి స్థానంలో 207 పరుగులతో వార్నర్, 205 పరుగులతో డేవిడ్ కాన్వే ఉన్నారు. రోహిత్ మెరుపు ఆరంభాలను ఇస్తుంటే వాటిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను విరాట్ కోహ్లి సమర్థంగా పోషిస్తున్నాడు. 543 పరుగులతో టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లి మూడవ స్థానంలో ఉన్నాడు. ముఖ్యంగా 11 నుంచి 40 ఓవర్ల మధ్య విరాట్ కోహ్లి నెలకొల్పుతున్న భాగస్వామ్యాలు టీమిండియా భారీ స్కోరుకు కారణం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ టోర్నీలో 11 నుంచి 40 ఓవర్ల మధ్య అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో విరాట్ కోహ్లి రెండవ స్థానంలో ఉన్నాడు. 435 పరుగులతో రచిన్ రవీంద్ర ఫస్టు ప్లేసులో ఉండగా, 403 పరుగులతో కింగ్ కోహ్లి సెకండ్ ప్లేసులో కొనసాగుతున్నాడు.

## విరాట్‌కు నేను పెద్ద అభిమానిని



న్యూఢిల్లీ : వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిపై ప్రశంసల వర్షం కురిపించాడు. క్రికెట్ ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లల్లో అతనూ ఒకడు అని, చరిత్రలో నిలచిపోతాడని రిచర్డ్స్ అభిప్రాయపడ్డాడు. 'ఈ టోర్నీలో ఎందరో గొప్ప ఆటగాళ్లను చూశాం గానీ వారందరిలోకి టాప్ ఎవరు అంటే మాత్రం విరాటే. నేను అతనికి పెద్ద ఫ్యాన్. సచిన్ వంటి క్రికెట్ దిగ్గజాల మధ్య ఒకడిగా విరాట్ నిలచిపోతాడు' అని రిచర్డ్స్ కితాబు ఇచ్చాడు. ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్ ముందు విరాట్ ఫామ్ లేమితో సతమతమైన విషయాన్ని కూడా వివ్ ప్రస్తావించాడు. 'ప్రపంచ కప్ టోర్నమెంట్ ముందు అతను క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చింది. అతను ఇక అవసరం లేదని కూడా కొందరు అసాధారణ కామెంట్స్ చేశారు. కానీ, విరాట్ మళ్లీ ఫామ్ సాధించడంలో అతని వెన్నంటి ఉన్నవారు, బ్యాక్ రూమ్ స్టాఫ్‌కు క్రెడిట్ దక్కుతుంది. ఇప్పుడు అతను మళ్లీ తన అత్యద్భుత ప్రదర్శన స్థితికి వచ్చేశాడు. క్రికెటర్ల ఫామ్ తాత్కాలికమని అంటారు కానీ విరాట్ తాను ప్రత్యేకమని నిరూపించుకున్నాడు. అతనిని చూస్తే నాకు సంతోషంగా ఉంది. చాలా ఫోకస్డ్‌గా కనిపిస్తున్న అతను క్రికెట్‌కు దక్కిన ఒక గొప్ప క్రీడాకారుడు' అని టోర్నమెంట్ వ్యాఖ్యానించాడు. విరాట్‌ను తనతో పోల్చడంపై కూడా వివ్ స్పందించాడు. 'మైదానంలో మా ఇద్దరి తీరు ఒకేలా ఉండడంతో కొందరు విరాట్‌ను నాతో పోలుస్తుంటారు. క్రికెట్‌పై అతనికి ఉన్న ఆసక్తి నాకు నచ్చుతుంది. ఏ పొజిషన్‌లో ఆడుతున్నా, టీమ్ బౌలర్లు ప్యాడ్స్ టచ్ చేసినా వెంటనే అప్పీలుకు వెళుతుంటాడు. అతని దృష్టి ఎప్పుడూ గేమ్‌పైనే ఉంటుంది. అటువంటి వ్యక్తులు అంటే నాకు అభిమానం' అని రిచర్డ్స్ మీడియా వద్ద వ్యాఖ్యానించాడు.

## బై బై పాకిస్తాన్ : సెహ్వాగ్ వ్యంగ్యం



న్యూఢిల్లీ : ఐసీసీ వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఇప్పటికే ఇండియా, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా సెమీస్ బెర్త్ ఖరారు చేసుకున్నాయి. నాలుగవ బెర్త్ కోసం పాకిస్తాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు పోటీ పడుతున్నాయి. అయితే, శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ విజయం నమోదు చేసి నాలుగవ బెర్త్‌ను దాదాపు ఖరారు చేసుకుంది. పాకిస్తాన్‌కు అవకాశాలు పూర్తిగా మూసుకుపోయాయనే చెప్పుకోవాలి. ఎందుకంటే ఇంగ్లాండ్‌తో జరిగే చివరి మ్యాచ్‌లో పాకిస్తాన్ ఒకవేళ ముందుగా బ్యాటింగ్ చేస్తే 287 పరుగుల తేడాతో గెలవాలి. ఒక వేళ చేజింగ్ చేస్తే 284 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించాలి. ఈ సమీకరణాల నేపథ్యంలో పాక్ సెమీస్‌కు చేరడం అసంభవం అనే చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఎక్స్ వేదికగా సెటైరికల్ ట్వీట్ చేశారు. 'లాంగ్ లివ్ పాకిస్తాన్. ఇక ఇంటికి బయలుదేరు. బై బై పాకిస్తాన్' అని సెహ్వాగ్ ఎద్దేవా చేశారు.

## పాకిస్తాన్ ఇలా చేస్తే సెమీస్ బెర్త్ పక్కా



లాహోర్ : ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్ సెమీస్‌లోకి దూసుకువెళ్లాలన్న పాక్ ఆశలను న్యూజిలాండ్ గురువారం చెరిపేసింది. శ్రీలంకపై కివీస్ ఘన విజయం సాధించడంతో పాక్ కథ దాదాపు ముగిసింది. ఏదో పెద్ద అద్భుతం జరిగితే తప్ప పాక్ ఇంటికి వెళ్లడం ఖరారైంది. పాకిస్తాన్ సెమీఫైనల్‌లో కాలు మోపాలంటే ఇంగ్లండ్‌పై కనీసం 280 పరుగుల తేడాతో విజయం సాధించవలసి ఉంటుంది. ఒకవేళ చేజింగ్ చేయవలసి వస్తే ఆ టార్గెట్‌ను ఐదు ఓవర్లలోనే అందుకోవలసి ఉంటుంది. ఆ రెండూ అసాధ్యం కనుక పాకిస్తాన్ మూట ముల్లె సర్దుకోవలసిందే. పరిస్థితులు ఇలా ఉంటే, తాను చెప్పినట్లు చేస్తే పాక్ సెమీస్‌కు వెళుతుందని అంటూ ఆ జట్టు మాజీ పేసర్ వసీమ్ అక్రమ్ అద్భుతమైన సరదా సలహా ఇచ్చాడు. పాక్ టీవీ చానల్ ఎ స్పోర్ట్స్ టాక్ షోలో అక్రమ్ మాట్లాడుతూ, పాకిస్తాన్ ముందుగా బ్యాటింగ్‌కు దిగి లక్ష్యాన్ని నిర్దేశించిన తరువాత ఇంగ్లండ్ ఆటగాళ్లను క్రీజులోకి రానివ్వకుండా డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉంచి 20 నిమిషాల పాటు తాళం వేస్తే అప్పుడు వారు టైమ్డ్ అవుట్ అవుతారని, అప్పుడు ఎంచక్కా భారీ తేడాతో గెలిచి సెమీస్‌కు చేరవచ్చంటూ చేసిన సూచన వైరల్ అవుతోంది. ఇదే షోలో పాల్గొన్న మిస్బా వెంటనే కలగజేసుకుని మరొక సూపర్ ఐడియా కూడా ఇచ్చాడు. ఇంగ్లండ్ జట్టు కనుక ముందుగా బ్యాటింగ్ చేయవలసి వస్తే అప్పుడే వారిని డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంచి లాక్ చేస్తే అసలు లక్ష్యం అనేదే ఉండదని చెబుతూ నవ్వులు పూయించాడు.

# కెప్టెన్సీకి రోహిత్ వైముఖ్యం



- అప్పుడు ఏమి జరిగిందో చెప్పిన గంగూలీ
- గతంలో కెప్టెన్సీ కోల్పోయిన కోహ్లి
- కోహ్లి స్థానంలో జట్టు పగ్గాలు అందుకున్న రోహిత్ శర్మ
- బలవంతంగా కట్టబెట్టారా ?
- ఓ చానెల్ ఇంటర్వ్యూలో నాటి సంగతులు పంచుకున్న గంగూలీ

న్యూఢిల్లీ : 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టీమిండియా విజయాల్లో కెప్టెన్ రోహిత్ శర్మ పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అటు ప్లేయర్‌గా, ఇటు కెప్టెన్‌గా డ్యూయెల్ రోల్ పోషిస్తూ టీమిండియాను సెమీస్ వరకు తీసుకువచ్చాడు రోహిత్ శర్మ. అతను బ్యాటర్‌గా తన పవర్ హిట్టింగ్‌తో జట్టుకు మెరుపు ఆరంభాలు ఇవ్వడంతో పాటు కెప్టెన్‌గా వ్యూహాలను విజయవంతంగా అమలు చేస్తున్నాడు. అన్నీ అనుకూలిస్తే టీమిండియా దశాబ్దపుకలను సాకారం చేస్తూ భారత జట్టును ప్రపంచ చాంపియన్‌గా నిలబెట్టనున్నాడు హిట్ మ్యాన్. అయితే, టీమిండియా తరఫున విజయవంతమైన కెప్టెన్లలో ఒకడిగా ఉన్న రోహిత్ శర్మ టీమిండియాకు సారథ్యం వహించేందుకు తొలుత ఇష్టపడలేదట. ఒత్తిడిని తట్టుకోలేనంటూ కెప్టెన్సీ చేపట్టేందుకు విముఖత చూపించాడట. ఈ విషయాన్ని అప్పటి బీసీసీఐ చైర్మన్ సౌరవ్ గంగూలీనే స్వయంగా వెల్లడించాడు. ఒక టీవీ చానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన సౌరవ్ గంగూలీ రోహిత్ శర్మ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మ కెప్టెన్సీ తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. అన్ని ఫార్మాట్లలో ఆడడం తీవ్రమైన ఒత్తిడితో కూడిన అంశమని అతని ఆలోచన. ఒక దశలో నేను తనను అడిగేశా. నువ్వు కెప్టెన్సీ తీసుకునేందుకు అంగీకరించాలి. లేదంటే నేను బహిరంగంగా ప్రకటిస్తానని చెప్పా. విరాట్ కోహ్లి తరువాత టీమ్ ఇండియాను నడిపించడానికి రోహిత్ శర్మే తగిన వ్యక్తి. అయితే, ఆ తరువాత అతను కెప్టెన్సీ స్వీకరించాడు. ప్రస్తుతం టీమిండియాను ముందు ఉండి నడిపిస్తున్నాడు. ఫలితాలు ఎలా ఉన్నాయో మీరందరూ చూస్తునే ఉన్నారు' అని సౌరవ్ గంగూలీ ఒక చానెల్ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. టీమిండియాకు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టక ముందే ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ వ్యవహరిస్తున్నాడు. ముంబయికి అప్పటికే ఐదు ఐపీఎల్ టైటిళ్లు కూడా అందించాడు. ఆ తరువాత టీమిండియా పగ్గాలు అందుకున్న రోహిత్ ఇటీవలే వంద అంతర్జాతీయ మ్యాచ్‌లలో టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించిన ఘనత అందుకున్నాడు. ఇప్పటి వరకు 102 మ్యాచ్‌లలో ఇండియాకు సారథ్యం వహించిన రోహిత్ శర్మ 76 మ్యాచ్‌లలో విజయాలను అందించాడు. 23 సార్లు ఓటమి చవి చూశాడు. రెండు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. 9 టెస్ట్ మ్యాచ్‌లలో టీమిండియాను ముందు ఉండి నడిపించిన రోహిత్ ఐదు మ్యాచ్‌లలో విజయాలు అందుకున్నాడు. రెండు మ్యాచ్‌లు ఓడిపోగా, మరి రెండు డ్రాగా ముగిశాయి. అదే విధంగా 42 వన్డే మ్యాచ్‌లలో టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించిన రోహిత్ శర్మ 32 మ్యాచ్‌లలో మెన్ ఇన్ బ్లూను గెలిపించాడు. 9 మ్యాచ్‌లు ఓడిపోగా, ఒకటి డ్రాగా ముగిసింది. ఇక టీ20 మ్యాచ్‌ల విషయానికి వస్తే 51 టీ20 మ్యాచ్‌లలో ఇండియాకు నాయకత్వం వహించిన రోహిత్ శర్మ 39 మ్యాచ్‌లలో గెలిపించాడు.

# వరల్డ్ కప్ సెమీస్... భలే ఇంట్రెస్టింగ్‌గా ఉంది

- ఫ్యాన్స్ గమనించారా ?
- వరల్డ్ కప్‌లో ఇప్పటికే సెమీస్ చేరిన మూడు జట్లు
- కివీస్ సెమీస్ చేరడం 99.9 శాతం ఖాయమే
- టాప్ టు బోటమ్ ఓ ఇంట్రెస్టింగ్ విషయం



న్యూఢిల్లీ : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో ఇప్పటికే భారత్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా సెమీఫైనల్ చేరాయి. ఇక న్యూజిలాండ్ సెమీఫైనల్ చేరడం లాంఛనమే. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో పాకిస్తాన్ ఏదైనా అద్భుతం చేస్తే తప్ప కివీస్ సెమీస్‌లో అడుగు పెట్టడం ఖాయం. ఈ నెల 15న వాంఖడే వేదికగా భారత్ తొలి సెమీఫైనల్ ఆడనుండగా, మరునాడు కోల్‌కతా వేదికగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య రెండవ సెమీస్ జరగనున్నది. 2023 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో సెమీస్ చేరిన జట్లను (న్యూజిలాండ్ చేరిందనే అంచనాతో) ఒక సారి గమనిస్తే, నాలుగవ స్థానంలో నిలిచిన న్యూజిలాండ్‌ను టాప్-3లోని మూడు జట్లు అయిన భారత్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఓడించాయి. మూడవ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాను టాప్-2లోని భారత్, సౌతాఫ్రికా వరుస మ్యాచ్‌లలో ఓడించాయి. ఇక రెండవ స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికాను కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో భారత్ చిత్తుగా ఓడించింది. ఏదైనా అద్భుతం జరిగి ఒకవేళ పాకిస్తాన్ సెమీస్ చేరినా ఆ జట్టు కూడా ఇప్పటికే సెమీస్ చేరిన భారత్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా చేతుల్లో ఓడింది. టాప్-4 నుంచి టాప్-1కు వచ్చే కొద్దీ కింది స్థాయిలో ఉన్న జట్లను పై స్థాయిలో ఉన్న జట్లు ఓడించడం కనిపిస్తుంది. నంబర్ వన్‌గా ఉన్న టీమిండియా అజేయంగా నిలవడం గమనార్హం. భారత్ ఇదే ఫామ్ కొనసాగిస్తే వరల్డ్ కప్‌ను సొంతం చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ అత్యధికంగా 9 సార్లు సెమీఫైనల్ చేరాయి. 2023 కలుపుకుంటే న్యూజిలాండ్ వరుసగా ఐదు వరల్డ్ కప్ టోర్నమెంట్‌లలో సెమీస్ చేరడం గమనార్హం. భారత్ ఎనిమిదవ సారి సెమీఫైనల్ చేరింది. 2011లో కప్ గెలిచిన టీమిండియా 2019 సెమీఫైనల్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడింది. సౌతాఫ్రికా ఐదవ సారి సెమీఫైనల్ చేరగా ఇంగ్లాండ్, పాకిస్తాన్ ఇప్పటి వరకు ఆరు సార్లు సెమీస్ చేరుకున్నాయి. 1996లో తొలిసారి సెమీస్ చేరడంతో పాటు కప్ సొంతం చేసుకున్న శ్రీలంక ఆ తరువాత 2011 వరకు నాలుగు సార్లు సెమీఫైనల్ చేరుకుంది. 1996 నుంచి 2011 వరకు ఐదు వరల్డ్ కప్ టోర్నమెంట్‌లలో 1999లో మాత్రమే లంక సెమీఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. 2015 నుంచి శ్రీలంక ఒక్కసారి కూడా సెమీఫైనల్ చేరలేకపోవడం గమనార్హం.

## టీమిండియా ఇంత బలంగా ఎప్పుడూ లేదు



చెన్నై : ప్రస్తుతం వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఓటమే ఎరుగని జట్టు భారత్ మాత్రమే. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌లలో భారత్ జయభేరి మోగించింది. ఇక చివరి లీగ్ మ్యాచ్‌లో పసికూన నెదర్లాండ్స్‌ను ఢీకొట్టేందుకు రెడీ అవుతోంది. ఈ క్రమంలో భారత్ జోరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా టీమిండియా వెటరన్ బ్యాటర్ దినేష్ కార్తీక్ కూడా టీమిండియాను మెచ్చుకున్నాడు. 'నేను కొంచెం రిస్క్ తీసుకొని చెబుతున్నా. కానీ ప్రస్తుతం ఆడుతున్న భారత జట్టు ఇప్పటి వరకు టీమిండియా చరిత్రలోనే అత్యంత బలమైనది. ముఖ్యంగా వన్డే మ్యాచ్‌లలో ఇంత కన్నా బలమైన భారత వన్డే టీమ్‌ను నేను చూడలేదు' అని దినేష్ కార్తీక్ అన్నాడు. ముఖ్యంగా వరల్డ్ కప్ టోర్నమెంట్‌లలో ఇంతలా డామినేట్ చేసిన మరొక టీమిండియాను తాను చూడలేదని డీకే తెలిపాడు. 'గతంలో ఆడిన భారత జట్లను ఈ టీమ్‌తో ఢీకొట్టి చూడండి. అంతకుముందు అద్భుతంగా ఆడిన టీమ్స్ కూడా ఈ జట్టు ముందు ఏమాత్రం నిలవలేవు. పెర్ఫార్మెన్స్, టీమ్ చూపుతున్న ప్రెషర్ చూసినా సరే... ఇంత కన్నా బెటర్ వన్డే టీమ్‌ను మనం ఎక్కడా చూడం. కనిపించదు అంతే' అని డీకే అన్నాడు. నెదర్లాండ్స్‌తో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగే మ్యాచ్‌లో ఆడిన తరువాత సెమీస్‌లో కూడా ఇదే జోరు కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది.

## ఆస్ట్రేలియాతో టీ20 సీరీస్‌కు టీమిండియా కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్!



- రేసులో ఉన్న రుతురాజ్ గైక్వాడ్
- పాండ్యా గైర్హాజరు నేపథ్యంలో కెప్టెన్‌గా కొత్తవారికి ఛాన్స్
- విశ్రాంతి కోరకుంటే సూర్యకే అవకాశం ఉందంటున్న బీసీసీఐ వర్గాలు

ముంబయి : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్ ముగిసిన అనంతరం టీమిండియా స్వదేశంలోనే ఆస్ట్రేలియాతో టీ20 సీరీస్ ఆడనున్నది. ఈ నెల 23 నుంచి ప్రారంభమయ్యే ఆ సీరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించబోయే ఆటగాడు ఎవరు అనేది ఆసక్తికరంగా మారింది. టీమిండియా టీ20 జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా చీలమండ గాయంతో ప్రస్తుతం అందుబాటులో లేకపోవడమే ఆ పరిస్థితికి కారణంగా ఉంది. ఆసీస్‌తో ఆడనున్న 5 మ్యాచ్‌ల టీ20 సీరీస్‌కు డ్యాషింగ్ బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయి. మరొక వైపు ఆసియా క్రీడల్లో భారత్‌కు స్వర్ణం అందించిన టీ20 జట్టుకు నాయకత్వం వహించిన రుతురాజ్ గైక్వాడ్ కూడా కెప్టెన్ రేసులో ఉన్నాడని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ప్రపంచ కప్ టోర్నమెంట్ తరువాత సూర్యకుమార్ యాదవ్ స్వయంగా విశ్రాంతి కోరుకోకపోతే అతనినే కెప్టెన్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయి. సూర్య విశ్రాంతి కోరుకుంటే రుతురాజ్ తదుపరి ఆప్షన్‌గా ఉంటాడని తెలుస్తోంది. కాగా వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్ లో టీమిండియా సెమీ ఫైనల్ మ్యాచ్ అనంతరం ఆస్ట్రేలియాతో ఆడబోయే జట్టును ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఈ నెల 15న ముంబయిలో ఇండియా సెమీస్ మ్యాచ్ ఆడనున్నది. హార్దిక్ పాండ్యా కోలుకోవడానికి మరింత సమయం పడుతుందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్ 10 నుంచి మొదలు కానున్న దక్షిణాఫ్రికా టీ20 పర్యటన నాటికి పాండ్యా అందుబాటులో ఉండే అవకాశం ఉందని సదరు వర్గాలు సూచించాయి. దక్షిణాఫ్రికా సీరీస్‌కు పాండ్యా అందుబాటులో ఉంటాడా లేదా అనేదానిపై నిర్ణయం తీసుకునేందుకు మరికొంత సమయం ఉందని బీసీసీఐకి చెందిన సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. సౌతాఫ్రికా సీరీస్‌లో ఆడేందుకు అవకాశాలు ఉన్నాయని, అయితే, దీనిపై తుది నిర్ణయం నేషనల్ క్రికెట్ అకాడమీలోని వైద్య బృందం పరిధిలో ఉంటుందని ఆయన చెప్పారు.

## కివీస్ యువ సంచలనం రచిన్ రవీంద్రకు దిష్టి తీసిన నాయనమ్మ



బెంగళూరు : భారత్‌లో జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్ ద్వారా వెలుగులోకి వచ్చిన యువ ప్రతిభావంతుడు రచిన్ రవీంద్ర. ఆ న్యూజిలాండ్ యువ సంచలనం మెగా టోర్నీలో పరుగులు వెల్లువెత్తించాడు. అతను తొమ్మిది మ్యాచ్‌లలో 565 పరుగులు చేశాడు. వాటిలో 3 సెంచరీలు, 2 ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు ఉండడం విశేషం. ఈ క్రమంలో 23 ఏళ్ల రచిన్. క్రికెట్ మ్యాస్ట్రో సచిన్ టెండూల్కర్ రికార్డును కూడా అధిగమించాడు. 1996 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో సచిన్ 523 పరుగులు చేయగా, ఇప్పుడు ఆ అత్యధిక పరుగుల రికార్డు రచిన్ రవీంద్ర సొంతమైంది. ఇక, అసలు విషయానికి వస్తే, రచిన్ రవీంద్ర భారతీయ మూలాలు కలిగిన న్యూజిలాండ్ పౌరుడు. రచిన్ నానమ్మ, తాతయ్య బెంగళూరులో ఉంటారు. రచిన్ రవీంద్ర తండ్రి రవి కృష్ణమూర్తి చాలా కాలం క్రితమే న్యూజిలాండ్ వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. రచిన్ రవీంద్ర తాతయ్య బాలకృష్ణ అడిగా ఒక ప్రముఖ విద్యావేత్త. వరల్డ్ కప్ మ్యాచ్ సందర్భంగా రచిన్ రవీంద్ర బెంగళూరు రాగా, తన నాయనమ్మ, తాతయ్య ఇంటికి వెళ్లాడు. అక్కడ రచిన్‌కు నాయనమ్మ పూర్ణిమ దిష్టి తీశారు. తన మనవడి పేరు మార్మోగుతుండడంతో అతనికి ఏమైనా నరదృష్టి సోకుతుందేమోనని ఆమె ఆందోళన చెందారు.

# భగవంత్ కేసరి నా కెరీర్‌లో గొప్ప సినిమాగా నిలిచింది




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి' చిత్రం బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని బాక్సాఫీస్ కా షేర్ గా నిలిచింది. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా శ్రీలీల కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో దసరా కానుకగా అక్టోబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అన్ని వర్గాల ప్రేక్ష కులని అలరించి, అభిమానులు, ప్రేక్షకులు, విమర్శకు లందరి ప్రశంసలు అందుకొని అఖండ విజ యం సాధించింది. భగవంత్ కేసరి' రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవు తున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ బాక్సా ఫీస్ కా షేర్ సెలబ్రేషన్‌ని నిర్వహిం చారు. దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా పా ల్గొని చిత్ర బృందానికి షీల్డ్ అందించారు. ఈ వేడుకలో అంబికా కృష్ణ ఆత్మీయ అతిధిగా పాల్గొన్నారు. భగవంత్ కేసరి బాక్సాఫీస్ కా షేర్ సెలబ్రే షన్స్‌లో నందమూరి బాలకృష్ణ మాట్లా డుతూ.. ఒక మంచి చిత్రానికి ప్రేక్ష కులు నీరాజనాలు పట్టడానికి మించిన సం పాదన, సంతోషం జీవితంలో మరేది లేదన్నది ఎన్నో సందర్భాల్లో నేను అనుభ వించాను. మూడుతరాల ప్రేక్షకులు మెచ్చుకుం టున్నారు, అభినం దిస్తున్నారంటే అది నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నాను. ప్రయో గాత్మక సినిమాలు, వైవిధ్యభరిత పాత్రల్లో నటిస్తే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారనే నమ్మకం నాన్నగారి నుంచి నాకొ చ్చింది. మంచి కథలను పరిచయం చేస్తే విజయం తప్పక వరిస్తుందన దానికి భగవంత్ కేసరి ఓ నిదర్శనం.

# ఎక్స్‌ట్రార్డినరీ సెకండ్ లిరికల్



టాలెంటెడ్ యాక్టర్ నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్టైనర్ ఎక్స్ట్రా ఆర్డినరీ మేన్. రైటర్ - డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్ బ్రష్ వేసుకో.. అనే లిరికల్ పాటను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. దీనికి కాలేజ్ వేదికగా మారింది. పాటను వింటుంటే చాలా హామింగ్గా అనిపించింది. ఫుట్ ట్యాపింగ్ మ్యూజిక్తో హేరిష్ జైరాజ్ అందించిన ఈ పాటను రామజోగయ్య శాస్త్రి రాశారు. సంజిత్ హెగ్డే పాడారు. కచ్చితంగా చార్ట్ బస్టర్లో ఈ పాట సెన్సేషన్ క్రియేట్ చేస్తుందనిపించేలా మ్యూజిక్ అందరినీ ఆకట్టుకుంటోంది.
ఇప్పటికే ఈ సినిమా నుంచి డేంజర్ పిల్ల... సాంగ్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఆ పాటను అర్మాన్ మాలిక్ పాడారు. అలాగే రీసెంట్గా విడుదలైన టీజర్.. అందులో యూనిక్గా ఉన్న నితిన్ క్యారక్టరైజేషన్, మూవీ కాన్సెప్ట్ అందరినీ మెప్పించింది. నితిన్ ఈ చిత్రంలో జూనియర్ ఆర్టిస్ట్ క్యారెక్టర్లో కనిపించనున్నారు.

# సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉలగ నాయగన్



లెజెండరీ నటుడు, సూపర్స్టార్ కృష్ణ గారి విగ్రహాన్ని ఉలగ నాయగన్ పద్మశ్రీ కమల్ హాసన్ ఈరోజు ఉదయం విజయవాడలో ఘనంగా ఆవిష్కరించారు. భారతీయ సినిమాలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ వ్యక్తికి ఇది గొప్ప నివాళి. సూపర్ స్టార్ కృష్ణ గారి పట్ల సాంస్కృతిక అభిమానాన్ని ప్రతిబింబిస్తూ ఉలగ నాయగన్ కమల్‌హాసన్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ వేడుకకు ప్రతిష్టను జోడించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ ఒక సినిమా లెజెండ్ వేడుకను మాత్రమే కాకుండా, సూపర్ స్టార్ కృష్ణ చిత్ర పరిశ్రమపై వేసిన చెరగని ముద్రకు ప్రతీక. ఈ మహత్తర వేడుకని చూసేందుకు సూపర్ స్టార్ అభిమానులు, శ్రేయోభిలాషుల పెద్ద ఎత్తున పాల్గొని కృష్ణగారిపై తమ ప్రేమ, అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఎంటర్ టైన్ మెంట్ వరల్డ్ కు సూపర్స్టార్ కృష్ణ గారు చేసిన కృషికి ఈ విగ్రహం కలకాలం నిలువెత్తు నిదర్శనంగా, తరతరాల మధ్య వారధిగా నిలిస్తుంది.

# 30 మిలియన్స్ వ్యూస్ సెలబ్రేట్ చేసిన కోటబొమ్మాళి పీ ఎస్




కోట బొమ్మాళి పీఎస్ నుంచి విడుదలైన లింగి లింగి లింగిడి అంటూ సాగిన శ్రీకాకుళం మాస్ జానపద పాటకు కొన్ని కోట్ల వ్యూస్ లభించడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ గా మారి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఇటీవలే ఈ పాట 30 మిలియన్స్ వ్యూస్ ను పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్రయూనిట్ సెలబ్రేషన్ నిర్వహించింది. 30 మిలియన్స్ కేక్ను ఈ సందర్భంగాకట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేసింది చిత్రబందం. తెలుగులో ఇటీవల ఎన్నో బ్లాక్బస్టర్ చిత్రాలను అందించిన గీతా ఆర్ట్స్ 2 సంస్థ. జీఏ2 పిక్చర్స్ బ్యానర్ మలయాళ సూపర్ హిట్ నాయాట్టు కి రీమేక్ గా కోట బొమ్మాళి పీఎస్ ను నిర్మించింది ఈ సినిమాకి నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు. తేజ మార్ని దర్శకుడు. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ 30 మిలియన్స్ సెలబ్రేషన్ వేడుకలో పాల్గొన్న బన్నీవాస్ మాట్లడుతూ లింగి లింగి లింగిడి పాటకు వచ్చిన స్పందన అనూహ్యం. సోషల్ మీడియాలో వైరల్గా వున్న ఈ పాట భవిష్యత్ లో మరింత ఆదరణ నోచుకుంటుంది. ఇటీవల విడుదలైన టీజర్కు చక్కని స్పందన వస్తోంది. తప్పకుండా మా చిత్రానికి ప్రేక్షకులు విజయాన్ని అందిస్తారనే నమ్మకం వుంది అన్నారు. నవంబరు 24న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# కాజల్ అగర్వాల్ సత్యభామ టీజర్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా సత్యభామ. ఈ చిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటిస్తోంది. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరువుకుంటోంది. దీపావళి పండుగ సందర్భంగా సత్యభామ సినిమా టీజర్ ఇవాళ రిలీజ్ చేశారు. సత్యభామ సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే - హత్యకు గురైన ఓ యువతిని రక్షించే క్రమంలో ఆమె ప్రాణాలు కాపాడలేకపోతుంది పోలీస్ ఆఫీసర్ సత్యభామ. అప్పటి నుంచి ఆమె గిల్టీ ఫీలింగ్ తో బాధపడుతుంటుంది. పై అధికారులు సత్య..ఈ కేసు నీ చేతుల్లో లేదు అని చెబితే..కానీ ఆ ప్రాణం నా చేతుల్లోనే పోయింది సార్ అంటుంది సత్య. అమాయకురాలైన యువతిని చంపిన హంతకుల వేట మొదలుపెడుతుంది సత్యభామ. ఈ వేటను మన ఇతిహాసాల్లో నరకాసుర వధ కోసం యుద్ధరంగంలో అడుగుపెట్టిన సత్యభామ సాహసంతో పోల్చుతూ ప్లే అయ్యే బ్యాక్ గ్రౌండ్ సాంగ్ ఆకట్టుకుంది.



# లాంఛనంగా ప్రారంభమైన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్




సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా, ఈశ్వర్ రచిరాజు, మణికంఠ పరసు, లోకేష్ కుమార్ పరిమి, శ్యామ్ కళ్యాణ్, రఘువరన్, శివకుమార్ మట్ట, అక్షయ్ శ్రీనివాస్, శరణ్య సురేష్, తేజస్వి రావు, విషిక, షణ్ముకి నాగుమంత్రి నటీనటులుగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్లె ప్రొడక్షన్ నెం. 1గా రూపొందుతున్న చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్లో జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి హీరో వరుణ్ తేజ్ క్లాప్ కొట్టారు. నాగబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. వెంకీ కుడుముల గౌరవ దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ స్క్రిప్ట్ని నిహారిక కొణిదెల, డైరెక్టర్ యదు వంశీ సహా చిత్ర యూనిట్ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా... నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ మా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద ఇప్పటి వరకు వెబ్ సిరీస్లు, షార్ట్ ఫిలింస్ మాత్రమే చేస్తూ వచ్చాం. తొలి సారి ఫీచర్ ఫిల్మ్ స్టార్ట్ చేశాం. మాతో పాటు శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ వారు కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చాలా హ్యాపీగా ఉంది. తెలియని టెన్షన్గానూ ఉంది. యాదు వంశీగారు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మంచి టీమ్, కాన్సెప్ట్తో రాబోతున్న సినిమా ఇది. తప్పకుండా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాం. ఇంత మంది కొత్త వాళ్లతో సినిమా చేయటం పెద్ద బాధ్యతగా భావిస్తున్నాం. అయితే మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారనే నమ్మకంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు.

# ధనుష్ ప్రధాన పాత్రలో మ్యాస్ట్రో ఇళయరాజా బయోపిక్



వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో ఇటు దక్షిణాది ప్రేక్షకులనే కాదు, ఉత్తరాది ప్రేక్షకులకు సైతం సుపరిచితులయ్యారు టాలెంటెడ్ యాక్టర్ ధనుష్. ఈ వెర్సటైల్ స్టార్ మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్కి శ్రీకారం చుట్టారు. ఆ మూవీ ఏదో కాదు.. మ్యాస్ట్రో ఇళయ రాజా బయోపిక్. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో సంగీత జ్ఞానిగా తనదైన ముద్ర వేసిన ఈయనపై సినిమా రానుండటం అనేది సంగీతాభిమానులతో పాటు ఇళయరాజా అభిమానులను, సినీ ప్రేక్షకులను ఆనందోత్సహాల్లో ముంచెత్తింది. ఈ చిత్రాన్ని కనెక్ట్ మీడియా, మెర్క్యూరీ గ్రూప్ సంస్థలు కలిసి రూపొందించనున్నాయి. ఈ నిర్మాణ సంస్థల కలయికలో తొలి చిత్రంగా రూపొందనున్న ఈ బయోపిక్ షూటింగ్ అక్టోబర్ 2024లో ప్రారంభమై 2025 మధ్యలో విడుదల కానుంది. రాబోయే మూడు సంవత్సరాలలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా అనేక మెగా-బడ్జెట్ చిత్రాలను కనెక్ట్ మీడియా, మెర్క్యూరీ గ్రూప్ కలిసి సంయుక్తంగా నిర్మించబోతున్నాయి. సౌత్ సినీ ఇండస్ట్రీని దృష్టిలో ఉంచుకుని కనెక్ట్ మీడియా సహకారంతో మెర్క్యూరీ మూవీస్ అనే ప్రత్యేక యూనిట్ను మెర్క్యూరీ గ్రూప్ ఇండియా ఆవిష్కరించింది. ఇకపై సరికొత్త సినిమాలను, కంటెంట్ను అందించేందుకు సిద్ధమైంది.

# దీపావళికి టైగర్ 3తో సందడి చేయబోతున్న సల్మాన్, కత్రినా



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ జంటగా పలు చిత్రాల్లో నటించి ఇండియన్ సిల్వర్ స్క్రీన్పై మోస్ట్ సక్సెస్ఫుల్ జోడీగా పేరుని సంపాదించుకున్నారు. అయితే వీరిద్దరూ కలిసి నటించిన సినిమా ఏది దీపావళి ఇప్పటి వరకు రిలీజ్ కాలేదు. తొలిసారి ఈ జోడీ నటించిన టైగర్ 3 దీపావళికి సందడి చేయనుంది. తమ అభిమానులు, సినీ ప్రేక్షకు లనే కాదు యావత్ ప్రపంచానికి వీరు తమ అద్భుతమైన ప్రదర్శ నతో మెప్పించబోతున్నారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ మాట్లా డుతూ దీపావళి పండుగకి సినిమా రిలీజ్ కావటం అనేది ఎంతో ప్రత్యేకమైనది. ఎందుకంటే ఆరోజుల్లో విడుదలయ్యే చిత్రాలను ప్రేక్షకుల ఆస్వాదించటానికి ఎక్కువగా ఇష్టపడతారు. అలా దీపావళి రోజున విడుదలైన నా చిత్రాలు తీపి గుర్తులుగా మిగిలిపోయాయి. అయితే నాకు, కత్రినాకు ఈ దీపావళి పండుగ మరెంతో ప్రత్యేకం. ఎందుకంటే ఇప్పటి వరకు మేం కలిసి నటించిన ఏ సినిమా కూడా దీపావళికి రిలీజ్ కాలేదు.

# టీటీడీ టెంపుల్ సెక్షన్-లోకల్ అడ్వైజరి కమిటీ సెక్షన్ మెంబర్ గా ఎంపికైన మోహన్ ముళ్లపూడి




౨ టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా ప్రస్తుత టీటీడీ బోర్డు పదవీకాలానికి అనుగుణంగా శ్రీ వేంకటేశ్వర దేవాలయాలు టెంపుల్ సెక్షన్, జూబ్లీహిల్స్, కరీంనగర్ మరియు హిమాయత్నగర్ లోకల్ అడ్వైజరి కమిటీ సభ్యునిగా శ్రీ మోహన్ ముళ్ళపూడి నియమితులయ్యారు. ఈయన గతంలో పలు సినిమాలు నిర్మాతగా వ్యవహరించారు అలాగే ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ ఆయన హానరబుల్ సెక్రెటరీగా వ్యవహరిస్తూ ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర దేవాలయాల టెంపుల్ సెక్షన్ లోకల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా బాధ్యతలు చేపట్టారు. గౌరవ ప్రాతిపదికన పని చేస్తారు మరియు జూబ్లీహిల్స్, కరీంనగర్ మరియు హిమాయత్నగర్ లోని టీటీడీ దేవాలయాల మొత్తం అభివృద్ధిలో మరియు కరీంనగర్లో నిర్మిస్తున్న కొత్త ఆలయానికి సంబంధించిన పనులలో లోకల్ అడ్వైజరి కమిటీ మెంబర్ గా చేపట్టిన బాధ్యతలను నిర్వహిస్తారు.

# అలా నిన్ను చేరికి అందరూ కనెక్ట్ అవుతున్నారు



ఫీల్ గుడ్ లవ్ కాన్సెప్ట్తో దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణలు హీరో హీరోయిన్లుగా వచ్చిన చిత్రం అలా నిన్ను చేరి. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్పై కొమ్మాల పాటి శ్రీధర్ సమర్పించగా.. కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించారు. ఈ మూవీని మారేష్ శివన్ తెరకెక్కించగా ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ పాటలు రాశారు.. సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించారు. ఈ చిత్రం నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా నిర్మాత సాయి సుధాకర్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలివే.. కథకు ఏం కావాలో అదే చేశాం. అంతే ఖర్చు పెట్టాం. ముందుగా మేం ఇన్ని పాటలు అనుకోలేదు. సాంగ్స్కు ఖర్చు పెట్టాం. విలెజ్లో అన్నీ రియల్ లొకేషన్స్ లోనే తెరకెక్కించాం. ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. మరీ ముఖ్యంగా విలేజ్ నుంచి ఎక్కువగా స్పందన వస్తోంది. వారంతా కూడా ఫస్ట్ హాఫ్కి ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్లో మా జఒనాన్న గారు మాట్లాడారు. ఆల్రెడీ మా నాన్న ఈ చిత్రాన్ని చూశారు.

# గీతా శంకరం ఫస్ట్‌లుక్ లాంచ్



ఎస్.ఎస్.ఎం.జి ప్రొడక్షన్స్ పతాకంపై ముఖేష్గౌడ'ప్రియాంక శర్మ జంటగా నూతన దర్శకుడు రుద్ర దర్శకత్వంలో ప్రముఖ వ్యాపారవేత్త కె. దేవానంద్ నిర్మిస్తున్న ప్రేమకథా కావ్యం గీతా శంకరం. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం ఫస్టుక్ను దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్మాత దేవానంద్ మాట్లాడుతూ... మా ఇష్టదైవమైన శ్రీ సెల్వమహాగణపతి పేరుపై ఆయన దీవెనలతో స్థాపించిన మా ఎస్.ఎస్.ఎం.జి సంస్థ పేరు మీద ప్రారంభించిన ప్రతి పని విజయవంతంగా పూర్తి చేశాము. తొలిసారిగా చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నాము. ఇక్కడ కూడా తప్పకుండా విజయం సాధిస్తామనే నమ్మకం ఉంది. ఇదొక మంచి ప్రేమకథా దృశ్య కావ్యం. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044